ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 291, పేజీలు : 10+4 వెల : 6.50

**భారత్ జోడో యాత్రకు బాలీవుడ్ నటుల మద్దతు** 5లో

**దలైలామాలాకు గాంధీ-మండేలా అవార్డు ప్రదానం**

# ఆలయాల్లో అవినీతిపై కొరడా



## •అన్ని ప్రధానాలయాల్లో ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థ • ప్రతి గుడిలో సిసి కెమెరాలు •భద్రతకోసం ప్రత్యేక చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలను చేపట్టింది. టెంపుల్‌మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సిస్టమ్ అమలుకు పూర్తి పర్యవేక్షణను ఏర్పాటు చేసింది..ముఖ్యమంత్రి సీఎం జగన్ ఆదేశాలతో దేవాలయాల్లో అన్ని వసతుల కల్పనతో పాటుగా భద్రత కోసం సీసీ కేమెరాల వ్యవస్థను అందుబాటు లోకి తీసుకుని వచ్చింది.అన్ని ప్రధాన దేవాల యాల్లో ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు సీఎం జగన్ సూచనలను అనుసరించి ఏర్పాట్లు చేసారు. ముఖ్యంగా ఆలయాలపై భద్రతా వర్గాలు నిరంతర నిఘా ఉండాలన్నారు.ప్రతి దేవాలయంలోను విద్యుత్తు , మంచినీటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఆలయాల పవిత్రను కాపాడే దిశలో చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు సిఎం ఆదేశాలు జారీ చేసారు.ఫలానా దేవాలయంలో సదుపాయాల కొరత వుందనే విమర్శలు పదేపదే తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. దేవాలయాలకు సంబంధించి కార్య నిర్వాహణపై ఎటువంటి విమర్శలకు, అభియోగా లకు తావుండకూడదన్నారు.ఇందులో భాగంగానే ఏ ఆలయంపై అభియోగాలు వచ్చిన ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. నిష్పాక్షికంగా విచారణను నిర్వహిస్తోందన్నారు.ఈ విషయంలో ఉపేక్షకు తావులేదన్నారు.ఆలయాల పవిత్రతకు ఇబ్బంది కలిగించినప్పటికి సహించేది లేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత కచ్చితంగా ఉంటుందన్నారు.

దేవాలయాలపై స్వార్థప్రయోజనాల కోసం దాడులకు, విగ్రహాలకు పాల్పడిన కుట్రశక్తులపై కేసులు నమోదు చేసామన్నారు.ఆయా ఆలయాధికారులపై అభియోగాలు వచ్చిన సందర్భంలో విచారణ చేసామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయాల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం స్థిరచిత్తంతో వ్యవహరిస్తోందన్నారు. దేవాలయాల్లో స్వచ్ఛమైన పారదర్శక వ్యవస్థలు ఉండాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి రూ.70కోట్లునిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. విజయవాడ నగరంలో పలు దేవాలయాలను కూల్చివేతకు గురి చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఆ ఆలయాలన్నింటిని పునరుద్ధరించే దిశలో చర్యలు చేపట్టిందన్నారు.ఈ ఆలయాల్లో ప్రతిష్టలకు ఘనంగా జరగాయన్నారు.దేవాలయాల భద్రత,అభివృద్ధికి అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

రాష్ట్రంలో అంతర్వేదిలో రథాన్ని కాల్చివేసిన శక్తులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించాయన్నారు.తరువాత దశలో ఎన్నో దుశ్చర్యలకు ఈ శక్తులు పాల్పడ్డాయన్నారు.ఈ చర్యలను తమ ప్రభుత్వ సమర్ధవంతంగానే ఎదుర్కొందన్నారు. అంతర్వేదిలో నిర్దిష్ట వ్యవధిలో నూతన రథాన్ని నిర్మించామన్నారు.రామతీర్థంలోను ఆలయ పునరుద్ధరణ, నూతన విగ్రహాల ఏర్పాటు విషయంలోను ప్రభుత్వం సత్వర ఏర్పాట్లు చేసిందన్నారు. ఆలయాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతో అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ప్రతి ఆలయం వద్ద నిఘాను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా సీసీ ≫2



## సముద్ర తీరాల్లో నీటిశుద్ధి ప్లాంట్‌లు

### పరిశ్రమలకు అవసరమైన మంచినీరు అందుబాటులో ఉంచాలి: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** సముద్ర తీరాల్లో డిశాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చర్యలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది.పరిశ్రమలకు అవసరమైన మంచినీటిని అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంది.పరిశ్రమల అవసరాలకు మంచి నీటి ఇబ్బంది ఉండరాదనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలను చేపట్టింది.ఈ దిశలో కార్యచరణను చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.సముద్రపు నీటిని డిశాలినేషన్ చేసిన నాణ్యమైన జలాలను అందించాల్సి వుందన్నారు.సముద్రతీరాల్లో డిశాలినేషన్ ప్లాంట్లు విరివిగా అందుబాటులో ఉంచాలన్నారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి పరిశ్రమలకు డిశాలి నేషన్ చేసిన నీటిని, శుద్ధిచేసిన నీటిని అందించేఅంశంపై అదికారులతో సమీక్షను నిర్వహించారు.ఈ ≫2



## కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్‌గోయల్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మాజీ కార్యదర్శి అరుణ్ గోయల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమించారు. అరుణ్‌గోయల్ కార్యదర్శిగాపనిచేస్తూనే స్వచ్ఛంద పదవీవిరమణ చేసారు. ఆయన పదవీవిరమణకు ఆరువారాలముందే గోయల్‌ను కేంద్ర ఎన్నికలసంఘం కమిషనర్‌గా నియమించారు. గుజరాత్‌లో కీలకమైన అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలోనే గోయల్‌నియామకం జరిగింది. గడచిన ఆరునెలలుగా ఎన్నికల సంఘంలో ఈ మూడో కమిషనర్‌పోస్టు ఖాళీగానే ఉంటున్నది. న్యాయశాఖ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌కూడా జారీచేసింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా గోయల్ నియామకాన్ని రాష్ట్రపతి ఆమోదించారని వెల్లడించింది. 1985 పంజాబ్‌కేడర్ అధికారి అయిన గోయల్ ఇపుడు ఎన్నికల సంఘంలో సిఇసి రాజీవ్‌కుమార్; మరో కమిషనర్ అనూప్‌చంద్రపాండేలతోకలిసి పని చేస్తారు. మాజీ కమిషనర్ సుశీల్‌చంద్ర ఈ ఏడాది మేనెలలోనే రిటైర్ అయ్యారు. బాధ్యతలను రాజీవ్‌కుమార్‌కు అప్పటించారు. ఇప్పటివరకూ ఇద్దరు సభ్యులు మాత్రమే ఎన్నికల సంఘంలో ≫2

## పంజా విసురుతున్న చలిపులి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,నవంబర్20:** రెండు తెలుగు రాష్ట్రాలలో చలి పంజా విసురుతున్నది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోతుండటంతో క్రమంగా చలి తీవ్రత పెరుగుతున్నది. ఉత్తర, ఈశాన్య భారత ప్రాంతాల నుంచి తెలంగాణలోకి తక్కువ ఎత్తులో గాలులు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి అధికంగా ఉంటున్నది. దీంతో ఆదివారం తెల్లవారు జామున అత్యల్పంగా కొమురం భీం జిల్లాలో 7.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక సంగారెడ్డి జిల్లా సత్వార్‌లో 7.5 డిగ్రీలు,ఆదిలాబాద్ జిల్లాలో 8.3,నిర్మల్ జిల్లాలో 9.2,మెదక్ జిల్లా లింగాయిపల్లిలో 9.2,మంచిర్యాల జిల్లాలో 9.5,సిద్దిపేట జిల్లా హాబ్సీపూర్‌లో 10.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదివారం పగలు పొడి వాతావరణం ఉన్నా రాత్రి చలి తీవ్రత పెరిగింది. సోమవారం కూడా రాష్ట్రంలో పగలు పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో రాత్రిపూట చలి మరింత తీవ్రమవుతుందని వెల్లడించింది. ఆదిలాబాద్,నిర్మల్,నిజామాబాద్,కామారెడ్డి,సంగారెడ్డి,మెదక్,వికారాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రత 10 డిగ్రీలలోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఆయా ప్రాంతాల్లో శీతల గాలులు వీస్తాయని వెల్లడించింది. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలిగాలులు వీస్తున్నాయని, క్రమంగా రాష్ట్రమంతా విస్తరించే సూచనలున్నాయని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



## బూత్‌ల వారీగా మెజారిటీ రావాలి

### గుజరాత్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ

**వెరావల్, నవంబరు 20:** రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ బూత్ వారీగా కూడా బిజెపి అఖండ మెజార్టీసాధించాలని, ఆదిశగా కార్యకర్తలు పని చేయడంతోపాటు ప్రజలు ఆశీస్సులు పొందాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. గిరి సోమ్‌నాథ్‌జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ పోలింగ్‌రోజు మరింత ఎక్కువగాఓటర్లు బూత్‌లకు వచ్చేటట్లు కార్యకర్తలు కృషిచేయాలని, అలాగే పోలింగ్‌లో ఓటింగ్‌శాతం గత ఎన్నికల రికార్డులు బద్దలు కొట్టాలని కోరారు. పవిత్ర సోమ్‌నాథ్‌దేవాలయంలోప్రార్థనలుచేసిన తర్వాతమోడీ జిల్లాలో పలు ర్యాలీల్లో ప్రసంగించారు.

గిరిసోమనాథ్‌జిల్లాలో బిజెపిని అభ్యర్థుల విజయం కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బిజెపి ప్రతి పోలింగ్ బూత్‌వారీగాకూడా విజయం ≫2

### గోవా అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో

## చిరంజీవికి 'మెగా' గుర్తింపు

### 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' పురస్కారం



**న్యూఢిల్లీ,నవంబరు 20:** మెగాస్టార్ చిరంజీవికి ఇండియన్ ఫిలిమ్‌పర్సనాలిటీ ఆఫ్‌ది ఇయర్ టైటిల్ లభించింది. గోవాలో జరిగిన 53వ అంతర్జాతీయ ఫిలిమ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకల్లో ఆయనకు ఈ గౌరవ పురస్కారం లభించింది. భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత విజయవంతమైన, ప్రభావవంతమైన నటుడు అని ఇఫీ కొనియాడింది. 1978 నుంచి తెలుగు చలన చిత్ర రంగంలోప్రవేశించిన చిరంజీవి తన మొదటి చిత్రం పునాది రాళ్లుతో అరంగేట్రంచేసారు. ఆ తర్వాత నుంచి అనేక భారీ బడ్జెట్ చలన చిత్రాల్లోనటించి బాక్సాఫీసువద్ద రికార్డులుబ్రేక్ చేసారు. నాలుగు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో ఉన్న చిరంజీవి తన నటనకు లెక్కలేనన్ని అవార్డులు, పురస్కారాలు పొందారు. వీటిలో పది ఫిలిమ్‌ఫేర్ అవార్డులు, నాలుగు నంది అవార్డులుకూడా ఉన్నాయి. ప్రస్తుతం సూపర్‌స్టార్ రెండు చిత్రాల్లో నటిస్తున్నారు. అవి విడుదలకు సిద్ధం అవుతున్నాయి. బాబి దర్శకత్వంలో వాల్తేరు వీరయ్య, మెహర్‌రమేష్ చిత్రం భోళా శంకర్‌లు విడుదలకానున్నాయి. చిరంజీవికి ఈ అవార్డు రావడంపై కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌లోప్రతిభ కలిగిన కళాకారులకు కొదవలేదని చిరంజీవి నాలుగు దశాబ్దాల నటనాకౌశలంతో అందరినీ ఆకట్టుకున్నట్లు పేర్కొన్నారు.

**హాజరైన అజయ్‌దేవ్‌గణ్, పరేశ్ రావల్, సునీల్‌శెట్టి, మనోజ్‌బాజ్‌పాయి**

గోవాలో ఆదివారం 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం(ఇఫీ) ప్రారంభమైంది. ఈ నెల 28 వరకు ఈ ఉత్సవం జరగనున్నది. 9 రోజులపాటు జరిగే వేడుకను కేంద్ర సమా ≫2




గోవా ఇఫి ఉత్సవాల్లో ప్రముఖ కథా రచయిత విజయేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం



ముఖ్యమంత్రి మాట్లాడే వేదిక

## నరసాపురంలో నేడు జగన్ పర్యటన

**నరసాపురం - ప్రభాతవార్త :** అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గ తీరప్రాంతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం వస్తున్నారు. భారీ కార్యక్రమాలను ఈ సందర్భంగా రూపొందించారు. ముఖ్యమంత్రి 11 గంటలకు నరసాపురం టౌన్‌లోని చినమామిడిపల్లిలోని రైల్వేస్టేషన్ సమీపంలో హెలిపాడ్ వద్ద దిగుతారు. అక్కడ పార్టీ నాయకులతో మాట్లాడతారు. హెలిపాడ్ నుండి ముఖ్యమంత్రి నరసాపురం మార్కెట్ మీదుగా రుస్తుంబాద్‌లోని నక్కావారిపేటలో ఏర్పాటుచేసిన వేదికకు చేరుకుంటారు. మత్స్యకారుల దినోత్సవం కావడంతో మత్స్యకారులకు పడవల పంపిణీ వలల పంపిణీని కూడా పెట్టారు. నియోజకవర్గంలో చేపట్టే దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల పనులకు ఆయన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ శిలాఫలకాలను వేదిక సమీపంలో ఏర్పాటుచేసారు. నూతనంగా నిర్మించిన బస్టాండ్, వంద పడకల ఆసుపత్రి, వశిష్ట వంతెన, హార్బర్ నిర్మాణం, దక్షిణాది రాష్ట్రాల్లోనే మొట్ట మొదటిసారిగా ఆక్వా యూనివర్శిటీ ఉప్పుటేరు డ్రెడ్జింగ్, మంచినీటి పథకం, వాటర్‌గ్రిడ్, అండర్ గ్రౌండ్ డ్రయినేజి వర్క్స్ తదితర పనులకు ఆయన భూమిపూజ చేస్తారు. దాదాపు 15 రోజులుగా అధికారులు, పార్టీ శ్రేణులు ఇందుకోసం తలమునకలై పనిచేసారు. హెలిపాడ్ నుండి మార్కెట్ వరకు బారిగేట్స్ నిర్మించారు. సభావేదిక వద్దకూడా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. వాహనాల రాకపోకలను మళ్లించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాద రాజు ప్రతిష్టాకరంగా తీసుకుని ఈ పను ≫2

**సౌరాష్ట్ర రీజియన్‌లో 'వజ్రాల' రాజకీయం** 5లో

# 'జగనన్న ఇళ్లు' 85% పూర్తి

## ఏలూరు జిల్లాలో 27 వేల మంది ఆప్షన్-3 ఎంపిక


### ఫేజ్-2లో నాన్ యుడి ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు చర్యలు



చొదిమెళ్ళ లేఔట్‌లోని జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రతి పేదవాడికి సొంతిల్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుకుని వడివడిగా అడుగులు వేస్తుంది. సాధ్యమైనంత వరకు నిర్మాణాలు పూర్తిచేస్తే ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా ఉపయోగపడుతుందని భావిస్తున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లపై రోజు రోజుకు ఒత్తిడి పెంచుతోంది. దీంతో జగనన్న కాలనీల్లో నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసే దిశగా గృహ నిర్మాణ శాఖాధికారులు, మున్సిపల్ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. లబ్ధిదారుల నుండి వ్యతిరేకత వ్యక్తంకాకుండా సామరస్య ధోరణిలోనే గృహాలు నిర్మింపజేసేలా యంత్రాంగం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుని జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ శాఖ చర్యలు చేపడుతుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న కాలనీలనే రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రధానాస్త్రంగా సంధించనుండటంతో ఆ లక్ష్యాన్ని చేధించేందుకు ఇటు అధికారులతో పాటు అటు ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.

నిన్న మొన్నటి వరకు లబ్ధిదారుడు నచ్చిన రీతిలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో లబ్ధిదారులు కొంత సొమ్మును వెచ్చించి గృహ నిర్మాణాలు చేపట్టేపరిస్థితులు కానరాకపోవడంతో ప్రభుత్వం నిర్దేశించుకున్న గృహ నిర్మాణాల లక్ష్యం చేధింపు దిశగా అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా ప్రభుత్వమే గృహాన్ని నిర్మించి ఇచ్చేందుకు లబ్ధిదారుల ముందుంచిన ఆప్షన్-3 అవకాశం ప్రస్తుతం జిల్లాలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అనేక ప్రాంతాల్లో లబ్ధిదారు ≫2





ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్‌ను ఇఫి ఉత్సవాల్లో సన్మానిస్తున్న దృశ్యం

# 2023లో తెలంగాణలో అధికారం బిజెపిదే

## అడ్డదారుల్లో పలు పార్టీలు అధికారంలోకి వచ్చాయి: బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు20:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలో ఆదివారానుండి బిజెపి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్‌చుగ్ ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర కార్యదర్శులు వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరయ్యారు. శిక్షణ తరగతుల్లో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై చర్చించారు. ఒకప్పుడు రెండు సీట్లు గెలిచిన బిజెపి ఇప్పుడు దేశంలో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చామని... మూడోసారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఏకాత్మ మానవతావాదమే బిజెపి మూల సిద్ధాంతమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. అలుపెరుగని మూల సిద్ధాంతం ఆధారంగానే తెలంగాణలోనూ అధికారంలోకి రావాలన్నదే పార్టీ లక్ష్యమని బండి సంజయ్ వెల్లడించారు. బిజెపి అధికారంలోకి రావాలంటే ఎప్పుడో వచ్చేవాళ్లం, అడ్డదారులు తొక్కి దేశంలో,రాష్ట్రాల్లో అనేక రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయన్నారు. 7వేల పార్టీలు ఈసీ దగ్గర రిజిస్టర్ అయి ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చేందుకే ఇన్నాళ్లు పట్టిందని పేర్కొన్నారు. బిజెపి సిద్ధాంతాలను నమ్ముకొంది, అందుకోసమే ఓ లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, అందుకే దేశంలో అధికారంలోకి రావడానికి ఇన్ని సంవత్సరాలు పట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ మూల సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని తెలంగాణలో అధికారంలోకి రావాలనే లక్ష్యంగా ఉన్నామని చెప్పడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మూడు రోజుల పాటు శిక్షణ తరగతుల్లో 14 అంశాలపై చర్చిస్తామని ఆయన వెల్లడించారు.

ప్రపంచంలో అతిపెద్ద సభ్యులు కలిగిన పార్టీ బిజెపి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.. బిజెపిపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అధికారంలో ఉన్నపార్టీ విపక్ష పార్టీపై విమర్శలు చేస్తోందని, రాష్ట్రంలో చేసిన పనులు చెప్పుకోలేక టీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఆపుతామని బెదిరించి మునుగోడులో టీఆర్‌ఎస్‌గెలిచిందన్నారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంలో పార్టీ శ్రేణులంతా దూకుడుగా ఉండాలని పిలుపునిచ్చారు. టీఆర్‌ఎస్‌లో ఉన్న కొంత మంది రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కుటుంబ పాలన కారణంగా అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఓట్ల కోసం హిందూయిజాన్ని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపిని ప్రజలు ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని తెలిపారు. చెప్పుకోవడానికి ఏమీ లేక టీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని... 2023 ఎన్నికల్లో పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని కిషన్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ రోజు ఇక్కడ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉందో దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పార్టీని విమర్శించి గెలవాలనే చూస్తున్నారు. వారు చేసిన పనులు చెప్పే పరిస్థితుల్లో లేరన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2023 తెలంగాణలో మార్పు రానుందన్నారు.

# ఆలయాల్లో అవినీతిపై కొరడా

>>కెమారాలు,ఇతర సాంకేతిక చర్యలను తీసుకుందన్నారు. నూతనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన టెంపుల్ మెనేజ్‌మెంట్ వ్యవస్థ ఆలయాల కార్యనిర్వాహణల్లోను,భక్తులకు సేవలు అందించడంలోను సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు.ఆలయాల్లో కార్యనిర్వాహణ సజావుగా సాగేదిశలో అధికార యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలన్నారు.నూతనంగా అమలులోకి తీసుకుని వచ్చిన వ్యవస్థను సది ్వనియోగం చేసుకునే దిశలో భక్తులకు అవగాహన కల్పించాలన్నారు.ఆన్‌లైన్ సేవలను వినియోగించుకునే దిశలో వారికి అవసరమైన సమాచారాన్ని అందివ్వాలన్నారు.ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించిన అంశాలపైన భక్తులను అవగతమయ్యే దిశలో సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ఆలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడం వలన ఆయా ప్రాంతాల్లో మంచి అభివృద్ధిని సాధిస్తాయన్నారు. ఆలయాల అభివృద్ధితో పాటు, ప్రసిద్ధ దేవాలయాలున్న ప్రదేశాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పర్యాటక అభివృద్ధి జరగాలన్నారు. ఈ విషయంలో కార్యచరణ ప్రణాళిక అవసరమన్నారు.విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయానికి అన్ని ఆధునీక సదుపాయాల కోసం రూ.70కోట్లు నిధుల కేటాయించిన ఆ దిశలో పనులు వేగవంతంగా ఆరంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి దేవాదాయ శాఖాధికారులతో సీఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు.

ఈ సందర్భంగా జగన్ అధికారులతో మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి,సంప్రదాయాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదలన్నారు. వీటి విశిష్టతను కాపాడుకోవడంతో పాటుగా మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.ఆధ్యాతికత చింతనకు, అలౌకిభావనానంద చింతనకు ఇవి నిలయాలన్నారు. వీటి అభివృద్ధితో పాటుగా కార్యనిర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాలయాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడా అవినీతికి అవకతవకలకు అవకాశం ఉండకూడదన్నారు. ఆలయాలకు వచ్చే ఆదాయం, అక్కడ దైవ పరమైన అన్ని సేవలు,దేవాయాల సమాచారం,ఆన్‌లైన్ సర్వీసులు, యాత్రికులకు అవసరమైన సేవలు,దేవాలయాల ప్రొఫైల్స్,ఆస్తుల నిర్వహణ, క్యాలెండరు, అర్జిత, ఇతర సేవలు, పర ్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు,డాష్‌బోర్డు,సిబ్బంది వివరాలు అన్ని కుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు.భక్తులు ఇ-హుండీ కానుకలను సమర్పించే అవకాశం లభిస్తోందన్నారు.ఆన్‌లన్ పెమెంట్‌వ్యవస్థను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించనున్నదన్నారు. ఈ నెలాఖరుకు నాటికి ఆయా దేవాలయాల్లో ఆన్‌లైన్ పేమెంటు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి అన్నవరం టెంపుల్‌కు రూ.10,116లను ఇ-హుండీ ద్వారా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు సీఎం జగన్ సమక్షంలో కానుకగా సమర్పించారు.

# అరుణ్ గోయల్

>> ఉన్నారు. జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌పై అనర్హత వేటుకు సంబంధించిన కేసులు లాంటివి ఎన్నో పరిశీలనకు వచ్చాయి. ఇక రానున్న నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, కర్ణాటక అసెంబ్లీలకు నోటిఫికేషన్ విడుదలచేసే నాటికి ఇపుడు ఎన్నికలసంఘం పూర్తిస్థాయిలో పని చేస్తున్నది. కమిషనర్‌గా జాయిన్ అయిన గోయల్ రాజీవ్‌కుమార్ తర్వాత ఆయనే చీఫ్‌కమిషనర్‌గా వచ్చే అవకాశం ఉంది. రాజీవ్‌కుమార్ 2025లో ఆ కొలువునుంచి వైదొలగాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘంలో కమిషనర్లుగాపనిచేసే ప్రముఖులు ఆరేళ్లపాటు లేదా 65 ఏళ్లు వచ్చేవరకూ పని చేస్తారు. గోయల్ పదవీకాలం 2027 డిసెంబరు వరకూ ఉన్నందున ఆయనే తదుపరి చీఫ్‌కమిషనర్ అయ్యే అవకాశం ఉంది.

# 'మెగా' గుర్తింపు

>> చార, ప్రసారశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రారంభించారు. అజయ్‌దేవ్‌గణ్, పరేశ్‌రావల్, సునీల్‌శెట్టి, మనోజ్‌బాజ్‌పాయిలాంటి బాలీవుడ్ నటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐఫీ ఉత్సవం మొదటిరోజున మెగాస్టార్ చిరంజీవికి కేంద్రం ప్రభుత్వం ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ..2022 అవార్డును ప్రకటించింది. ఈ వేడుక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకుడు విజయేంద్ర ప్రసాద్ ప్రసంగించారు. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ తదితర సూపర్‌హిట్ చిత్రాలకు కథలు సమకూర్చిన విజయేంద్రప్రసాద్ వేదికపై ఏం మాట్లాడ్తారా..అని అంతా ఆసక్తిగా గమనించారు. అయితే, ఆయన ఎక్కువగా ప్రసంగించకుండా.. వ్యాఖ్యాతగా వ్యవహరించిన నటుడు అపార్‌శక్తి ఖురానా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పిన తీరు కార్యక్రమానికి హాజరైనవారి ముఖాల్లో నవ్వులు పూయించింది. రచయితల వల్లే నటులు, యాంకర్లు, తదితరులకు మనుగడ ఉంది. కాబోయే రచయితలకు మీరు ఎలాంటి సలహా ఇస్తారని ఖురానా అడిగారు. దానిపై స్పందించిన విజయేంద్ర ప్రసాద్..రూ.100 నోటు చూపిస్తూ నాకు గాంధీజీ స్ఫూర్తి అన్నారు. డబ్బు అవసరం అన్నీ నేర్పిస్తుంది అన్న భావనతో ఆయన ఆ వ్యాఖ్య చేశారు. దాంతో, హాజరైన అతిథుల చప్పట్లతో సభా ప్రాంగణం మారుమ్రోగింది.



ఆదివారం ఖతార్ పర్యటనకు వెళ్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ దంపతులు

# నీటిశుద్ధి ప్లాంట్‌లు

>> సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రతీరంలో ఏర్పాటు చేసే డిశాలినేషన్ ప్లాంట్లును ప్రమోట్ చేసే కార్యక్రమాన్ని ప్రమోట్ చేయడంతో పాటుగా,రీసైకిల్ చేసిన నీటిని కుడా పరిశ్రమలకు ఇవ్వాలన్నారు.కాల్వల్లో,రిజర్వాయర్లలోని ఉపరితల జలాలను పూర్తిగా ఆదా చేసుకోవాలన్నారు. కాల్వలపైన ఎక్కడిక్కడ నీటిని శుద్ధిచేసే ప్లాంట్లు అందుబాటులో ఉండాలన్నారు. పరిశ్రమలకు అందుబాటులో నీటిని ఉంచాల్సిన బాధ్యత ఏపీఐఐసీదన్నారు. పరిశ్రమలు అవసరమైన క్వాలిటీనీటిని అందించాలన్నారు. సుమద్రతీరాల్లోని డిశాలినేషన్ ప్లాంట్లు నుంచి నీటిని పైపులైన్ ద్వారా తరలించాల్సి ఉందన్నారు.సీవాటరును పరిశ్రమలకు అందించే విషయంలోను,పారిశ్రామిక వాడలకు సరఫరా చేసే విషయంలోను ఏపీఐఐసీ సమన్వయంతో వ్యవహారాలను నిర్వహించాలన్నారు.సాగు అవసరాలకు వినియోగించే నీటిని పరిశ్రమలకు వినియోగించకూడదన్నారు.దీనికి ప్రత్యామ్నాయంగా డిశాలినేషన్ నీటిని వినియోగించాలన్నారు. ఇందుకు సంబంధించి ఒక కార్యచరణ ప్రణాళికను తయారు చేయాల్సి వుందన్నారు.ఎక్కడెక్కడ పరిశ్రమలు ఉన్నాయి,ఎక్కడెక్కడి నుంచి ప్రస్తుతం నీటిని వాడుతున్నారనే విషయంలోను అవగాహన అవసరమన్నారు.ఆ నీటికి బదులుగా డీశాలినేషన్‌వంటి మార్గాలను అనుసరించడంతో పాటుగా,ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. ఆయా అంశాలపై పూర్తి స్థాయిలో పరిశీలన చేసి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.కాల్వల నీటిని శుద్ధి చేయడంతో పాటుగా,ఆ నీటిని మంచినీటి అవసరాలకు వినియోగించుకునే దిశలోను చర్యలు చేపట్టాలన్నారు. వీటితో ప్రతి పట్టణంలో,గ్రామాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.

# జగన్ పర్యటన

>> లను పూర్తిచేయించారు. స్వాతంత్ర్యం వచ్చాక వేలకోట్ల రూపాయల పనులను ఒకేసారి చేయడం ఇదే మొదటిసారి. ఇందుకోసం ఆయన రెండు సంవత్సరాలుగా కసరత్తుచేస్తున్నారు.కీలకమైన వశిష్ట వంతెన ప్రకటన కూడా ముఖ్యమంత్రి చేస్తారు. దాదాపు రూ.500 కోట్లతో నిర్మించే ఈ వారధికి సెంటిమెంట్ కారణంగా శంకుస్థాపన చేయడంలేదు. అయితే పూర్తిస్థాయిలో మంజూరు మాత్రం లభించింది. ముఖ్యమంత్రి దాదాపు ఇక్కడ నాలుగు గంటల సేపు ఉంటారు. 11 గంటలకు వచ్చి తిరిగి రెండు గంటలకు వెళతారు. రాష్ట్రంలోని ముఖ్య నాయకులతోపాటు అధికారులు కూడా ఆదివారానికే ఇక్కడకు విచ్చేసారు. పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు దిగాయి.

## వారం - వర్జ్యం

**21-11-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
ద్వాదశి ఉ.07-01; చిత్త రా.10-42
వర్జ్యం ఉ.6-28 ల 08-05
తిరిగి వర్జ్యం తె.04-16 ల 05-51
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** బాల్య మిత్రుల సహాయ సహకారాలు అందుతాయి. వాహన యోగం.

**వృషభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి. వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** చిరకాల కోరిక తీరుతుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగం లభిస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆశించిన ఫలితాలుంటాయి.గృహ యోగం.

**కన్య:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. కుటుంబంలో కలతలు.

**వృశ్చికం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. ఉద్యోగస్తులకు పనివత్తిడి అధికం.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు. హోల్‌సేల్ వ్యాపారస్తులకు యథాతథం.

**మకరం:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు.

**కుంభం:** తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక తీరే సూచనలున్నాయి. గృహ యోగం.

**మీనం:** సొంతింటి కల సాకారం. దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బూత్‌ల వారీగా మెజారిటీ రావాలి

>> సాధించాలని కోరారు. నాకోసం మీరంతా చేస్తారా అని ప్రశ్నించారు. ఈసారి నాఫోకస్ అంతా కూడా అన్ని పోలింగ్ బూత్‌లలోను మనం విజయం సాధించాలని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. నా లక్ష్యం నెరవేర్చేందుకు మీరంతా సహకరించాలని, మీసహకారంతోనే నాలక్ష్యం పూర్తిచేయగలనని ప్రధానిమోడీపేర్కొన్నారు. మీరు సహకరిస్తే బిజెపి అభ్యర్థులు అసెంబ్లీకి చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రధానిమోడీ తన ఎన్నికల ప్రచారంలోభాగంగా సౌరాష్ట్ర ప్రాంతంపై దృష్టిసారించారు. రాజ్‌కోట్‌జిల్లాలోని ధోర్జాయ్‌లోకూడా ఆయన ర్యాలీ నిర్వహిస్తారు. అక్కడినుంచి అమ్రేలి, బోటాడ్ ప్రాంతాల్లోకూడా ర్యాలీలునిర్వహించి ఎన్నికల ప్రచారంనిర్వహిస్తారు. ఇప్పటికే వల్సాద్ జిల్లాలో ఆయన ఎన్నికలప్రచారాన్ని పూర్తిచేసాడు. గుజరాత్‌ప్రతిష్టను దెబ్బతీసిన వారికి మళ్లీ రాష్ట్రంలో స్థానం కల్పించకూడదని, గుజరాత్ అభివృద్ధికి ప్రగతినిరోధకులకు స్థానం లేకుండాచేయాలని ఆయన ర్యాలీల్లో పిలుపునిచ్చారు.

# 'జగనన్న ఇళ్లు' 85% పూర్తి

>> లకు కేటాయించిన స్థలాల్లో సంపూర్ణంగా ఇల్లు నిర్మించుకోని వారిని గుర్తించి ప్రభుత్వమే 2.15 లక్షలతో ఇల్లు నిర్మించి అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంది. ఈ విధంగా ఏలూరు జిల్లాలో సుమారు 27 వేల మంది ఆప్షన్-3 క్రింద గృహాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరడంతో వాటిని 2023 జూన్ నెలాఖరులోగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టింది. ఈ ఆప్షన్ క్రింద ఇల్లు నిర్మించి ఇవ్వడానికి కాంట్రాక్టర్లు సైతం మొగ్గు చూపుతుండటంతో ఏలూరు జిల్లాలో ఇళ్ళ నిర్మాణం జోరందుకుంటుంది. మొదటి దశలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపాల్టీ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపడుతుండగా రెండవ దశలో నాన్ యుడి ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం 2023వ సంవత్సరం ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో 88952 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేయగా మొదటి విడతగా 84,264 మందికి జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 755 లేఔట్లు ఏర్పాటు చేయగా వాటిలో ఏలూరు సబ్ డివిజన్‌లో 458 లేఔటర్లలో 60,439 మందిని అర్హులుగా గుర్తించి మొదటి దశలో 57,540 మందికి గ్రౌండింగ్ చేసి ఇల్లు నిర్మిస్తున్నారు. వీరిలో 43,754 మందికి ప్రభుత్వం గుర్తించిన లేఔట్లలో ఇల్లు నిర్మిస్తుండగా మరో 16,685 మంది సొంత స్థలాలు, ఎప్పిసిలు కలిగిన వారు వున్నారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణాల అధికారిక గణాంకాల విషయానికి వస్తే ఏలూరు సబ్ డివిజన్‌లో 39,687 ప్రారంభ దశలో, 4,663 గృహాలు బేస్‌మెంట్ దశలో, 1,830 గృహాలు రూఫ్ ప్లాసింట్ లెవెల్ దశలో, 3,483 రూఫ్ సీలింగ్ దశలో, 7,877 గృహాలు ముగింపు దశలో వున్నాయి. అలాగే నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో 14,987 మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయగా 14,085 మందికి జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించేందుకు గ్రౌండిగ్ చేశారు. ఈ గృహాలు నిర్మాణం కోసం 151 లేఔట్లను సిద్ధం చేసి 9,456 మందికి గృహాలు నిర్మిస్తుండగా మరో 5,531 మంది లబ్ధిదారులు సొంత స్థలాలు, ఎల్పిసిలు కలిగి వున్నారు. వీటిలో ప్రారంభ దశలో 8,681 గృహాలు, బేస్‌మెంట్ లెవెల్ దశలో 2,282 గృహాలు, రూఫ్ లెవెల్ దశలో 828 గృహాలు వుండగా రూఫ్ సీలింగ్ ప్లాస్టింగ్ దశలో 906 గృహాలు, ముగింపు దశలో 1,388 గృహాలు వున్నాయి. అదే విధంగా జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో 13,526 మందిని అర్హులుగా గుర్తించి స్థలాలు అందించారు. వారిలో మొదటి దశలో 12,639 మందికి గ్రౌండింగ్ చేయగా 887 మంది వివిధ కారణాలతో నిలుపుదల చేశారు. వీరిలో 7,204 మందికి జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించేందుకు 146 లేఔట్లు ఏర్పాటు చేయగా 6,322 మంది వ్యక్తిగత స్థలాలు కలిగి, ఎల్పిసిలు వున్న వారు వున్నారు. దీంతో జగనన్న కాలనీల్లో 5,929 గృహాలు ప్రారంభ దశలో వుండగా, 2,481 గృహాలు బేస్‌మెంట్ లెవెల్ దశలో, 770 గృహాలు రూఫ్ లెవెల్ దశలో, 1,085 గృహాలు రూఫ్ సీలింగ్ ప్లాస్టింగ్ దశలో వుండగా, 2,374 గృహాలు ముగింపు దశలో వున్నాయి. ఈ విధంగా ఏలూరు జిల్లాలో ప్రస్తుతం 54,297 గృహాలు ప్రారంభ దశలో వుండగా 9,426 గృహాలు బేస్‌మెంట్ లెవెల్ దశలో 3,428 గృహాలు రూఫ్ లెవెల్ దశలో, 5,474 గృహాలు రూఫ్ సీలింగ్ ప్లాస్టింగ్ దశలో వున్నాయి. ప్రస్తుతం జిల్లాలో పరిపూర్ణ స్థాయిలో 11,639 గృహాలు నిర్మాణం పూర్తికాగా 2023 మార్చి నెలాఖరు నాటికి మరో 25 వేల గృహాలు పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం, గృహ నిర్మాణ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందు కోసం లబ్ధిదారుల ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతూ తమ లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేస్తుంది. లబ్ధిదారుడికి ప్రభుత్వం మొత్తం 340 చదరపు అడుగుల స్థలంలో ఇంటిని నిర్మిస్తుండగా ఇందలో 272 చదరపు అడుగుల స్థలంలో ఇల్లు, 68 చదరపు అడుగుల స్థలంలో వసారా నిర్మిస్తుంది. ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న గృహాలకు లబ్ధిదారుడి పేరు మీద ఐసిఐసిఐ బ్యాంకులో ఒక ప్రత్యేక అక్కౌంట్ తీయించి (పిఎఫ్ఎంఎస్ యూనిక్ నెంబర్) ఆ అక్కౌంట్‌లో నాలుగు దశల్లో సొమ్మును జమ చేస్తున్నారు. ఒక వేళ సొమ్ము వద్దని చెప్పిన వారికి అందుకు అవసరమయ్యే సిమెంట్, ఇటుక, ఇసుక, ఇనుమును కాంట్రాక్టర్‌కు అందిస్తున్నారు. ఏలూరు జిల్లాలో అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలో లేని పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఫేజ్-2 క్రింద ఇళ్ళు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం ఇప్పటికే స్థల సేకరణ పూర్తి చేసింది. అదే విధంగా ద్వారకాతిరుమల, నూజివీడు, ముసునూరు, చాట్రాయి ప్రాంతాల్లో కూడ 2023వ సంవత్సరంలోనే ఇల్లు నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.29 కోట్లు

మరణాలు-66.25 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 492

మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 12

మృతులు -0

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:20/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 889978
2nd Prize Rs.7000/- 56832
3rd Prize Rs.3500/-
01800 08574 21879 55274 57167
71743 77084 81466 83278 87013
4th Prize Rs.200/-
2704 3899 4514 4713 5486 6397 8645
8792 9382 9500
5th Prize Rs.100/-
1055 1545 1624 1852 4611 5381 7104
7382 8059 8596
6th Prize Rs.50/-
0091 1737 3541 5158 7121 8131 9061
0173 1872 3611 5249 7234 8161 9159
0187 2084 3712 5402 7324 8286 9197
0255 2088 3771 5421 7391 8288 9282
0433 2238 3780 5507 7534 8304 9302
0446 2264 3849 5509 7539 8319 9512
0541 2341 3906 5558 7552 8457 9695
0628 2445 3924 5668 7633 8464 9876
0737 2472 4138 5818 7712 8506 9880
0911 2635 4151 5915 7751 8513 9976
1268 2879 4268 5957 7851 8514
1355 3198 4445 5979 7932 8872
1387 3231 4631 6014 7977 8878
1482 3348 4676 6244 8037 8912
1530 3353 4985 6423 8127 8958

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 353421
2nd Prize Rs.7000/- 01513
3rd Prize Rs.3500/-
03654 06316 12628 27140 28653
54773 61951 79473 86578 98155
4th Prize Rs.200/-
0284 1537 5750 5829 6440 7518 7608
7672 8584 9374
5th Prize Rs.100/-
0239 1610 1689 4856 5247 6305 7121
7971 8277 8781
6th Prize Rs.50/-
0074 1007 2432 3846 5031 7124 9354
0199 1305 2485 3891 5060 7438 9376
0264 1407 2488 3917 5153 7565 9487
0278 1592 2527 4026 5237 7595 9494
0373 1621 2694 4088 5244 8204 9513
0383 1649 2828 4233 5358 8280 9516
0409 1691 2958 4254 5361 8305 9517
0523 1700 3027 4342 5370 8536 9740
0667 1847 3175 4418 5525 8598 9800
0677 1853 3326 4469 5709 8960 9976
0748 1907 3395 4471 6043 8999
0867 1988 3465 4474 6192 9136
0869 2224 3475 4544 6235 9142
0947 2272 3546 4549 6462 9174
0951 2285 3584 4813 6786 9317

## ROSA DEER SILVER SUNDAY
DrawDate on:20/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 233586
2nd Prize Rs.7000/- 83184
3rd Prize Rs.3500/-
01832 24686 40474 44029 54080
57127 61099 71967 79857 99889
4th Prize Rs.200/-
0011 0928 1187 1499 2987 5429 6730
7929 8756 9131
5th Prize Rs.100/-
0053 2613 2699 4414 5175 5287 5839
6038 6628 8390
6th Prize Rs.50/-
0000 1285 2893 4169 5985 7477 8864
0037 1404 2927 4212 6191 7716 8938
0261 1632 2984 4400 6303 7865 8981
0314 1656 2994 4477 6394 8005 9096
0439 2023 3119 4734 6556 8053 9269
0588 2077 3396 4753 6698 8139 9364
0647 2236 3398 4796 6845 8274 9483
0708 2314 3548 5016 6878 8283 9789
0759 2355 3570 5045 6907 8330 9869
0804 2384 3640 5411 6917 8372 9981
0823 2390 3784 5495 6938 8387
0848 2581 3808 5514 7032 8461
0875 2590 3964 5641 7246 8702
0959 2712 4023 5703 7289 8802
1084 2820 4159 5884 7336 8838

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 925347
2nd Prize Rs.7000/- 71014
3rd Prize Rs.3500/-
24119 29950 54944 56322 71806
72216 74083 79828 80970 92725
4th Prize Rs.200/-
0264 0273 0694 0883 1540 1938 3299
6536 8920 9316
5th Prize Rs.100/-
3308 3841 4319 4910 5162 5430 5442
7019 7582 9706
6th Prize Rs.50/-
0049 1369 3225 4466 5911 7020 8753
0052 1453 3281 4594 6038 7091 8837
0055 1516 3309 4648 6044 7112 8856
0136 1740 3311 4858 6221 7279 9052
0142 1798 3474 4940 6248 7290 9087
0144 1836 3644 4966 6268 7325 9125
0225 1943 3680 4967 6356 7416 9222
0259 2048 3910 4968 6525 7747 9255
0446 2101 3990 5123 6582 7980 9823
0458 2260 4112 5134 6650 8023 9949
0810 2272 4126 5193 6662 8081
0962 2867 4234 5370 6904 8151
1057 2968 4329 5585 6938 8450
1197 3149 4332 5595 6979 8463
1236 3168 4352 5808 6981 8579

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:20/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 726479
2nd Prize Rs.7000/- 72732
3rd Prize Rs.3500/-
25452 30849 68591 82933 85939
86552 88008 90381 92737 94200
4th Prize Rs.200/-
0517 2213 3138 4070 4296 5631 6663
8391 8873 9041
5th Prize Rs.100/-
0783 1345 1697 1743 2877 4895 4912
5435 5671 7753
6th Prize Rs.50/-
0026 1936 3293 5242 6433 7399 9180
0088 1943 3445 5255 6604 7446 9283
0126 2036 3466 5311 6628 7570 9329
0188 2095 3733 5379 6734 7844 9432
0214 2216 4036 5526 6863 7891 9471
0503 2345 4047 5604 6866 7933 9608
0579 2509 4127 5682 6867 8141 9620
0635 2513 4458 5757 6891 8359 9730
0836 2552 4476 5909 7013 8600 9740
0883 2589 4477 5918 7034 8631 9770
1148 2624 4557 5937 7038 8635
1241 2668 4750 5984 7043 8921
1573 2752 4861 6183 7078 8973
1768 2760 4963 6199 7163 9028
1819 2872 5131 6415 7334 9056

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 432975
2nd Prize Rs.7000/- 21120
3rd Prize Rs.3500/-
11257 13429 24621 40737 48981
70072 70177 91651 96676 99227
4th Prize Rs.200/-
2414 3915 4184 4315 4352 6946 7627
8582 8741 9734
5th Prize Rs.100/-
0317 0408 3971 4123 4480 5406 6052
7202 7826 9720
6th Prize Rs.50/-
0097 1819 3146 4364 5909 7524 9596
0152 1916 3327 4535 6018 7573 9751
0160 2025 3473 4599 6070 7597 9804
0218 2085 3631 4666 6130 7743 9839
0240 2206 3647 4707 6147 7790 9856
0508 2278 3656 4738 6227 7922 9886
0661 2369 3684 4765 6279 7980 9910
0709 2462 3724 4848 6402 8117 9968
0762 2617 3763 5069 6533 8219 9974
0827 2633 3885 5146 6551 8447 9977
1209 2844 3966 5203 6714 8828
1356 2960 4023 5460 6737 8835
1548 3038 4107 5551 6740 9275
1648 3071 4288 5578 6961 9321
1693 3134 4350 5603 7046 9397

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:20/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 635708
2nd Prize Rs.7000/- 26128
3rd Prize Rs.3500/-
00302 02552 18413 19533 21626
44049 47388 78531 86569 95357
4th Prize Rs.200/-
1208 2300 4058 4794 5932 7459 8058
8255 8441 9122
5th Prize Rs.100/-
2155 3171 4138 4698 7587 7672 8444
9158 9885 9911
6th Prize Rs.50/-
0052 1387 3116 4897 5949 7840 9043
0058 1603 3190 4941 6002 7892 9053
0077 1777 3636 4945 6144 8053 9298
0089 1851 4091 4949 6262 8090 9323
0137 2006 4098 4981 6376 8210 9344
0362 2030 4168 5172 6614 8227 9433
0562 2200 4370 5264 7246 8326 9684
0613 2254 4399 5367 7342 8471 9822
0787 2270 4475 5445 7369 8506 9896
0845 2481 4536 5460 7535 8673 9942
1139 2679 4607 5484 7553 8840
1150 2720 4616 5577 7586 8899
1159 2796 4693 5583 7711 8915
1218 2935 4821 5591 7808 8946
1334 2962 4848 5805 7831 9024

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 869219
2nd Prize Rs.7000/- 93176
3rd Prize Rs.3500/-
42613 52391 60196 62889 69840
70597 75282 79395 82692 92168
4th Prize Rs.200/-
0916 1277 1953 2944 3635 3684 4396
4457 7613 9701
5th Prize Rs.100/-
0652 2021 2215 3698 4346 4932 5718
5981 7467 7681
6th Prize Rs.50/-
0395 1875 3551 5278 6604 7767 8835
0398 2131 3556 5321 6841 7857 9029
0501 2208 4041 5507 6938 7869 9326
0532 2362 4085 5629 6954 7875 9340
1059 2697 4138 5931 6962 7885 9463
1105 2735 4149 5941 7061 7919 9484
1273 2745 4378 6037 7172 7926 9500
1314 2887 4472 6122 7301 8077 9643
1491 3010 4532 6216 7389 8119 9937
1558 3038 4555 6305 7420 8169 9948
1612 3153 4647 6406 7468 8306
1727 3202 4654 6473 7696 8388
1749 3325 4716 6485 7708 8540
1795 3381 4945 6564 7741 8596
1850 3515 5206 6595 7752 8638

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:20/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 327682
2nd Prize Rs.7000/- 55442
3rd Prize Rs.3500/-
03154 12909 24223 32950 35478
48296 57946 83274 86412 95786
4th Prize Rs.200/-
3532 4903 6366 6442 6572 6679 8093
9176 9287 9744
5th Prize Rs.100/-
2843 4122 5128 5508 6303 6434 7850
8050 9029 9359
6th Prize Rs.50/-
0065 1668 3475 4432 5452 7197 8755
0151 1739 3554 4474 5709 7253 9067
0166 1760 3710 4548 5873 7257 9132
0450 1994 3756 4680 5875 7318 9252
0456 2101 3851 4854 5965 7352 9465
0701 2215 3916 4875 6348 7362 9570
0719 2251 3931 4931 6494 7429 9596
0827 2512 3987 4988 6542 7674 9729
0931 2637 4053 5061 6630 7832 9831
0951 2755 4096 5200 6636 8199 9920
0976 2990 4168 5216 6779 8245
1224 3282 4181 5242 6917 8263
1304 3291 4204 5396 6926 8443
1633 3359 4228 5427 6937 8587
1643 3448 4360 5450 6946 8594

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 145483
2nd Prize Rs.7000/- 85131
3rd Prize Rs.3500/-
01115 01794 22244 67668 77639
79746 85796 88055 94017 97821
4th Prize Rs.200/-
0794 1165 1543 2954 3315 3654 4537
7217 7580 9546
5th Prize Rs.100/-
0836 1209 1802 5733 7295 7953 8747
8766 9032 9762
6th Prize Rs.50/-
0083 1734 3336 5217 6354 7537 9115
0125 1871 3374 5264 6467 7542 9351
0328 1880 3478 5313 6551 7772 9392
0542 2002 3593 5342 6883 7932 9401
0628 2050 3665 5389 6992 7968 9408
0661 2115 3863 5593 7049 7975 9432
0742 2363 3874 5676 7060 8377 9525
0764 2504 4233 5775 7112 8384 9558
0875 2510 4388 5874 7117 8579 9648
0915 2651 4684 5925 7234 8624 9760
1063 2886 4700 5960 7401 8665
1363 3074 4806 6028 7443 8722
1421 3190 5026 6088 7454 8830
1441 3244 5059 6236 7528 8894
1592 3320 5142 6307 7533 8939

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:20/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 258226
2nd Prize Rs.7000/- 71992
3rd Prize Rs.3500/-
14214 25233 36411 36836 47519
58727 69322 71320 82521 93409
4th Prize Rs.200/-
1843 2482 2765 3235 3690 3898 4200
5915 8055 9264
5th Prize Rs.100/-
0757 1329 2240 5574 5689 5882 6132
6182 6674 6789
6th Prize Rs.50/-
0046 1682 3052 4429 5764 7015 8471
0077 1803 3098 4552 5829 7072 8590
0149 1878 3254 4771 5926 7163 8698
0224 1994 3308 4883 6122 7713 8705
0251 2019 3372 4893 6201 7725 9128
0275 2367 3407 5103 6241 7864 9365
0351 2496 3438 5278 6317 7867 9411
0666 2515 3456 5330 6334 7888 9595
0708 2651 3608 5331 6352 8159 9643
0893 2659 3768 5452 6478 8162 9774
0916 2681 3803 5488 6486 8171
1144 2779 3872 5550 6506 8212
1484 2918 4041 5580 6822 8270
1522 3005 4335 5605 6888 8276
1555 3016 4354 5667 6915 8383

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 513479
2nd Prize Rs.7000/- 35602
3rd Prize Rs.3500/-
13691 24661 35434 46475 57211
68359 79124 79996 81529 92742
4th Prize Rs.200/-
0519 1017 2609 4656 5586 6944 7418
7573 8616 9391
5th Prize Rs.100/-
1084 2849 3278 4303 5437 5740 5994
6374 6651 9090
6th Prize Rs.50/-
0053 2176 3774 4866 6627 7563 9390
0067 2185 3824 4979 6710 7566 9441
0106 2291 3874 5000 6761 7666 9480
0362 2323 3891 5140 6799 7709 9526
0420 2503 3944 5304 7000 7827 9559
0440 2530 4069 5676 7033 8177 9640
0464 2608 4162 5867 7141 8331 9720
0592 2703 4347 6158 7154 8354 9834
0607 2892 4416 6365 7355 8614 9899
0750 2901 4448 6499 7395 8751 9948
0968 3109 4551 6526 7405 8851
1095 3112 4559 6566 7408 9026
1309 3147 4648 6582 7414 9176
1523 3331 4745 6604 7475 9314
1895 3757 4775 6613 7516 9330

# 'శ్రీవాణి' నిధులతో ఆలయాల నిర్మాణం



## సనాతన హిందూ ధర్మవ్యాప్తికి సహకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సనాతనధర్మ వ్యాప్తికి చేస్తున్న కృషిలో భాగంగా "శ్రీవాణిట్రస్ట్"నిధులతో విస్తృతంగా ఆలయాల నిర్మాణం, ఆలయాల అభివృద్ధికి దృష్టి సారించింది. ఇందుకోసం శ్రీవాణిట్రస్ట్ విరాళాల నిధులు దాదాపు 500కోట్ల రూపాయలకుపైగా చేకూరాయి. ఈ నిధులతో 25కోట్ల రూపాయలతో రెండవదశలో 502 ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు రూపొం దించి అమలుచేసేదిశగా చర్యలుతీసుకుంటోంది. సనాతన ధర్మ వ్యాప్తిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో ఎస్‌సి, ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ఆధ్వర్యంలో ముందుగా 111 ఆలయాల నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రిక అయిన శ్రీవాణి ట్రస్ట్‌ను మరింత బలోపేతం చేసుకుని అవసరమైన చోట్ల నూతనఆలయాల నిర్మాణం, పలు ప్రాంతాల్లో ప్రజల నుంచి, ఆయా ఆలయాల నిర్వాహకుల నుంచి వస్తున్న విజ్ఞప్తులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టిటిడి సుముఖత చూపుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో రెండో దశలో ఎస్సీ,ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో ఎంపికచేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో ఆలయాల నిర్మాణం జరగనుంది. వీటిలో తొమ్మిది శ్రీవారిఆలయాలు, రామాలయాలు 77, రెండు హనుమంతుని ఆలయాలు, మూడు శివాలయాలు, ఇరవై వరకు గ్రామదేవతల ఆలయాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇప్పటికే శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాల నిర్మాణం చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించగా, ఇందులో మొదటి దశలో 502 ఆలయాలను నిర్మించారు. ఈ ఆలయాల్లో నిత్యధూపదీప నైవేద్యాలను కూడా టిటిడి పర్యవేక్షిస్తోంది. ఇప్పటికే ఆలయాల నిర్మాణం పూర్తయిన 502 ఆలయాలకు, నిర్మాణం జరగనున్న 111 ఆలయాలకు అవసరమైన భజన సామాగ్రి అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో భక్తుల భాగస్వామ్యంతో భక్తిభావాన్ని పెంపొందించే దిశగా కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, జీర్ణోద్ధారణ పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు సమీకరించే ఆశయంతో 2019లో శ్రీవాణిట్రస్ట్‌ను అప్పటి అదనపు ఇఓ, ప్రస్తుత టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దూరదృష్టితో ఏర్పాటుచేశారు.

గత మూడుసంవత్సరాలలో సుమారుగా 500కోట్ల రూపాయల మేరకు ట్రస్ట్‌కు నిధులు సమీకరించారు. ఈ ట్రస్ట్‌ద్వారా ప్రతిరోజూ 10,500 రూపాయలకు విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్ రూపంలో భక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రశాంత దర్శనం చేయిస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు విరాళంగా స్వీకరిస్తున్నారు. శ్రీవాణిట్రస్ట్‌కు భక్తులనుంచి వస్తున్న స్పందనతో ఆన్‌లైన్‌లో కూడా విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను టిటిడి మంజూరు చేస్తోంది. ప్రత్యేకంగా రోజుకు సుమారుగా 500 మంది వరకు భక్తులు ఈ ట్రస్ట్‌ద్వారా సంతృప్తికరంగా కులశేఖరపడి వరకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిట్రస్ట్ ద్వారా విరాళాల స్వీకరణ, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసే విధానంకూడా భక్తుల సౌలభ్యం కోసం తిరుపతిలోని మాధవంవిశ్రాంతి నిలయంకు మార్చుచేస్తున్నారు. రానున్న డిసెంబర్ 1వతేదీ నుంచి తిరుపతిలోనే మాధవంలో ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు ఇక్కడే వసతి కూడా అందుకునేందుకు చర్యలు తీసుకున్నారు. ఆన్‌లైన్‌లోటిక్కెట్లు పొందిన భక్తులకు మాధవంలోనే వసతి కల్పించనున్నారు. ఈ ఆలయాల నిర్మాణంతో ప్రజలు భక్తివాతావరణం నెలకొంటుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## తిరుమలలో భారీగా పెరిగిన భక్తులు

### దర్శనానికి 24గంటలు

**తిరుమల,నవంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైనకార్తీకమాసంలో హరిహరులను దర్శించుకుంటే మోక్షం లభిస్తుందనే విశ్వాసంతో వారాంతంలో తిరుమలకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు. ఆదివారం ఉదయానికి సామాన్యభక్తులు స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సి న అవసరం ఏర్పడింది. తిరుమలకు చేరుకున్న భక్తులకు కంపార్టుమెంట్లలోనే గంటల తరబడి నిరీక్షణతో దేవుడు కనిపిస్తున్నాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయానికి వైకుంతమ్ 2లోని కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తులకు 24గంటలు సమయం పడుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అత్యంత పవిత్రమెన మాసం కావడంతో కాలినడకనకూడా ఎక్కువగా వస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి సాధారణ సర్వదర్శనం కోసం భక్తులు కంపార్టుమెంట్లలో వేచివున్నారు. సాయంత్రంవరకు 55వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్న దర్శనం చేసుకున్నారు. శనివారం రాత్రి వరకు 79,471మంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

## కవులు,కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



జాతీయ సాంస్కృతిక సమ్మేళనంలో రెండవ రోజు కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న లక్ష్మీపార్వతి

### తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి

**విజయవాడ,నవంబరు20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కవులు, కళాకారులకు ప్రభుత్వం ఇకపై అండగా ఉంటుందని ఏపీ తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు.తెలుగుకు అత్యంత ప్రాధాన్యతను కల్పించేదిశలో తమ అకాడమీ చర్యలు తీసుకుంటుందన్నారు.ఆదివారం మల్లెతీగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతి ఉత్సవాల రెండవ రోజు కార్యక్రమంలో అంతర్భాగంగా ఆమె ప్రారంభ సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.నవ్యాంధ్రరచయితల సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె ప్రసంగిస్తూ ఆర్థికపరమైన వనరులు లేకున్నా,తన సోదరుడు కలిమిశ్రీ నేతృత్వంలో మల్లెతీగ కరోనానంతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన సాంస్కృతిక సమ్మేళనం స్ఫూర్తిదాయకమన్నారు. లోహం, మోహంమోజులోపడితే జీవితం అగాధమేనన్నారు.సంపాదనపై మోజుతో మనిషి పనిచేస్తే జీవితం అంతవరకే పరిమితం అవుతుందన్నారు. తక్కువ,ఎక్కువలకు భిన్నంగా సమ్మేళన నిర్వహించిన తీరుబాగుందన్నారు. ఇందులో సమిష్టి కృషిఉన్న ఏకవ్యక్తి సేన కృషే అధికమన్నారు.ఈ సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ శ్యాముల్ జోనాథన్ సూచించినట్లుగా ఐకపై విజయవాడలో సాంస్కృతిక సమ్మేళనాలను ప్రభుత్వ ఖర్చుతో నిర్వహిస్తామన్నారు.బిక్కి కృష్ణ అధ్యక్షోపన్యాసంలో సాహిత్యం,కళలు పట్ల పాలకవర్గాల విధానాలను తప్పుపట్టారు.ఆఖరికి సాంస్కృతిక సంస్థలను నిర్వహించే వారు ఒక గుంపును తయారు చేసుకుని వారేనే కవులుగా గుర్తిస్తూ. ఓ చట్రంలో కొందరు కవులను చేర్చివారికే బాకాలు ఊదే పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రతిభకన్నా సిఫార్సులు,బానిసలుగా వ్యవహరించేవారికి అవార్డులు ఇవ్వడం దారుణమన్నారు.సాహిత్య అకాడమీ అవార్డులుకు ఏ పుస్తకాన్ని పరిశీలించారనేది లేకుండా కొందరు భజన పరులకు అవార్డు ఇస్తున్నారన్నారు.ఈ ఏడాది మాత్రమే సమర్థుడైన యువకవికి ఇచ్చారన్నారు.ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.దీనికి అనుసరణగా జరిగిన కార్యక్రమంలో ఘంటా స్మారక పురస్కారాలను వ్యంగ్య చిత్రకారులకు,పాత్రికేయులకు లక్ష్మీపార్వతి అందించారు. కలిమికొండ సాంబశివరావు, ఇస్కారాజేష్, చొప్పా రాఘువేంద్రశేఖర్, వెంకటరమణ, యేమినేని వెంకటరమణ,వల్లూరు ప్రసాద్,షేక్‌మూన్నూరు గౌస్ మోహిద్దీన్, హరిప్రసాద్, సురేష్‌బాబు తదితర జర్నలిస్టులను లక్ష్మీపార్వతి సత్కరించారు. ఆ వెంటనే తెలుగు కవిత్వం తీరు తెన్నులపై ప్రసిద్ధ కవి బంగ్రాజు కంఠ సభాధ్యక్షులు జరిగిన సదస్సులో గుంటూరు లక్ష్మీనర్సయ్య కీలక ప్రస్తావన చేస్తూ సమకాలీన వ్యవస్థ కవిత్వం తీరు తెన్నులు అనే విషయంలో సున్నిత విమర్శ,విశ్లేషణ జరగాలన్నారు.కవిత్వం వస్తువు వ్యక్తిత్వం ,ఆస్థిత్వం ప్రధానంగా రాస్తున్న తరుణంలో ప్రేమ విఫలమై గుండె పగిలిన వాడు రాసిన కవిత్వం కుడా వైరుధ్యంతో కూడుకున్నదన్నారు.నిన్నప్పుడోడే ప్రసిద్ధులైన వ్యక్తుల కవిత్వాన్ని వస్తువుగా తీసుకోక పోవడం,అలా కవిత్వం రాయలేదనడం సరైన విమర్శకాదన్నారు.కవిత్వం వైరుధ్యంతోనే వస్తుందన్నారు. ప్రతి కవిత్వం వస్తువు, శిల్పం పరుధులు దాటుతున్నప్పుడు సాహిత్య విస్తృతి గురించి పెద్దగా చర్చించినవసరం లేదన్నారు.ప్రసిద్ధ కవి.విమర్శకులు కొపర్తి సమకాలీన కవిత్వం,సాహిత్య ప్రక్రియలు ఇతనపరిస్థితులపై సమగ్రంగా మాట్లాడారు.కోసూరి రవికుమార్ కవిత్వంలో గాఢత తదితరంశాలపై మాట్లాడుతూ కొత్త కవులు అవసరం చాలా ఉందన్నారు.ఇప్పటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా కవులు శ్రీశ్రీ మహా ప్రస్తానం కనీసం పది పర్యాయాలు చదవాలని విరసం అధ్యక్షుడు అరసవల్లి కృష్ణ అన్నారు.

# ధర్మసత్రాల నిర్మాణంలో దాతల భాగస్వామ్యం



కైలాససదన్‌లో గదికి విరాళం అందిస్తున్న హైదరాబాదుకు చెందిన సత్యనారాయణ రాజు

## కైలాస్ సదన్‌కు విరాళాల వెల్లువ

**శ్రీకాళహస్తి, నవంబరు 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మిస్తున్న ధర్మసత్రాల నిర్మాణంలో దాతలు ముందుకు రావటం అభినందనీయమని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం హైదరాబాదుకు చెందిన టి.వెంకటసత్యనారాయణరాజు (టివిఎస్ ఎన్‌రాజు) పద్మావతి కుటుంబం రూ.15లక్షల విరాళం అందించారు. సత్యనారాయణ రాజు కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. దర్శనం చేసుకున్న వారికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు ఆలయంలో సేవలు, పూజలు, భక్తుల సౌకర్యార్థం భరద్వాజ తీర్థ పరిసరాల్లోని కైలాసగిరుల్లో తిరుమల తరహా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టారు. ఇప్పటికే ఇక్కడ టిటిడి డార్మెంటరీలు, దేవస్థానంచే 125 గదుల కైలాససదన్‌ను నిర్మించారు.ఇక్కడ ఆధునిక సదుపాయాలతో కూడుకున్న పార్కులు ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న రాజు కుటుంబానికి చైర్మెన్ కైలాససదన్ గురించి వివరించారు.వారిని కైలాసగిరులకు తీసుకెళ్ళి చూపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల బస సదుపాయంకోసం తీసుకుంటున్న చొరవను సత్యనారాయణ రాజు అభినందించారు. ఇక్కడ కొత్తగా మరికొన్ని బస సదుపాయాల కోసం ప్రణాళిక రూపొందించినట్లు చైర్మెన్ వివరించారు. ఒక్కొక్క సూట్ గదికి రూ.15లక్షలు సింగిల్ గదికి రూ.8 లక్షలు విరాళంగా నిర్ధారించినట్లు తెలిపారు.

దాంతో సంతృప్తి చెందిన సత్యనారాయణ రాజు వెంటనే రూ.15లక్షలవిరాళాన్ని సూట్‌గదికి చెక్కును అందజేసారు. ఎవరైనా సరే విరాళాలు అందించిన వారికిగాని వారి కుటుంబసభ్యులకు ఏడాదిలో 90 రోజుల పాటు ఉచితంగా గదులు కేటాయించబడుతుందని చైర్మెన్ శ్రీనివాసులువివరించారు.

# సిఫార్సు లేఖలకూ గదుల కొరత!




## భక్తులకు భారమవుతున్న వసతి

**తిరుమల, నవంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఏడకొండలవాడా గోవిందా... గోవింద అంటూ తిరుమలకు చేరుకునే భక్తులకు వసతి పొందడం తలనొప్పి వ్యవహారంగా తయారైంది. రోజురోజుకూ కొండకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో కనీసం వసతి పొందడానికి ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలతోబాటు ఐఏఎస్, ఐపిఎస్,చివరకు టిటిడి అధికారులు,ఉద్యోగులు జారీచేసే సిఫార్సులేఖలను పట్టుకుని వచ్చే భక్తులకు తిరుమలలో నిరాశే ఎదురవుతోంది. ఈ సమస్య వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో మరీ అధికమవుతోంది. కొండపై అధికారులు ,వసతి కల్పన విభాగం అధికారులు కూడా పాలకమండలి సభ్యుల సిఫార్సులేఖలకు ఇస్తున్న ప్రాధాన్యత ఇతర ప్రజాప్రతినిధుల లేఖలకు ఇవ్వడంలేదనే అసహనం, అసంతృప్తి భక్తులు వ్యక్తం చేస్తున్నారు. టిటిడి అధికారులు, ఉద్యోగులు తమ బంధువులు ,సమీప బంధువులు, స్నేహితులు వచ్చినపుడు తమ నుంచి ఆశించే సాయంలో ఇచ్చిన సిఫార్సులేఖలు కూడా వసతి కల్పించలేని దౌర్భాగ్యంలో ఉందంటే కొందరి సిఫార్సుల భారం ఏ పాటిదో అర్థమవుతుందని టిటిడి ఉద్యోగుల ఆవేదన. ఓ వైపు ఉద్యోగులకు ప్రాధాన్యతనిస్తున్నామని ఏకంగా ఇఓ ఏవిధర్మారెడ్డిఎంబిసి ప్రాంతంలో ప్రత్యేకంగా ఉద్యోగుల సిఫార్సులేఖలపై గదులు కేటాయించే కౌంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. అయితే ఉద్యోగుల సిఫార్సులేఖలపై కనీసం గదులు కూడా ఇవ్వలేని పరిస్థితి టిటిడిలో తయారైందనే అసహనం, విమర్శలు లేకపోలేదు. భక్తులకు వసతి కల్పనలో చాలీచాలని గదులతో ,పదుల సంఖ్యలో వస్తున్న సిఫార్సులేఖలతో టిటిడి వసతి కల్పన విభాగం అధికారులకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది. ఉన్న తక్కువ గదుల్లో చాలావరకు పాలకమండలి పెద్దలు 30 మంది వరకు ఒక్కొక్కరు ఐదారు సిఫార్సులేఖలు తమ అనుచరులకు ఇచ్చేస్తుండటంతో ఏమి చేయాలనే అంతర్మథనం టిటిడి అధికారుల్లో వ్యక్తమవుతోంది. ఏడుకొండలపైకి వచ్చిన భక్తులు తమకు మంచి గది కేటాయిస్తే చాలని ఆశిస్తుంటారు.

తిరుమలలో మొత్తం 7వేలకు పైగా గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయిస్తున్నారు. అవసరాన్ని బట్టి, గదుల లభ్యత బట్టి కేటాయింపు జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల సిఫార్సులేఖలను వసతికల్పన విభాగం అధికారులు ఖాతరుచేయలేకపోతున్నారంటే ఒత్తిడి ఏమేరకు ఉందో అర్థమవుతుంది. ఉన్నగదుల్లో రోజువారీగా పాలకమండలి పెద్దల సిఫార్సులేఖలతో ఒత్తిడి ఎక్కువ ఉన్నట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు గదులు కేటాయింపు అంతంతమాత్రంగానే ఉంటుంది. ఇప్పుడు ఏకంగా రోజువారీగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య 90వేలమందికిపైగా లక్షమంది వరకు వుంది.

వారాంతంరోజుల్లో లక్షమందికిపైగానే భక్తులు వస్తున్నారు. తిరుమలలో ఉన్న గదులు 35వేలమంది భక్తులకు మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది.ఆపై తిరుమలకు భక్తుల సంఖ్య పెరిగితే తంటాలు తప్పడంలేదు. ఇటీవల జరిగిన డయల్ యువర్ ఇఓ కార్యక్రమంలోనూ పలువురు భక్తులు కొండకు వస్తే గదులు దొరకడం లేదని, ఆన్‌లైన్‌లో గదులబుకింగ్‌కు ఖాళీలు లేవని ఏకంగా ఇఓ దృష్టికి తీసుకువచ్చారు. ఇఓ ఏవి ధర్మారెడ్డి కూడా తిరుమలలో గదుల లభ్యత, కేటాయింపు వివరాలు వివరించారు. భక్తులు తిరుపతిలోనే బసచేయాలని, వసతి పొందాలని విజ్ఞప్తి చేశారు. వసతి కల్పన విభాగాన్ని కూడా తిరుపతికి మార్పు చేయాలనే ఆలోచన ఇప్పటికిప్పుడు కార్యాచరణ సాధ్యంకాదు.



ఆదివారం అనంతపురంలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## 2019 ఎన్నికల్లోనే ముగిసిన చంద్రబాబు కథ

### కర్నూల్ జిల్లాలో ఫ్రస్టేషన్‌తోనే బాబు వ్యాఖ్యలు

### హైకోర్టు కావాలని అడిగితే అసభ్యంగా మాట్లాడతారా ?

### ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబరు 19 ప్రభాతవార్త బ్యూరో :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు 2019 లోనే చివరి ఎన్నికలు అయిపోయాయని, అప్పుడే ఆయన కథసమాప్తమైందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, డ్రామాలు ఆడినా మరోసారి చంద్రబాబుకు అధికారం దక్కదని స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని 9వ డివిజన్‌లో కార్పొరేటర్ దేవితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని వివరిస్తూనే స్థానికంగా వున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినాయకత్వంలో మూడేళ్లుగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రజలు సంతోషంగావుంటే టిడిపి, ప్రతిపక్ష పార్టీల నాయకులు మాత్రమే ఏడుస్తున్నారన్నారు. కర్నూల్ పర్యటనలో చంద్రబాబు వాడిన భాష, చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే అనంత ఖండించారు. కర్నూల్‌లో హైకోర్టు కావాలని అక్కడి ప్రజలు నిరసన తెలిపితే సమాధానం చెప్పుకోలేని చంద్రబాబు ఫ్రస్టేషన్‌లో నేను రౌడీని, తరిమి కొడతా అంటూ దూషించడం తగదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో సిఎం జగన్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు, బిజెపితో పాటు వారికి మద్దతు తెలిపిన జనసేన పార్టీలవల్ల రాష్ట్ర ప్రజలకుఒరిగింది ఏమిలేద న్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను అప్పుడు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

2019లోనే చంద్రబాబుకు చివరి ఎన్నికలు అయిపోయాయని, 2024ఎన్నికల్లో చంద్రబాబుతో కలిసి వచ్చే పార్టీలకు చివరి ఎన్నికలు అవుతాయని జోస్యం చెప్పారు. ఓటమిని ముందే గ్రహించే అన్ని పార్టీలు ఒకటవుదామని చంద్రబాబు అంటున్నారన్నారు. ఏముసుగులో వచ్చినా, ఎంత మంది కలుసుకున్నా వచ్చేఎన్నికల్లో వైఎస్సార్సీ అఖండ విజయం ఖాయమని ఎమ్మెల్యే అనంత ధీమా వ్యక్తం చేశారు.

## జగన్ ప్రభుత్వం మహిళలకు అందించిన అస్త్రం దిశ యాప్

### 1.10 కోట్లు దాటిన దిశ యాప్ రిజిస్ట్రేషన్లు : విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం,నవంబరు 20, ప్రభాతవార్త:** దిశ యాప్ మహిళల రక్షణ కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన అస్త్రం, ఆధునిక సమాచార సాంకేతికతతో రూపొందించిన ఈ యాప్ మహిళల భద్రతకు పూర్తి భరోసా నిస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. రికార్డు స్థాయిలో ఈయాప్‌ను మహిళలు డౌన్లోడ్ చేసుకుంటుండడమే ఇందుకు నిదర్శమని అన్నారు. ఇప్పటి వరకూ 1.10 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మహిళలకు అండగా నిలిచే దిశ యాప్ వ్యవస్థపై జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయనిఅన్నారు. 23 వేలకుపైగా కాల్స్‌కు తక్షణం స్పందించడం జరిగిందని, 3560 ఘటనల్లో బాధితులకు పోలీసులు అండగా నిలిచారని, 2323 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకుసంబంధించిన తేదీలు ప్రకటించడంతో పలు అంశాలపై తన వాణిని వినిపించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎదురుచూస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు. మహిళల భద్రత, ఉద్యోగ, ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణం, రైలు, రోడ్డు, విమాన మార్గాలకు చెందిన మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, మత్స్యసంపద ఉత్పత్తులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన సమస్యలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదతర అంశాలపై పార్లమెంట్‌లో తమ వాణిని గట్టిగా వినిపిస్తామని అన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం తదితర సామాజిక మాధ్యమాల యాజమాన్యం సంస్థ మోటా ఇండియాకు హెడ్‌గా, వైస్ ప్రెసిడెంట్‌గా ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థి సంధ్య దేవనాథన్ నియమించబడడం ఎంతో గర్వించదగ్గ విషయమని, ఈమేరకు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి తెలిపారు.

## నేటి నుంచి సీమాంధ్ర మీదుగా తిరిగే మరో ఐదు రైళ్ల వేగం పెంపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 20 ప్రభాతవార్త:** సీమాంధ్ర జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళ వేగాన్ని నేటి నుంచి గరిష్ట వేగంతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణికుంట-గుత్తి-వాడి సెక్షన్లలో ఈనెల 21 సోమవారం నుండి గంటకు 130 కిలోమీటర్ల వేగంతో తిరిగే రైళ్ళ వివరాలు ఇలా ఉన్నాయి. 1.జైపూర్-యశ్వంత్‌పూర్-జైపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 82654/53 సువిధ వీక్లిఎక్స్‌ప్రెస్. 2. గోరఖ్‌పూర్-యశ్వంత్‌పూర్-గోరఖ్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22533/34 వీక్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్. 3. తిరుపతి-జమ్మూతావి-కడపల మధ్య తిరిగే నెంబర్ 22705/06 తిరుమల డైలీ ఎక్స్‌ప్రెస్. 4: కడప-విశాఖపట్నం-కడపల మధ్య తిరిగే నెంబర్ 17487/88 తిరుమల డైలీ ఎక్స్‌ప్రెస్. 5. తిరుపతి-నిజామాబాద్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 12793/94 రాయలసీమ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అత్యాధునిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలతో నడ పాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దీంతో ఈ రైళ్లకు సోమవారం నుంచి గరిష్టంగా గంటకు 130 కిలో మీటర్ల వేగంతో నడుపుతున్నామన్నారు.

## జగ్గయ్యపేట డ్రీమర్స్అసోసియేషన్‌కు 22 పతకాలు




**జగ్గయ్యపేట, నవంబరు 20 ప్రభాతవార్త:** నేపాల్‌లోని పోఖ్రాలోఎస్‌బికెఎఫ్7వ ఇంటర్నేషనల్ క్రీడా పోటీలలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్‌స్విమ్మర్స్ అసోసియేషన్ క్రీడాకారులు వయసుల వారీగా జరిగిన ఈత పోటీలలో 4రకాల కేటగిరులపోటీల్లో విజయదుందుభి మోగించారని డ్రీమర్స్ అసోసియేషన్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, టీమ్ మేనేజర్ అన్నంనేడి కల్యాణ్, అధ్యక్ష,కార్యదర్శులు మందడపు శ్రీనివాసరావు, కలాలి నరేష్‌లు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేపాల్‌లో నవంబరు 16నుండి 19వ తేదీ వరకు నిర్వహించిన పోటీలను ఇందు శ్రీ ఆర్గనేజేషన్ స్పాన్సర్‌షిప్‌తో, సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. ఈ పోటీలలో 9సంవత్సరాల నుండి 90సంవత్సరాల వయస్సు గల స్త్రీ, పురుషులకు ఫ్రీ-స్టైల్, బ్రెస్ట్-స్టైల్, బటర్-స్టైల్, బ్యాక్-స్ట్రోక్ మొత్తం 4ఈవెంట్స్‌లో వయసులవారీ కేటగిరుల్లో పోటీలు నిర్వహించారన్నారు. జగ్గయ్యపేట డ్రీమర్స్ అసోసియేషన్ నుండి 4గురు మహిళలు, 7గురు పురుషులు మొత్తం 11మంది పాల్గొని స్వర్ణం-19, రజితం-2, కాంశ్యం-1 మొత్తం 22పతకాలను సాధించారన్నారు. విజేతలు కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, సీనియర్ జర్నలిస్ట్, కో-ఆర్డినేటర్ యలదండి శ్రీనివాసరావు, మహిళా కోచ్ పొట్టాబత్తిన లక్ష్మి, పరిణం రమాదేవి, ఏనుగుల సీతారావమ్మ, రాయపూడి నిహారిక, తుమ్మడపు తిరుపతి రావు, యంద్రాతి రామారావు, చిట్టాల మోహనరావు(ఏసుపాదం), దువ్వల రామకేశవులు, ఎన్.శ్రీనివాస రావులు పలు పతకాలను సాధించారన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు కెసిపి సిమెంట్స్ ముక్త్యాల యూనిట్ యాజమాన్యం క్రీడాకారులకు పూర్తి ఖర్చులను ఏర్పాటు చేయగా, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రత్యేక చొరవచూపి పోటీలకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేసిందుకు వారికి క్రీడాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.

–గాంధీజీ

# రుణభారంతో దాయాది

దాయాదికి ఆర్థిక కష్టాలు ఒక్కసారిగా వచ్చిపడ్డాయి. ద్రవ్యోల్బణం పెరగడం, విదేశీ రుణాలు భారీ సంఖ్యలో పేరుకుపోవడం, చెల్లించలేనిస్థాయికి గత ప్రభుత్వం నుంచే కొనసాగడం వంటి అంశాలు పొరుగుదేశం పాకిస్థాన్‌ను పట్టి పీడిస్తున్నాయి. ఆదేశానికి ఉన్న ఇపుడు మొత్తం రుణం పాకిస్థానీ రూపాయల్లోచూస్తే 12 లక్షలకోట్లుగా ఉన్నాయి. అంటే ఆదేశ జిడిపిలో 23.7శాతంగా ఉన్నాయి.ఆర్థిక సంవత్సరం మొదటిత్రైమాసికంలోనే ఇలాఉంటే ఇక మొత్తం సంవత్సరం పొడవునా మరింతపెరిగే ప్రమాదం కూడా లేకపోలేదు.ఈ ఆర్థిక సంవత్సరంలో జులై, సెప్టెంబరు మూడు మాసాల్లోనే రుణాలు, ఇతర అప్పులు మొత్తం 62.46 లక్షలకోట్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం కంటే ఎక్కువగాఉంది. గత ఏడాది 50.49 లక్షలకోట్లుగా ఉంది. దేశీయంగా తీసుకున్న అప్పులు కూడా 24.7శాతంపెరిగాయి.అంటే 59.37 లక్షలకోట్లకు చేరుకున్నాయి. దీంతో మొత్తం అప్పులు దేశానికి జిడిపిలో 23శాతంగా ఉన్నాయి. అంటే 3.56 లక్షలకోట్లకు చేరాయి.విదేశీ అప్పులు వాటిపై రుణాలే ఎక్కువ పెరుగుతున్నట్లు తేలింది. అంతేకాకుండా డాలరుతో రూపాయి మారకం విలువల్లో పాకిస్థానీ రూపాయి భారీగా పతనం కావడంకూడా ఇందుకు కారణం అవుతున్నది.విదేశీ రుణాలన్నీ డాలర్ల ప్రామాణికంగానే కొనసాగుతాయి. దేశీయంగా నెలకొన్న పరిస్థితులతో ద్రవ్యోల్బణం పెరిగిందంటే ప్రజల్లో వినిమయశక్తి కూడా తగ్గుతుంది.ఇపుడు పాకిస్థానీ రుణం ఎక్కువపెరగడానికి ఐఎంఎఫ్‌వద్ద తీసుకున్నరుణం పేరుకుపోవడమేనని తెలుస్తోంది. ఐఎంఎఫ్ వద్ద రుణవిడత 120కోట్ల డాలర్లుగా ఉంది. అంతేకాకుండా ప్రస్తుతం పొరుగుదేశం ఆర్థికపరిస్థితి కూడా ఏమంత మెరుగుపడలేదు. దేశీయంగా ఎగుమతులు తగ్గిపోయాయి. దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇంధనభారం కూడా పెరుగుతున్నది. ఉత్పత్తిరంగంకూడా అంతంతమాత్రంగానే ఉంది. దీనికితోడు ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదుల చర్యలు వంటి వాటితో పాకిస్థాన్ అంతర్జాతీయంగా అప్రతిష్టపాలవుతోంది. సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితిలో కూడా తరచూ సరిహద్దు వివాదాలు, ఉగ్రవాదంపైనే భారత్ పాకిస్థాన్‌ల మధ్య పతాకస్థాయిలో వాదనలు జరుగుతున్న ఈ తరుణంలో ఆదేశంఇపుడు ఆర్థికవిచ్ఛితికి లోనవుతోంది. ప్రభుత్వానికి ఉన్న దేశీయరుణం 18.7శాతంపెరిగింది.31.40 లక్షలకోట్లకు చేరింది. ఈ మొత్తంలో విదేశీ రుణం17.99 లక్షలకోట్లుగా ఉంది.గత ఏడాదికంటే చూస్తే 30.2శాతం పెరిగింది. పాకిస్థాన్ భారతీయ స్టేట్‌బ్యాంకు విడుదల చేసిన గణాంకాలనుచూస్తే ఆదేశ ఆర్థికముఖచిత్రం ప్రపంచంలో చిన్నదేశానికి కూడా లేదనిపిస్తుంది. విదేశీరుణాల పరంగా చూస్తే గత ఏడాదితో పోలిస్తే 33.4శాతంపెరిగి 28.94 లక్షలకోట్లకు చేరినట్లు అధికారిక గణాంకాలే చెపుతున్నాయి. రుణపరపతిని క్లియర్ చేసుకోవాలంటే ఇపుడు పాకిస్థాన్‌కు సవాల్‌తో కూడుకున్నపనేననిచెప్పాలి.


ఆదేశానికి తొమ్మిదోవిడత జరిగే ఐఎంఎఫ్ సమీక్ష కూడా ఇపుడు కీలకం అవుతుంది. ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి ఇపుడు పాకిస్థాన్‌కు కీలకం అవుతుంది. అకాలవర్షాలు, భారీ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలకారణంగా పాకిస్థాన్ పరిస్థితిని పరిగణనలోనికి తీసుకుని కొంతమేర సడలింపులు ఇవ్వాలని ప్రధాని షాబాజ్ హుస్సేన్ ప్రభుత్వం ఐఎంఎఫ్‌కు లేఖలురాసింది. పన్నురాబడులు జిడిపి నిష్పత్తిలో కనీసం 11శాతంగా ఉండాలని ఐఎంఎఫ్ షరతులు విధించింది. అందుకు ఆదేశంకూడా తప్పక అంగీకరించాల్సినపరిస్థితులు ఏర్పడ్డాయి. ఇపుడు ఐఎంఎఫ్ నిర్వహించనున్న సమీక్షపైనే విదేశీ రుణదాతలు కూడా ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. దీనికితోడు దిగుమతులపై చెల్లింపులు జరిపేందుకు పాకిస్థాన్‌వద్ద వనరులు కూడా అడుగంటిపోయాయి. దీనితో దిగుమతులపై చెల్లింపుల భారం కూడా అనూహ్యరీతిన పెరిగింది. విదేశీ రుణాల చెల్లింపులు, కనీసం వడ్డీ అయినా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కానీ పాకిస్థాన్‌కు ఉన్న ఆర్థిక వనరులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బాండ్లరూపంలో పాకిస్థాన్ ట్రెజరీ జారీచేసిన సెక్యూరిటీలకు ఐదేళ్లకాలపరిమితి తీరిపోవడంతో ఇపుడు వాటికిసైతం చెల్లింపులు జరిపే పరిస్థితి ఎదురవుతోంది. ఐదేళ్లకాలానికి విడుదలచేసిన సుకుక్ బాండ్ల కాలపరిమితి ఈ ఏడాది డిసెంబరు ఐదో తేదీతో ముగుస్తున్నది. దేశ ఆర్థిక పరిస్థితిపై పాకిస్థాన్ స్టేట్‌బ్యాంక్ గవర్నర్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ విదేశీ కరెన్సీ రిజర్వులు తొమ్మిది వందలకోట్లు మాత్రమే ఉన్నాయి. ఈ మొత్తం విదేశీరుణాలను కొంతమొత్తం, దిగుమతుల చెల్లింపులకు సరిపోతాయని భరోసా ఇస్తున్నారు. అయితే పెరుగుతున్న రుణపరపతి పరిస్థితిపై మాత్రం ఆయన స్పష్టంచేయలేదు. పాకిస్థాన్‌కు విపత్తుల సమయంలో ప్రధానంగా సౌదీఅరేబియా ఆదుకుంటూ వస్తోంది. సౌదీ యువరాజు పర్యటించినప్పుడల్లా పాకిస్థాన్‌కు ఎంతోకొంత రుణసాయం చేస్తుంటారు. ఇప్పటికే 100 కోట్ల డాలర్లవరకూ సాయం అందించింది. ఇంధన సరఫరాకూడా అతితక్కువ ధరలకే అందిస్తుంది అయినా దేశీయంగా ఆర్థికపరిస్థితిని మెరుగుపరుచుకోలేని స్థితిలో షాబాజ్‌ప్రభుత్వంఉంది.వనరులను పెంచుకోవడం,ఉత్పత్తి, సేవలరంగాలు మరింతగా మెరుగుపడాలి. ఆతిథ్య రంగం పరంగా పాక్‌లో అసలు లేనేలేదని చెప్పాలి. అభివృద్ధి చెందిన దేశాల పర్యాటకులు పాక్‌కు రావాలంటేనే భయపడతారు. వీటికితోడు పర్యాటకశాఖపరంగా కూడా పాకిస్థాన్ చర్యలు చేపట్టిన దాఖలాలు కూడాలేవు. అన్నింటికంటే ముందు ఉగ్రవాదసంస్థల స్థావరాలను కదలించాలి. అలాగే రాజకీయ సుస్థిరత కూడా ఎంతో అవసరం అవుతుంది. ఇమ్రాన్‌ఖాన్‌ప్రభుత్వంనుంచి కూడా పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన దాఖలాలులేవు. ఈపరిస్థితి నుంచి బైటపడాలంటే ఉన్నతస్థాయి విదేశాంగవిధానం, ద్వైపాక్షిక వాణిజ్యం మెరుగుపడాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పకతప్పదు.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

ఒక వర్గాన్ని అసహ్యించుకుంటూ సోదరత్వాన్ని సాగించలేం.



అబ్రహాం లింకన్

## ప్రజావాక్కు



### ధరలను నియంత్రించాలి

ప్రభుత్వాలు పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం లేదు కదా బతుకులు మరింత భారమవుతున్నాయి. దేశం మొత్తం పెట్రోధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటి గురించి పట్టించుకొనే నాయకుడే కనిపించడం లేదు. మనం ఓట్లు వేసి గెలిపించుకున్న నాయకులు వేదికలెక్కిఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం పరిమితమవుతున్నారు. మనిషికి ఇప్పుడు కావల్సింది ప్రణాళికలు కాదు. నిత్యావసర ధరలు, పెట్రోధరలు సాధ్యమైనంతవరకు పెరగకుండాచూడటం. దాదాపు అన్నినిత్యావసరాల ధరలు విపరీతంగాపెరిగిపోతున్నాయి.మరోవైపు కూరగాయలు కొనే పరిస్థితిలేదు.దీనివల్ల సామాన్యుడికిరోజు గడవడం కష్టంగా మారుతోంది.సరుకులను అక్రమంగానిల్వచేస్తూ, కృత్రిమకొరత సృష్టిస్తున్న వ్యాపారుల అక్రమ విధానాలకు అడ్డుకట్ట వేయాలి.

–కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రజలే గుణపాఠం చెప్పాలి

ఇటీవలి మునుగోడు ఉప ఎన్నిక పరాకాష్ఠకు చేరినా ఎన్నికల ప్రహసనానికి అద్దం పట్టింది. దేశంలో ఇప్పటివరకు జరిగిన అత్యంత ఖరీదైన ఉపఎన్నికగా రికార్డు పుటలోకి ఎక్కి బోలెడు అప్రతిష్ట మూట కట్టుకుంది. ఈ ఎన్నికలలో ధనం, మద్యం, ఓటర్లకు ప్రలోభాలు ఏరులైపారగా,పార్టీఫిరాయింపులు రికార్డు స్థాయిలో జరిగాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంస్కరణలకు ఎన్నికల సంఘం, కేంద్రప్రభుత్వం తక్షణం నడుం బిగించాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తికిపట్టంకట్టేలా ఎన్నికల ప్రక్రియను సంస్కరించేందుకు వివిధ సంస్థలు, చేసిన మేలిమి సూచనలను తక్షణం బయటకు తీసి అమలు చేయాలి.వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా పార్టీలకుసీట్లు కేటాయించే దామాషా ప్రాతినిధ్య వ్యవస్థను అందిపుచ్చుకోవాలి. టివి, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకునే వీలు కల్పించాలి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### తనిఖీలు, పర్యవేక్షణ పూజ్యం!

రాష్ట్రంలో పెద్దపెద్ద రసాయన కర్మాగారాల నుంచి బాణాసంచా వంటికుటీర పరిశ్రమలవరకు తరచూప్రమాదాలు జరగడం,ఎంతోమంది కార్మికులు, సిబ్బంది ప్రాణాలు పోగొట్టుకోవడం నిత్యం జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి పర్యవేక్షణ, తనిఖీలు జరగకపోవడం ఈ ప్రమాదాలకు మూలకారణంగా భావించాలి. ప్రభుత్వం వెంటనే తగినంతమంది సిబ్బందిని నియమించిపరిశ్రమల్లో అన్నిభద్రతా చర్యలు తీసుకునేలా చూడాలి.ప్రాణాలుకోల్పోయిన కుటుంబాల పరిస్థితి దయనీయం.

–జి.రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణజిల్లా

### పెట్టుబడులు ఎందుకు రావడం లేదు?

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మనమే నంబర్ వన్ అని ముఖ్యమంత్రి అంటున్నారు. అయితే మన రాష్ట్రంలోకి వస్తున్న పెట్టుబడులు క్రమంగా తగ్గుతున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.అలాగే దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల అమ్మకాలు గణనీయంగా పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి.రాయలసీమలోని కర్నూలు,అనంతపురం జిల్లాల్లో గాలిమరల ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన పెట్టుబడిదారులు ఇక్కడ పెట్టుబడులకు అనువైన వాతావరణం లేదని గుజరాత్‌కు తరలిపోయారు. వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం ఖర్చుపెట్టి ప్రారంభించిన అమూల్ పాల సేకరణ కేంద్రాలకు కూడా గ్రహణం పట్టింది. ఈ పరిణామాలపై పాలకులు ఓసారి సమీక్షించుకోవాలి.

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### భూబకాసురులు

రాష్ట్రంలో భూకబ్జాలపర్వం నిరాటంకంగా సాగిపోతుంది. ఆర్థిక సంస్కరణల పిమ్మట పరిశ్రమల పేరుతో ఆశ్రితులకు వందల ఎకరాల భూముల కేటాయింపులతో మొదలైన అక్రమాలు అంతంతై వటుడింతై అన్నట్లు ప్రభుత్వం నియంత్రించే స్థాయి దాటిపోతుంది. కారణం కొందరు రాజకీయనేతలు, అధికారులు భాగస్వాములుగనుక,తెలంగాణ సమైక్యాంధ్ర ఉద్యమాల అల్లర్లతో పరిపాలన కొంతబలహీన పడటం ఆహాదావుడిలో సందట్లో సడేమియా అన్న చందాన కొందరు బడా రాజకీయ నాయకులు భూకబ్జాలు చేసి క్రమంగా క్రమబద్ధీకరణ చేయించు కున్నారు. ఇక అప్పటినుండి స్వామికార్యం స్వకార్యం అన్నట్లు రాజకీయ, అధికారపెద్దల భూకబ్జాలు,అవినీతి పెరిగిపోతున్నాయి. 2014లో ఏర్పడిన టిడిపిప్రభుత్వం కూడా కొత్త రాజధాని, పోలవరం వంటి ప్రధాన సమస్యలు, సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది.

–తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### బాలల్లో పెరుగుతున్న ఊబకాయం

ఒకటో తరగతి నుంచే ర్యాంకులేలక్ష్యంగా నేడు కార్పొరేట్ చదువులు సాగుతున్నాయి. చదువుల ఒత్తిడికి గురై ఆటపాట లేని చిన్నారులు ఊబకాయంసమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ, నగరాల్లోని చిన్నారులు ఊబకాయంతో ఎక్కువ అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఎంతసేపూ స్కూలు, ట్యూషన్,హోంవర్క్, అనికూర్చునే ఉండడం,నిల్వఉన్న ఆహారపదార్థాలు,జంక్‌ఫుడ్ తినడానికి అలవాటు పడడం ఊబకాయ సమస్యకు ప్రధాన కారణం. చిన్నారుల్లో ఊబకాయం భవిష్యత్తులో పెద్దప్రభావం చూపుతుంది.

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతిని నిర్మూలించలేమా?

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి కేసులను సత్వర విచారణ జరిపి కఠిన శిక్షలు అమలుచేయాలి. ప్రభుత్వఉద్యోగైనా, ప్రజాప్రతినిధిఅయినా అవినీతికి పాల్పడితే వారిని కఠిన చట్టాలతో శిక్షించేలా సవరణలు రావాలి. ఈ అవినీతి అనే మదుపుటేనుగును కట్టడిచేసే అంకుశం లాంటి కఠిన చట్టాలు రావాలి. ఆ కఠిన చట్టాల అమలు తీరును బట్టి అవినీతి నిర్మూలించబడుతుంది.రాజకీయ అవినీతి నిర్మూలిస్తే అన్ని వ్యవస్థలు వాటి అంతట అవే సర్దుకుంటాయి. ఆ సేతు హిమాచలం భారతజాతి ఒక్కటై చైతన్యవంతమై నేనుసైతం తగ్గేదే లేదు అంటూపోరాడితే రాజకీయ విలువలు, అవినీతిరహిత సమాజాన్ని స్థాపించుకోగలం. గమ్యాన్ని ముద్దాడేవరకు అవిశ్రాంత పోరాటం నేటి భారత జాతికి అత్యంత అవశ్యకంగా భావించాలి.**



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్యం పేరుతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని యజమానినే అవినీతితో దోచుకుతినగల సేవకుడు గల రాజకీయ సంస్కృతి మనదేశంలో బలపడింది. నాయకుడంటే ఒకప్పుడు మాటలపై నిలబడేవాడు. ఇప్పుడు నోట్ల కట్టలతో ఓట్లనుకొనేవాడు. నారు పోయకుండా నీరు పెట్టకుండా పెరిగేవి రెండే రెండు. ఒకటి పొలంలో 'కలుపు'. రెండవది మనదేశంలో 'అవినీతి'. కలుపు వల్ల పొలం నాశనం అవుతుంది. అవినీతి వల్ల మనదేశం సర్వనాశనం అవుతుంది. నేడు అవినీతి ఇందుగలదందు లేదనే సందేహం లేదు. ఎందెందు వెతికినా అందందు సర్వ వ్యవస్థల్లో వికృత రూపంలో వ్యవస్థీకృతమై ఉంది. ఇంకా చెప్పాలంటే అవినీతి వటవృక్షానికి తల్లివేరు 'రాజకీయ అవినీతి' అని ఎన్నో అధ్యయనాలు, నివేదికలు స్పష్టం చేశాయి. అవినీతికి, రాజకీయాలకు అవినాభావ సంబంధాలు ఉన్నాయి. అవినీతి మూలంగా అక్రమ పద్ధతుల్లో సంపాదించిన ధనమంతా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండడంవల్ల దేశంలో ఆర్థిక అసమానతలు పెచ్చరిల్లుతున్నాయి. భారతీయ వ్యవస్థలను ఈ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతితో భ్రష్టుపట్టిస్తున్నారు.మొన్న ఈ మధ్య సుప్రీంకోర్టు న్యాయాధీశులే ఎల్గార్ పరిషత్ గౌతమ్ నవలఖా సామాజిక కార్యకర్త కేసులో ఆందోళన వ్యక్తపరిచారు. ఎంతో అవినీతికి పాల్పడినా ధనబలంతో కొందరు సునాయాసంగా కేసుల నుండి తప్పించుకుంటున్నారన్నారు. ఆ అవినీతిపరులే దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారనే స్వయం ప్రతిపత్తి కలిగిన అత్యున్నత న్యాయాధీశులే ఆవేదన వ్యక్తపరచడాన్ని బట్టి చూస్తుంటే పంచాయతీ నుండి పార్లమెంటు దాకా అవినీతి రూపంలో దోచుకున్నోళ్లకు దోచుకున్నంతగా మారింది అనిపిస్తుంది. చిన్నా చితక అవినీతి (మైనర్ కరప్షన్) జనజీవనంలో వివిధ కార్యాలయాల కలాపాల నుండి మొదలై భారీ అవినీతి మేజర్ కరప్షన్ రాజకీయ కుంభకోణాల వరకు చూస్తున్నాం. వింటున్నాం. ఈ అవినీతిపరులందరూ ఉద్యోగులైనా, రాజకీయ నాయకులైనా కొన్నాళ్లే వారికి గ్రహణం పట్టినట్లు ఉంటారు. ఆ తర్వాత వారే అత్యున్నత స్థాయిలో, స్థానాల్లో ఉంటున్నారు. ఇలా వ్యవస్థలలో అవినీతి సర్వసాధారణ మనేలా ప్రజల్ని మానసికంగా తయారు చేశారు. ఇది నేరమనేది మరిచిపోయారు.అంతేకాదు అవినీతి అనే దానిని ప్రభుత్వపన్నులతోపాటు ఇదొక అదనపు (అడిషనల్ టాక్స్)పన్నుగా మార్చేశారు. ఈ పరిస్థితి మూలంగా అన్నివర్గాలు, అత్యున్నత వ్యవస్థలు చేతులెత్తేశాయి. అంటే ఆర్థిక, అధికార, అంగబలం ఉన్నవారే చేతులెత్తితే దీన్ని వ్యతిరేకించిన వారిని నామరూపాలు లేకుండా చేస్తున్నారు. అందుకే ఈస్థితి దాపురించింది. దీన్ని అరికట్టడానికి స్వాతంత్ర్య పోరాటం లాంటి మరో సాంఘిక ఉద్యమం రావాలి. మనదేశంలో ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టైన ఎన్నికల ప్రక్రియలో ఆర్థిక, అంగ బలం గలవారిని, సంపన్నులను, నేరచరిత్ర కలిగిన వారిని గెలుపు గుర్రాల పేరుతో రాజకీయపక్షాలన్నీ ఏరికోరి అభ్యర్థిగా నిలుపుతున్నారు. ఆనాడు ఓటుకు ఒక రూపాయి చొప్పున పంచిన రోజుల నుంచి నేడు ఓటుకు ఐదు వందల రూపాయల వరకు పంచడం చూస్తున్నాం. అంతేకాదు అవినీతితో సంపాదించిన డబ్బును వెదజల్లుతూ ప్రజలను ప్రలోభాల మత్తులో నిండా ముంచుతున్నారు. నేడది ఎక్కడికి దారి తీసింది అంటే డబ్బు ఇవ్వకుంటే ఓటు వేసేదే లేదు అనే స్థాయికి దిగజార్చినారు.



ఇదంతా అవినీతి సొమ్ము కాదాన. ఎన్నికలవేళ కోట్లకు కోట్లు వెదజల్లడం ఆ తర్వాత అంతకు రెట్టింపుగా రాబట్టుకోవడానికి విపరీతమైన అవినీతికి పాల్పడుతుంది నిజం కాదా! ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులపై అనేక ఆశలు పెట్టుకుంటారు. వారి జీవితాలను ఆర్థిక, సామాజిక స్థితిగతులను మార్చి వారికి మంచి భవిష్యత్తును ఇచ్చే చట్టాలతో పాలన అందించాలి. కానీ అది నెరవేరకపోగా సంతలో సరుకుల్లా అమ్ముడుపోతున్నారు.కొనబడుతున్నారు. ప్రజాతీర్పుకు, ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వకుండా అధికారం, పదవి వ్యామోహంలో నైతిక విలువలకు తిలోదాకాలిస్తున్న తీరులో అన్ని రాజకీయ పార్టీలు 'ఎర్ర గురివింద నీతినే' అవలంబిస్తున్నాయి. జనాల ఓట్లతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులను కొంటున్నారు. సామాన్యులు ఎన్నికల్లో నిలబడలేని పరిస్థితిని చూస్తున్నాం. ఇలా భారీ ఖరీదైనవిగా మారిన రాజకీయాల నుండి అవినీతిని ప్రక్షాళన చేయాలి. ఇకనైనా ఈ అవినీతి చీడపీడను కట్టడి చేయకపోతే భవిష్యత్ భారతం ఏమైపోవాలి. ప్రజలను ఇలా తయారు చేసింది, ముమ్మాటికి రాజకీయ నాయకులే. అవినీతికి, రాజకీయాలకు ఉన్న అవినాభావ సంబంధాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి అవినీతికి వ్యతిరేకంగా నిలబడి స్వీయ ప్రయోజనాలు ఆశించని నైతిక విలువలకు కట్టుబడ్డ వారిని పార్టీలు అభ్యర్థులుగా నిలపాలి. అలాంటి వారిని ప్రజలు ప్రలోభాలకు లోబడకుండా ఎన్నుకోవాలి. నేడు రాజకీయాలకు దూరంగా ఉంటున్న మేధావులు,బుద్ధిజీవులు,యువకులు విశాల భారతజాతి భవితవ్య ఆకాంక్షల కోసం రాజకీయాల్లోకి రావాలి. రాజకీయ పక్షాలను నడపాలి. బతకడానికో, అవినీతితో ధనం సంపాదించడానికో రాజకీయాల్లోకి రావొద్దు. పార్టీలను పెట్టవద్దు. ప్రజల బతుకులను మార్చడానికి రాజకీయాల్లోకి రావాలి. పార్టీలు పెట్టాలి. ఎందుకంటే రాజకీయంగానీ పార్టీగానీ, ఉద్యోగమో, వ్యాపార సంస్థో కాదు. దానిని ఒక సామాజిక బాధ్యతతో చేసే సేవగానే, సంస్థగానే నిర్వహించాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవలసిన పత్రికాస్వేచ్ఛ సైతం అధికార పక్షాల కబంధహస్తాల్లో బంధించబడుతుంది. ప్రజల సమస్యలను, అసమ్మతులను నిర్భయంగా తెలియచేసే స్వేచ్ఛ కూడా అధికార పక్షాన చేరిపోతుంది. అంతేకాదు స్వయం ప్రతిపత్తి గల రాజ్యాంగ బద్ధ సంస్థలను, వ్యవస్థలను, దర్యాప్తు సంస్థలను అధికార రాజకీయాలకు ఊడిగం చేయించుకుంటున్నారు. ఇలాంటివేళ 75 ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్న స్ఫూర్తితో అవినీతి, రాజకీయ కల్మషంతో కొట్టుమిట్టాడుతున్న మన దేశంలో వెంటనే సమగ్రమైన సంస్కరణలతో కఠిన చట్టాలతో అవినీతి నిర్మూలించబడాలి. నాటి స్వాతంత్ర్య పోరాటంలోని జాతి నిర్మాతల స్వప్నాలు నెరవేరేలా అవినీతిరహిత, నైతిక విలువలతో కూడిన రాజకీయ నాయకుల కోసం పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. అవినీతి మరకలేని వారిని అభ్యర్థిగా నిలిపి ధనాన్ని పంచకుండా ఉమ్మడి నిర్ణయాలతో ప్రజల వద్దకువెళ్లి ఓట్లు అడగాలి. అవినీతిరహిత విధానాలతో పంచాయతీ నుండి పార్లమెంటు వరకు బంట్రోతు నుంచి అత్యున్నత అధికారి వరకు పారదర్శకంగా పాలన అందించేలా చూసే బాధ్యతపాలకులపై ఎంతోఉంది. అదే వేళప్రజలు చైతన్యవంతులై అవినీతి లేకుండా మరో ప్రజాఉద్యమాన్ని నెలకొల్పి అన్నివ్యవస్థలను, వర్గాలను,పాలకులను సక్రమంగా నడుచుకునేలా చూడాల్సిన బాధ్యత ఉంది.నేతల అవినీతికి అడ్డుకట్ట వేయలేమా! రాజకీయ నాయకులు కూడబలుక్కొని అవినీతితో దేశ సంపదను వంతులవారీగా దోచుకుతింటున్న తీరుమారాలి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి కేసులను సత్వర విచారణ జరిపి కఠిన శిక్షలు అమలుచేయాలి. ప్రభుత్వఉద్యోగైనా, ప్రజాప్రతినిధిఅయినా అవినీతికి పాల్పడితే వారిని కఠిన చట్టాలతో శిక్షించేలా సవరణలు రావాలి. ఈ అవినీతి అనే మదుపుటేనుగును కట్టడిచేసే అంకుశం లాంటి కఠిన చట్టాలు రావాలి. ఆ కఠిన చట్టాల అమలు తీరును బట్టి అవినీతి నిర్మూలించబడుతుంది.రాజకీయ అవినీతి నిర్మూలిస్తే అన్ని వ్యవస్థలు వాటి అంతట అవే సర్దుకుంటాయి. ఆ సేతు హిమాచలం భారతజాతి ఒక్కటై చైతన్యవంతమై నేనుసైతం తగ్గేదే లేదు అంటూపోరాడితే రాజకీయ విలువలు, అవినీతిరహిత సమాజాన్ని స్థాపించుకోగలం.గమ్యాన్ని ముద్దాడేవరకు అవిశ్రాంత పోరాటం నేటి భారత జాతికి అత్యంత అవశ్యకంగా భావించాలి. ●

# యేళ్లు గడుస్తున్నా మారని రోడ్ల దుస్థితి

పిన్నింటి బాలాజీరావు

రాష్ట్రవ్యాప్తంగా రహదారులు దెబ్బతిన్నాయి. ఎటు చూసినా రాళ్లు తేలిన దారులు. నోళ్లు తెరిచిన గుంతలే దర్శనమిస్తున్నాయి. ఈ రోడ్ల వల్ల వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. వీలున్న చోటల్లా ప్రజల దగ్గర నుంచి సొమ్ములు లాగుతున్న ప్రభుత్వం వారికి కనీసం సరైన రోడ్లు కూడా వేయలేకపోతోంది. పల్లెలు, పట్టణాలే అనుకుంటే నగర రహదారులూ వాటికి తీసిపోని స్థాయిలో దెబ్బతిన్నాయి. రద్దీ ట్రాఫిక్ నుంచి తొందరగా బయటపడి ఇల్లు చేరదామని బండి వేగం పెంచేలోపే వాహనదారులు గుంతల్లో పడిపోతున్నారు. ప్రజాప్రతినిధులు నివసించే ప్రాంతాల్లోని రహదారులపై చూపే శ్రద్ధలో పదోవంతు కూడా గుంతల రోడ్ల మరమ్మతులపై పెట్టడం లేదని పలు చోట్ల స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్ల దుస్థితి చూడలేక కొన్ని చోట్ల స్థానికులే భవన నిర్మాణ వ్యర్థాలను తెచ్చి గుంతలు పూడుస్తుండడం పరిస్థితి తీవ్రతను చెబుతోంది. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో చాలాచోట్ల రహదారుల మరమ్మతులకు టెండర్లు వేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. పల్లె, పట్టణమే కాదు నగరాల్లోనూ రహదారులు గుంతల మయమయ్యాయి. తారు, సిమెంటు పోయి వాహనదారులు ఒళ్లు హూనం చేస్తున్నాయి. తీరూతెన్నూ లేని రోడ్ల మీద ప్రయాణంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. పెరిగిన పెట్రో ధరలకు ఈ ఖర్చూ కలిసి చేతి చమురు వదులుతోందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కాలనీల్లోని అంతర్గత రోడ్లు, నగరాల్లో విలీనమైన గ్రామాలకు వెళ్లే రోడ్లే కాదు. అక్కడక్కడా ప్రధాన రహదారులూ అధ్వానంగా మారాయి. సంవత్సరాలు గడుస్తున్నా యంత్రాంగం వాటిని బాగు చేయకపోవడం ప్రజలకు నిత్యం నరకం చూపిస్తోంది. రోడ్లు వేయండని జనం నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యేలు, కార్పొరేట్లకు వినతులు ఇస్తున్నారు. దీంతో అధికారులు కొన్ని చోట్ల నామమాత్రంగా హోల్స్ పూడ్చి చేతులు దులుపుకుంటున్నారు. కంకర, డాంబార్ పోసి వదిలేస్తున్నారు.



కొన్ని గంటల్లోనే మళ్లీ అక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన ఆర్‌అండ్‌బి రోడ్లపై ఎవరి ఇష్టానుసారంగా వారు నడిరోడ్డుపై గుంతలు తీయడం వల్ల వాహనదారులు పడే ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. రోడ్లపై భారీస్థాయిలో గుంతలు తీయడంవల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతుండగా లక్షల రూపాయలు వెచ్చించిన కార్లన్నీ దెబ్బతిని రిపేరు షాపుల పాలవుతున్నాయి. ఆర్ అండ్‌బి రోడ్లను ఒకపక్క వ్యవసాయ దారులు, మరోపక్క మిషన్ భగీరథ వాళ్లు, ఇంకొక పక్క ప్రాజెక్టుల వాళ్లు నడిరోడ్డుపై గుంతలు తీయడం వాటిని సరిగ్గా పూడ్చకపోవడం వల్ల ఆర్టీసీ డ్రైవర్లు, కార్ల యజమానులు, ద్విచక్ర వాహనదారులు పడే అవస్థలు అంతాఇంతా కాకుండా పోయాయి. ఈ పరిస్థితులను నాయకులు, అధికారులు గమనిస్తున్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టలేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ముఖ్యంగా ఏదైనా ప్రమాదం సంభవించినా, ఎరవైనా గుండెపోటుకు గురైనా, పురిటినొప్పులతో బాధపడుతున్నా గర్భిణీలను ఆస్పత్రికి తరలించాలన్న ఈ రోడ్ల వల్ల సకాలానికి చేరుకోలేక మార్గమధ్యలో ఏమవుతుందోనని ఒకపక్క వాహనాల వారు, మరోపక్క వారి కుటుంబ సభ్యులు పడే ఆందోళనలు అంతా ఇంతాకాదు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గుంతలమయమైన రోడ్లపై చర్యలు తీసుకో వాలి. రోడ్లపై గుంతలు తీసేవారిపై చర్యలు తీసుకోవాలి. ఎవరైతే గుంతలు తీస్తారో పూడ్చేబాధ్యత కూడా వారిదే అనేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఏదో నామమాత్రంగా గుంతలను పూడ్చడం వల్ల ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఎవరు గుంతలు తీసినా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఈ ఆలోచన మారాలి. రోడ్లపై గుంతలు తీసేవారే పూడ్చే బాధ్యతను చేపట్టాలి. ప్రైవేటు సంస్థలు అయినా, ప్రభుత్వ సంస్థలు అయినా, వ్యక్తిగత అవసరాల కోసం గుంతలను తీసేవారు ఎవరైనా పూడ్చే బాధ్యతను చేపట్టాలి. అప్పుడే రోడ్లు సక్రమంగా ఉంటాయి. ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ●

# ద్రవ్యోల్బణంతో ఆర్థిక మందగమనం

బి.లలితానంద ప్రసాద్

తాజా ప్రపంచ ఆర్థిక గణాంకాలు రాబోవు కాలపు కష్టాలకు, పెరిగిన ద్రవ్యోల్బణంతో అధిక వడ్డీల కారణంగా, సూచికలుగా ఉన్నాయి. అన్ని దేశాల్లో తక్షణమే తగు చర్యల అవశ్యకతను హెచ్చరిస్తున్నాయి. అమెరికా వృద్ధి మందగించింది. వినిమయ డిమాండ్ కొరవడింది.యూరోప్‌లో ఆర్థికసంక్షోభం రష్యాలో ఆర్థిక సంఘర్షణతో అవధులు మీరుతున్నది. చైనా కూడా అన్ని వైపుల నుండి ఎదురుగాలులు ఎదుర్కొంటుంది. పరస్పర అనుసంధానం కారణంగా వీటన్నింటి పరిణామాలు అన్నిదేశాలపై ఏదో రూపంలో ప్రతిఫలిస్తున్నాయి. అమెరికా,యూరోప్ వాణిజ్య కార్యకలాపాలు అక్టోబర్‌లో పతనం దిశగా పయనిస్తున్నట్లు సరికొత్త సర్వేలు తెలుపుతున్నాయి. అంతర్జాతీయంగా అత్యంత శక్తిమంతంగా ఆర్థిక చక్రాన్ని నడిపి సేవారంగం అమెరికాలో పరిణామాల కారణంగా కుదేలయింది. ఎస్అండ్‌పి ప్రపంచ సర్వేల ప్రకారం యూరోప్‌లోని జర్మన్ కర్మాగారాలు ఉత్పత్తిని గణనీయంగా కొవిడ్ కాలంనుంచి తగ్గించి వేశాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపై అమెరికా ఆంక్షలతో అక్కడ నుండి ఇంధన సప్లయ్‌పై ప్రభావం అమితంగా పడింది. అన్నింటా ద్వంద్వ విధానాలు, ద్వంద్వ మారకపు కరెన్సీలు, ద్వంద్వ ప్రమాణాలు ప్రబలంగా సర్వసాధారణమవుతున్నాయి. చైనా ఆర్థికం గత సెప్టెంబర్ ఆఖరుకు ముగిసిన మూడు నెలల కాలంలో ఆంక్షల తగ్గింపు వలన ఉత్పత్తులు పెంచుకోగలిగింది. ప్రపంచ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా ఎగుమతులవృద్ధి మందగించింది. అదే సమయంలో దేశీయ వినిమయం కూడా తగ్గుముఖం పట్టింది. రియల్ ఎస్టేట్ మార్కెట్ నేలచూపులు చూస్తోంది.ఈ పరిణామాల్ని అమెరికన్ ఆర్థికవేత్త ర్యాన్‌వాంగ్ అంతర్జాతీయ అభివృద్ధికి ఇవి సవాలుగా అభివర్ణించారు.ఎస్ అండ్ పీ గ్లోబల్ ప్రకారం అమెరికా సమ్మిళిత ఉత్పత్తి సూచిక (సేవారంగం, తయారీ రంగం కలిపి) అక్టోబర్‌లో 47.3కు తగ్గింది. సెప్టెంబర్‌లోని 49.5 నుండి ఇది 2009 తర్వాత రెండో అతిపెద్ద తరుగుదల. 2020 కొవిడ్ ప్రారంభంలో సూచిక50కి కుదించుకుపోతే ఆర్థిక పతనంగా పరిగణిస్తారు.అమెరికా సంస్థలు దీనికి కారణం రోజురోజుకీ డాలర్ బలపడటం, మరోపక్క అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ఆయా దేశాల ఆర్థిక పరిస్థితులు లాంటివి విదేశీ డిమాండ్ కొరతకు ఎగుమతుల క్షీణతకు కారణంగా భావిస్తున్నాయి.అమెరికా ఆర్థిక మంద



గమనం అక్టోబర్‌లో మరింతగా పెరగడంతో నిరాశాజనక పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు క్రిస్ విలియంసన్. ముఖ్యంగా వాణిజ్య ఆర్థికవేత్త ఎస్అండ్‌పి గ్లోబల్లో అమెరికా,యూరోప్ సర్వేల ప్రకారం అక్కడ ద్రవ్యోల్బణం ఒత్తిడి తీవ్రంగా ఉన్నాయి. అమెరికా సంస్థలన్నీ అక్టోబర్‌లో పెరిగి ముడిసరుకుల ధరలన్నీ భరించక తప్ప లేదు. వీటికి అదనంగా వడ్డీరేట్ల పెరుగుదల, సరఫరాల కొరతలు, వేతనాలఒత్తిళ్లతో అక్కడి సంస్థలన్నీ సతమతమవుతున్నాయి. తీవ్ర ద్రవ్యోల్బణం ఒకపక్క బలహీన వృద్ధిరేటు,మరొక పక్క ఏక సమయంలో దాడితో ప్రపంచంలో ఆయాదేశాల విధానకర్తలు అత్యంత కఠినసవాళ్లను ఎదుర్కొంటూ ఉన్నారు. ఇదే సమయంలో పలు కేంద్ర బ్యాంకులు ద్రవ్యోల్బణం తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా వడ్డీరేట్లు పెంచుకుంటూపోతున్నారు. వృద్ధి విషయంలో రాజీలకు సిద్ధపడి, యూరోప్ సెంట్రల్ బ్యాంక్ కీలక వడ్డీ రేట్లను 0.75 శాతం నుండి 1.5 శాతంకు పెంచింది. గత నెల చివరి నుండి అదేబాటలో ఫెడరల్ రిజర్వు కూడా పయనిస్తుంది. ఎప్పటి నుంచో దీని ప్రభావానికి ఏదో రూపంలో ఏదేశం అతీతంకాదు. ఇప్పుడు రేషన్ లేకుండానే ధరల పెరుగుదలతో సీజనల్ డిమాండ్ పెరగడంతో అక్కడ ఆర్థికవ్యవస్థ మరింత బలహీనం కానుంది. అక్కడి సరికొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ గడ్డు పరిస్థితులు ఎలా ఎదుర్కోగలదో రాగలకాలం తెల్పుతుంది. దీనిపై ఆ దేశంతోపాటు ప్రపంచమంతా కూడా ఆతురతతో ఎదురుచూస్తుంది. ఎస్అండ్‌పి గ్లోబల్‌కు చెందిన పర్చేజ్ మేనేజర్ సూచిక ప్రకారం యూరో జోన్కు సంబంధించి తయారీ, సేవా రెండు రంగాల్లో ఉత్పాదన అక్టోబర్‌లో 47.1గా, సెప్టెంబర్‌లో 48.1 నుండి తగ్గినట్లు వరుసగా నాలుగో నెలలో మందగించడం సూచిస్తుంది. మొత్తం యూరోప్ అంతా తయారీ రంగంలో ఈ ప్రభావం అధికంగా ఉంది. ఇది మరీ అత్యధికంగా ఇంధన ఆధార కెమికల్స్, ప్లాస్టిక్స్ తయారీల్లో మరింతగా ఉంది. ఈపరిణామాలతో అవి అనేకం కుదేలయినాయి. జర్మనీలో అత్యధికంగా ఈ పతనం కనిపిస్తుంది. అందునా మే 2020 తర్వాత. దీని సంయుక్త పిఎంఐ (పర్చేస్ మేనేజర్స్ ఇండెక్స్)ఎన్నడూ లేనంత కిందకుదిగజారింది. అప్పుడు అక్కడ అధికభాగంలో లాక్‌డౌన్‌లో ఉన్నాయి. తగినటువంటి సత్వర దిద్దుబాటు చర్యలతో ద్రవ్యోల్బణ ప్రేరకాలు సడలించి ప్రపంచ ఆర్థిక పతనం తగ్గి స్థిరపడే దిశగా అడుగులు వేయగల సూచనలు ఉన్నాయంటున్నారు నిపుణులు. మెటల్స్, మరికొన్ని కమోడిటీస్ ఈ సంవత్సరం గరిష్ట ధరల నుండి గణనీయంగా తగ్గాయి.అలాగే రవాణా వ్యయం, నౌకా రేవుల్లో అడ్డంకులు చాలా వరకు తొలగడం లాంటివి శుభసూచికం.ఇలాంటి సానుకూల పరిణామాలతో తమఅవసరాలు తీరుతాయని, నిరంతర కష్టాల నుండి గట్టెక్కాలని ప్రపంచ మానవాళి అంతా ఎదురుచూస్తున్నది. ●

## స్వతంత్రులుగా నామినేషన్ వేసిన ఏడుగురు బిజెపి నాయకుల సస్పెన్షన్

**అహ్మదాబాద్, నవంబరు 20:** గుజరాత్‌లో అధికార బిజెపి ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు సహా ఏడుగురు పార్టీ నాయకులను ఆదివారం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో వారికి పార్టీ టిక్కెట్లు నిరాకరించడంతో వారంతా స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో పార్టీ ఈ మేరకు చర్యలు తీసుకుంది. సదరు ఏడుగురు అభ్యర్థులు ఆయా సీట్లలో పోటీకి బరిలో ఉన్నారని, వారు పోటీకి దిగిన అసెంబ్లీ నియోజకవర్గాలకు డిసెంబరు 1న జరిగే మొదటి విడతలో పోలింగ్ జరగనున్నది.

## వచ్చే నెల 5న ప్రధాని మోడీ బెంగాల్ సిఎం మమతతో భేటీ

**కోల్‌కతా, నవంబరు 20:** న్యూఢిల్లీలో వచ్చే నెల 5న జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కలుసుకొనే అవకాశం ఉందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని మోడీతో జరిగే సమావేశంలో కేంద్రం నుంచి రాష్ట్రాన్ని రావాల్సిన నిధుల బకాయిల గురించి ఒత్తిడి చేసే అవకాశం ఉందని ఆ ప్రకటన తెలిపింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 492, మృతులు 4 దేశంలో మొత్తం బాధితులు 4,46,69,015

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 492 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,69,015కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,31,952 మంది కోలుకోగా 6489 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,574కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,135కి చేరగా, 79,85,936 మంది వరకు కోలుకున్నారు. 1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,124కి చేరింది. అందులో 67,51,747 మంది కోలుకున్నారు. 71,461 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,762కి చేరింది. అందులో 40,28,916మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,818కి చేరింది. అందులో 35,55,254 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## 64.29 కోట్లకు పెరిగిన కరోనా కేసులు 66.25 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, నవంబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 64.29 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 66.25 లక్షలమంది చనిపోయారు. మరో 36,149 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 23.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.55 లక్షలమంది చనిపోయారు. మరో 7640మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 23.11కోట్లకుపైగా నమోదయితే మరో 37.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.86 కోట్లమందికి కరోనా సోకి వారిలో 15.60 లక్షలమంది చనిపోయారు. మరో 7938 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.72 కోట్లకుపైగా నమోదుకాగా 14.94 లక్షలమందిచనిపోయారు. మరో9487 మందిపరిస్థితి విషమించింది. రవకీరలు 18.92 కోట్లకుపైగా నమోదయ్యాయి. 64.50 లక్షల మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనగానే ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,118 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,06,733 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,994 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,26,177 మందిపరిస్థితి ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,997 మందిచనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,88,812 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలందాయి.

# సౌరాష్ట్ర రీజియన్‌లో 'వజ్రాల'రాజకీయం!

**సూరత్, నవంబరు 20:** గుజరాత్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో సుమారు డజనువరకూ స్థానాల్లో డైమండ్స్ కార్మికుల ఓట్లు కీలకం కానున్నాయి. సౌరాష్ట్రప్రాంతంలోని వజ్రాల యూనిట్లలో సుమారు 15లక్షలమంది కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో ఏడులక్షలమంది కేవలం



సూరత్‌లోనే పనిచేస్తున్నారు. సూరత్ ఆసియాలోనే వజ్రాల కటింగ్‌పాలిషింగ్‌కు అతిపెద్ద హబ్‌గా ఉన్న సంగతి తెలిసిందే. మిగిలినవారంతాకూడా భావ్‌నగర్, రాజ్‌కోట్, అమ్రేలి, జునాగఢ్, మరికొన్ని ఉత్తర జిల్లాల్లో ఉన్నాయి. వీరంతా అక్కడి పారిశ్రామిక యూనిట్లలోనే పనిచేస్తున్నారు. వజ్రాల కార్మికసంఘం ప్రతినిదులు సూరత్‌లో ఇప్పటికే భారతీయ జనతాపార్టీ, విపక్షంలోని కాంగ్రెస్ పార్టీలకు తమతమ సమస్యలను ఏకరువుపెట్టారు. ఆమ్ ఆద్మీపార్టీకి కూడా ఇటీవలి కాలంలో వివరించారు సూరత్ మున్సిపాలిటీ తమ కార్మికులనుంచి నెలనెలా సుమారు రెండొందల రూపాయలు వృత్తిపన్ను కింద కోత పెడుతున్నదని వీటిని మినహాయించాలని, అలాగే వజ్రాల పరిశ్రమలో కార్మికచట్టాలను అమలుచేయాలని కూడా కోరామన్నారు. అయితే ఇప్పటికీ తమ సమస్యలుపరిష్కారం కాలేదని వారు చెపుతున్నారు. ఈ ఓటర్లు ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానున్నారు. మొత్తం 120 స్థానాల్లో పోటీచేసిన ఆమ్ ఆద్మీపార్టీకి సూరత్ మున్సిపాలిటీలో 27 స్థానాలు గెలుపొందింది. అయినా కానీ వీరేమీ పట్టించుకోలేదని కాంగ్రెస్‌పార్టీ తమ సమస్యను అసెంబ్లీలో లేవనెత్తిందని గుర్తుచేస్తున్నారు. రత్నకళాకార్స్‌గా గుర్తింపబడే వజ్రాల కార్మికులు ఎక్కువగా కటింగ్, పాలిషింగ్ యూ

### అరడజను నియోజకవర్గాల్లో ఓట్లు కీలకం

నిట్లలోనే ఉన్నారు. వీరిలో ఎక్కువశాతం పటీదార్ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారు. ఇతరులు ఉన్నా కూడా ఇరువురూ పరస్పరం సహకరించుకుంటూనే ఉంటారు.

వీరంతా కూడా సూరత్‌లోనే స్థిరపడి ఈ పరిశ్రమపైనే ఆధారపడి బతుకుతున్నారు. అయితే సూరత్‌లోని వజ్రాల వ్యాపారులు మొత్తం బిజెపికే మద్దతిస్తుంటారు. వారి నిర్ణయాలే కార్మికులపైనా అమలవుతుంటాయి. ఏపార్టీకి మద్దతివ్వాలో వారే చెపుతుంటారు. వరచ్చారోడ్, కాటర్‌గామ్, కర్నాజ్; కమ్రేజ్, సూరత్ ఉత్తర అసెంబ్లీ సీట్లలోని అభ్యర్థుల గెలుపు ఇపుడు వీరిపై ఆధారపడి ఉంది. ఈ అసెంబ్లీ సెగ్మెంట్లలోకి వచ్చే 27 స్థానాలను ఆప్ గెలుపొందింది. అయితే ఆనాడు పటీదార్ సామాజికవర్గం ఆప్‌కు మద్దతిచ్చింది. ఇపుడు ఆపరిస్థితి లేదని చెపుతున్నారు. కార్మికసంగ నేతలు మాట్లాడుతూ ఆప్ ఈ నియోజకవర్గాల్లో భారీగా ప్రభావంచ ూపుతుందని చెపుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో కనిపించడంలేదని ఈ కార్మికనేతలే పేర్కొంటున్నారు. గుజరాత్‌చీఫ్ గోపాల్ ఇటాలియాను కటర్‌గామ్‌నుంచి ప్రధాన కార్యదర్శి మజోజ్ సోరాథియాను కరంజ్‌నుంచి పోటీకి దింపింది. పటీదార్ కోటా ఉద్యమనేత అల్పేష్ కథారియాను వరచ్చారోడ్‌నుంచి సూరత్ ఆఫ్ చీఫ్ మహంఏద్ర నవాడియాను సూరత్‌నార్త్‌నుంచి పోటీకి దింపింది. పార్టీ కార్యకర్త రామ్ ధదుక్‌ను కమ్రేజ్‌నుంచి పోటీచేయిస్తోంది. గత ఎన్నికల్లో ఈ స్థానాలన్నింటిలోను బిజెపి గెలిచింది. ఈస్థానాల్లో అందరికీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్ ఇచ్చింది. కమ్రేజ్‌స్థానంలో మాత్రం ప్రఫుల్ పన్సేరియాను బరిలోకి దించింది. గుజరాత్ వజ్రాభరణాల ఎగుమతుల ప్రోత్సాహ కమండలి జిజెఇపిసి రీజనల్‌ఛైర్మన్ దినేశ్ నవాడియా మాట్లాడుతూ తాను బిజెపి టికెట్‌పై పోటీచేయాలనుకున్నాడు. అయితే ఆయనకు టికెట్ ఇవ్వలేదు. అయినాకూడా ఆప్ ప్రభావం ఈప్రాంతంలో ఏమంత చురుకుగా లేదని వెల్లడించారు. ఎలాంటి ప్రభావం ఉండబోదన్నాడు. డైమండ్ యూనిట్ యజమానులు తమ మద్దతు మొత్తం బిజెపికే ఇస్తున్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ గెలుపు కాంగ్రెస్ స్థానాలనుంచి సాధించిందని బిజెపి స్థానాలు కాదని అందువల్ల బిజెపికి ఎలాంటిప్రభావం ఉండదన్నారు. ఓట్ల వాటానుపరిశీలించినా కొత్తగా ఏమీ పెరగలేదని ఆయన చెప్పారు. సూరత్ డైమండ్‌యూనిట్ కార్మిక యూనియన్ ఉపాధ్యక్షుడు భవేష్ ట్యాంక్‌మాట్లాడుతూ కాంగ్రెస్, ఆప్, బిజెపిలను తమ సమస్యలు ప్రస్తావించాలనికోరినా ఇప్పటికీ తీరలేదన్నారు. సూరత్‌మున్సిపల్‌కార్పొరేషన్ తమనుంచి 36 కోట్లు పన్ను రూపంలో ప్రతినెలా వసూలుచేస్తోందన్నారు. ఐదేళ్లక్రితం ప్రవేశపెట్టిన ఈ విధానం ఆనాటినుంచి ఎత్తివేయాలని తాము కోరుతున్నా ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వంతో పారిశ్రామికవేత్తలు కుమ్మక్కవడం వల్లనే ఇలా జరుగుతున్నదన్నారు. సూరత్‌లో ఆప్ ఆధిపత్యంలో ఉందని ప్రజలు అనుకుంటున్నా క్షేత్రస్థాయిలో అలాలేదని ఆయన అన్నారు. ఆప్ కూడా మున్సిపాలిటీలో తమ సమస్యలు ప్రస్తావించలేదని, ఆత్మహత్యలపాలయిన వజ్రాల కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, పరిహారం ఇప్పించాలన్న ప్రస్తావన కూడా తీసుకురాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం కార్మికచట్టాలు, వృత్తిపన్నుపై అసెంబ్లీలోప్రస్తావించిందన్నారు. సూరత్‌లో సుమారు ఐదువేల యూనిట్ల వరకూ ఉన్నాయని, వీటిఓల కేవలం 300కి మాత్రమే లైసెన్సు ఉందని మిగిలినవన్నీ కూడా ఫ్యాక్టరీల చట్టం పరిధిలో లేవని ఆయన ఆరోపించారు. బోనస్; శెలవులు వంటి వారికి ఉండవని, ముఖ్యమంత్రికి కూడా లేఖలు రాసామని, 16కంపెనీలపై కేసులునమోదయినట్లు తెలిపారు. ఏదిఎలా ఉన్నా వజ్రాల కార్మికులవల్ల సౌరాష్ట్రలోని కొన్ని జిల్లాల్లో ఓట్లపై ప్రభావం పడుతుంది. సూరత్‌లో స్థిరపడని వారు మాత్రమే వివిధ రాజకీయ పార్టీలను ఆశ్రయించడం లేదా వారే సొంతంగా నిర్ణయించుకోవడం జరుగుతోంది. ఇపుడు వీరంతా కూడా రాజకీయపార్టీలు ఏర్పాటుచేసిన బస్సుల్లో తమతమ సొంతూళ్లకువెళ్లి ఓట్లువేసేందుకు తరలివెళుతుండటం విశేషం.



## దలైలామాకు గాంధీ.. మండేలా అవార్డు ప్రదానం

**ధర్మశాల:** టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా(87)కు గాంధీ..మండేలా అవార్డును హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ రాజేంద్రవిశ్వనాథ్ అర్లేకర్ చేతుల మీదుగా అందించారు. ధర్మశాలలోని మైక్లోడ్‌గంజ్ ప్రాంతంలో ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ అవార్డుకు దలైలామాకన్నా అర్హులు మరొకరు లేరని, ఆయన ప్రపంచ శాంతిదూత అని గవర్నర్ ప్రశంసలు కురిపించారు. అహింస, కారుణ్యాలతోనే ప్రపంచంలో శాంతి నెలకొంటుదని వేలవేళ్లుగా భారతీయ సంస్కృతిలో ఆ సూత్రాలు అంతర్భాగాలని దలైలామా అన్నారు. యువత దలైలామా బోధనలు అనుసరించాలని సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ కెజి బాలకృష్ణన్ పిలుపునిచ్చారు. ఈ అవార్డును గాంధీ..మండేలా ఫౌండేషన్ నెలకొల్పింది. బౌద్ధ మత గరువుయైన దలైలామా ఇప్పటికే నోబెల్ శాంతి బహుమతి కూడా అందుకున్నారు. 1959లో టిబెట్‌లోని లాసాను చైనా ఆక్ర మించడంతో దలైలామా తన అనుచరులతో కలిసి ధర్మశాలకు కాందిశీకుడిగా వచ్చారు. భారత దేశ అతిథిగా ఆయన అక్కడ ఉంటున్నారు.



## అంబాని ఇంట కవలల సందడి

**ముంబై, నవంబరు 20:** బిలియనీర్ ముఖేష్ అంబాని కుమార్తె ఇషా అంబాని కవలలకు జన్మనిచ్చింది. ఇద్దరూ కూడా ఆడమగ కవలలుగా వచ్చినట్లు అంబాని కుటుంబం అధికారికంగా ప్రకటించింది. ఇషా అంబాని పిరమల్ కుటుంబంలోని ఆనంద్ పిరమల్‌ను వివాహమాడిన సంగతి తెలిసిందే. శనివారం ఇషా కవలలకు జన్మనించింది. వీరిద్దరికి ఆదియా, కృష్ణలుగా పేర్లుపెట్టారు. పిరమల్ రియాల్టీ వ్యవస్థాపకులు అజయ్‌పిరమల్, స్వాతి దంపతుల కుమారుడు ఆనంద్ పిరమల్‌తో 2018 డిసెంబరులో వివాహంజరిగింది. 2020 డిసెంబరులో ముకేష్ అంబానికుమారుడు ఆకాష్ అంబాని, కోడలు శ్లోకా అంబానిలకు కుమారుడు జన్మించాడు. ఇటీవలే ముకేష్ అంబాని తన కుమార్తె ఇషా అంబానిని తన రిటైల్ బిజినెస్ హెడ్‌గా ప్రకటించారు. ఆసంస్థ ఇప్పటికే రెండులక్షలకోట్ల టర్నోవర్‌ను అధిగమించి ఆసియాలోని టాప్ పది రిటైల్ సంస్థల్లో ఒకటిగా నిలిచిందని అంబాని వెల్లడించారు.

# భారత్‌జోడోయాత్రకు బాలివుడ్ నటుల మద్దతు

### బుల్ధానాలో యాత్రలో చేరిన అమోల్ పాలేకర్ దంపతులు

**బుల్ధానా, నవంబరు 20:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర మహారాష్ట్రలో కొనసాగుతున్న తరుణంలో ఆదివారం ప్రముఖ బాలివుడ్ నిర్మాత నటుడు అమోల్‌పాలేకర్, ఆయన భార్య సినీర చయిత్రి సంధ్యా గోఖలేలు రాహుల్‌ను కలిసి యాత్రలో పాల్గొన్నారు. మహారాష్ట్రలో చిట్టచివరిరోజు వీరిద్దరూ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక్కడినుంచే జోడోయాత్ర మధ్యప్రదేశ్‌లో ప్రవేశిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ట్విట్టర్ హాండిల్‌పై పాలేకర్; గోఖలేలు రాహుల్‌తో ఉన్న ఫోటోలను ట్వీట్‌చేసారు. దేశం పట్ల ఆయనకున్న బాధ్యతలను గుర్తుచేసుకుంటూ ప్రముఖ నటుడు నిర్మాత అమోల్‌పాలేకర్ తన సతీమణితో కలిసి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారని రాహుల్ వారిని అభినందించి ఆహ్వానించారని తెలిపింది. అంతకుముందు చలనచిత్రరంగంనుంచి పూజభట్, రియాసేన్, సుశాంత్‌సింగ్, మోనా అంబే గోంకార్, రష్మిదేశాయి, ఆకాంక్ష పూరిలు భారత్ జోడో యాత్రలోపాల్గొన్నారు. గత సెప్టెంబరు ఏడో తేదీన తమిళనాడులోని కన్యాకుమారినుంచి భారత్ జోడో యాత్రనుకాంగ్రెస్‌పార్టీ ప్రారంభించింది. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈనెల ఏడోతేదీ ప్రవేశించింది. హింగోలి, వాషిమ్, అకోలా, బుల్ధానాజిల్లాల్లో పర్యటించిన యాత్ర ఆదివారం నాటికి 74 రోజులు పూర్తిచేసుకుంది. ఉదయం ఆరు గంటలకు భేంద్వాల్‌నుంచి బయలుదేరింది. సోమవారం



యాత్రకు విరామం ప్రకటించారు. ఆరోజు రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్‌కోసం ప్రచారంనిర్వహిస్తారు. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో రాష్ట్రంలోపోలింగ్ జరగనున్నందున ఎన్నికల్లో రాహుల్‌ప్రచారం అనివార్యం అయింది. పార్టీ కమ్యూనికేషన్స్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మాట్లాడుతూ యాత్రకు 21,22 తేదీల్లో బ్రేక్ ఇస్తున్నామని, మధ్యప్రదేశ్‌కు 23వ తేదీ చేరుకుంటున్నట్లుతెలిపారు.

ఈరెండురోజులు గుజరాత్‌లోని ఎన్నికల ప్రచారంలో రాహుల్ పాల్గొంటారని తెలిపారు.

## మాన్‌జిల్లా జైలునుంచి తొమ్మిది మంది ఖైదీలు పరార్



**కోహిమా, నవంబరు 20:** నాగాలాండ్‌లోని మాన్‌జిల్లాలోని జైలునుంచి కనీసం తొమ్మిది మంది ఖైదీలు తప్పించుకుని పరారయినట్లు తేలింది. వీరికోసం ఇపుడు ముమ్మర గాలింపుచర్యలుచేపట్టామని పోలీసులు తెలిపారు. వీరిలో కొందరు అండర్ ట్రయల్ ఖైదాలుంటే హత్యకేసుల్లోని నిందితులు కూడా ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. శనివారం తెల్లవారు ఝామున వారంతా తప్పించుకునివెళ్లిపోయారని, వారి సెల్‌లకు సంబంధించిన తాళాలను సంపాదించారని దీనితోసులువుగా తప్పుకోగలిగినట్లు తెలిపారు. మాన్‌పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి కేసునమోదయింది. తదుపరి విచారణ జరుగుతోందన్నారు. రాష్ట్రసరిహద్దుల్లోను, ఇతర రాష్ట్రాలకు సైతం లుకౌట్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. ఖైదీలకు సంబంధించిన గ్రామమండళ్లను కూడా అప్రమత్తంచేసి వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరినట్లు జైలు అధికారులు తెలిపారు. వీరందరినీ ఖచ్చితంగా పట్టుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. అయితే సెల్ తాళాలు సాధించినా జైలు ప్రధాన ద్వారంనుంచి వెళ్లారా లేక జైలుగోడలు దూకి పరారయ్యారా అన్న వివరాలనుకూడా జైలు అధికారులు వెల్లడించలేదు.

## పాకిస్థాన్‌వైపునుంచి భారత్‌లోకి రెండు డ్రోన్లు బిఎస్‌ఎఫ్ కాల్పులతో వెనుదిరిగిన వైనం



**ఛండీగఢ్, నవంబరు 20:** పాకిస్థాన్‌వైపునుంచి రెండుడ్రోన్లు భారత అంతర్జాతీయ సరిహద్దువద్ద తారట్లాడుతున్నట్లు గుర్తించిన సరిహద్దు భద్రతా దళం సిబ్బంది కాల్పులుజరపడంతో తృటిలో తప్పించుకుపోయాయి. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లా కస్సోవాల్ ప్రాంతంలో పాకిస్థాన్‌వైపు నుంచి ఈ డ్రోన్లు వస్తున్నట్లు కనిపించాయని ఆర్మీ వెల్లడించింది. మానవరహిత వాహనం ఒకటి కాల్పులతో వెనువెంటనే పాకిస్థాన్‌వైపునకు పరారయిందని శనివారం రాత్రి ఈసంఘటన జరిగినట్లు ఆర్మీ వెల్లడించింది. బిఎస్‌ఎఫ్ సిబ్బంది కనీసం 96 రౌండ్లు కాల్పులు జరిపారని, అంతేకాకుండా ఐదు లైటింగ్ బాంబులు కూడా వినియోగించారని తెలిపారు. ఇప్పటికీ గాలింపు జరుపుతున్నట్లు ఆర్మీ వివరించింది. మరొక డ్రోన్‌ను అమృత్‌సర్‌జిల్లాలోని చన్నా పటన్ ప్రాంతంలో రాత్రి 11.46 గంటలకు గుర్తించారని ఈ డ్రోన్‌పైనా బిఎస్‌ఎఫ్ బృందాలు పదిరౌండ్లు కాల్పులుజరిపినట్లు తెలిపారు. ఇప్పటికీ గాలింపు చర్యలుకొనసాగుతున్నాయన్నారు. సరిహద్దుల్లో మళ్లీ చొరబాట్లు, డ్రోన్ల కలకలం ఇటీవలికాలంలో పెరగడంతో భద్రతా బలగాలు మరింత అప్రమత్తం అయ్యాయి.

## జార్ఖండ్‌లోని వివిధ ప్రాంతాల్లో మావోల 120 మందుపాతరలు!



**రాంచి, నవంబరు 20:** రాష్ట్రంలో నిర్వహించిన నక్సల్స్ ఏరివేత కార్యక్రమాల్లో యాంటి నక్సల్స్ పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన అధునాతన పేలుడు సామగ్రి మందుపాతరలను గుర్తించి వాటిని వెలికి తీసారు. ఆధునిక పేలుడుసామగ్రిని కేవలం మావోయిస్టులే పెట్టారని బుదాపహాడ్‌ప్రాంతంలో వీటిని గుర్తించినట్లు తెలిపారు. లతేహార్‌జిల్లాలోని ఈప్రాంతం అంతకుముందు మావోయిస్టుల డెన్‌గా ఉండేదని పోలీసులు తెలిపారు. వీటన్నింటినీ నిర్వీర్యంచేసామని గతంలో మావోయిస్టులకు షెల్టర్‌జోన్‌గా ఉన్న బుదాపహాడ్‌ప్రాంతం ఇపుడు సెక్యూరిటీ దళాలు అక్కడ శిబిరం ఏర్పాటుచేయడంతో మావోల ఉనికి తెరమరుగయిందని పోలీస్ అధికారులు వివరించారు. సెక్యూరిటీ దళాలు ఈ ప్రాంతంలో 15 కిలోల కుకర్‌బాంబ్‌ను, ఇక క్లేమోర్‌మన్‌ను, మూడు డిటోనేటర్లు, మోటారోలా వైర్‌లెస్‌సెట్, రెండు పేలుడుసామగ్రి సంచులు, నక్సల్స్ సాహిత్యం వంటివాటిని గుర్తించారు. లాతేహార్, గర్వావా జిల్లాల్లో ఈ మందుపాతరలు, పేలుడు సామగ్రిని గుర్తించి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అలాగే పశ్చిమసింగ్‌భుమ్‌జిల్లాలోని కోల్హాన్‌ప్రాంతంలో సెక్యూరిటీ దళాలు గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. మావోయిస్టు అగ్రనేత మిసిర్‌బెస్రా అలియాస్ సాగర్ ఈప్రాంతంలోనే తలదాచుకుంటున్నట్లు చెపుతున్నారు. ఆతనిపై కోటిరూపాయలు రివార్డును కూడా పోలీసులు ప్రకటించారు. కొల్హన్ ఆపరేషన్‌లో భాగంగానే సెక్యూరిటీ దళాలు 16 ఐఇడిలను నిర్వీర్యంచేసి ఆయుధాలు, సామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు.

# ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరించిన ఎలాన్ మస్క్

### ప్రస్తుతం ట్విటర్‌లో క్రియాశీలకంగా ఉండేందుకు ఆసక్తి లేదన్న ట్రంప్



**న్యూయార్క్:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరించారు. ట్విటర్‌లో పోల్ నిర్వహించగా, మెజార్టీ ట్రంప్‌నకు అనుకూలంగా ఓటు వేయడంతో ఆయన ఖాతాను పునరుద్ధరిస్తున్నట్లు ట్విటర్ అధినేత ఎలాన్‌మస్క్ ఆదివారం ప్రకటించారు. అయితే, తాజాగా ట్విటర్‌లో ఎలాంటి పోస్టులూ ట్రంప్ ఇంకా పెట్టలేదు. పాత సందేశాలతో ఆయన ట్విటర్ ఖాతా దర్శనమిస్తోంది. ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరించాలా? వద్దా? అని మస్క్ పోల్ నిర్వహించారు. మొత్తం 15 లక్షలమంది తమ స్పందన తెలియజేశారు. వారిలో 51.8 శాతంమంది పునరుద్ధరించాలని తెలపగా, 48.2 శాతం యూజర్లు వ్యతిరేకించారు. దాంతో, ప్రజల తీర్పే దైవ నిర్ణయం అనే అర్థం వచ్చేలా లాటిన్‌లో సందేశాన్ని ట్విటర్‌లో పోస్ట్ చేసిన మస్క్,,ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. బైడెన్ ప్రమాణ స్వీకారానికి వెళ్లడంలేద్ను అంటూ 2021, జనవరి 8న ట్రంప్ చేసిన చివరి ట్వీట్‌తో ఆయన ఖాతా దర్శనమిస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను వ్యతిరేకిస్తూ ట్రంప్ మద్దతుదారులు 2021 జనవరి 6న క్యాపిటల్‌హిల్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఆ ఘటన తర్వాత ట్రంప్ ఖాతాను శాశ్వతంగా రద్దు చేస్తున్నట్లు ట్విటర్ ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక ట్విటర్‌లో అప్పటి న్యాయ నిపుణురాలైన భారతీయ అమెరికన్ విజయగద్దె కీలక పాత్ర పోషించారు. మరింత హింస జరగకుండా ఉండేందుకే ట్రంప్ ట్విటర్ ఖాతాను రద్దు చేస్తున్నామని తెలిపారు. ట్విటర్‌ను ఎలాన్ మస్క్ సొంతం చేసుకున్న తర్వాత సిఇఒ పరాగ్ అగర్వాల్‌తోపాటు విజయ గద్దెను ఉద్యోగాల నుంచి తొలగించారు.

ట్విటర్‌లో పోల్ నిర్వహించడాన్ని స్వాగతించిన ట్రంప్..తిరిగి ట్విటర్‌లో క్రియాశీలకంగా ఉండేందుకు ఆసక్తి లేదని తెలిపారు. తనకు సొంత సామాజిక మాధ్యమంటే ట్రూత్ సోషల్ ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. ట్విటర్‌కన్నా ట్రూత్ సోషల్ మెరుగైన వేదిక అన్నారు. దీనిని ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ రూపొందించింది. అయితే, మస్క్‌ను తాను ఇష్టపడ్తానని ట్రంప్ అన్నారు. ట్విటర్‌ను మస్క్ కొనుగోలు చేయడమూ తనకు ఇష్టమేనని ట్రంప్ అన్నారు. 2024లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని ఇటీవలే ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# ఆటోరిక్షాలో పేలుడు వెనుక ఉగ్ర కుట్ర

### భారీ ప్రాణ నష్టానికి ప్రణాళిక ప్రయాణికుడికి ఉగ్రవాదులతో లింకులు?: కర్ణాటక డిజిపి ప్రవీణ్‌సూద్



**మంగళూరు:** కర్నాటకలోని మం గళూరులో ఆటోరిక్షాలో జరిగిన పేలుడు ఉగ్రవాద చర్యేనని ఆ రాష్ట్ర డిజిపి ప్రవీణ్‌సూద్ తెలిపారు. పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కలిగించాలనే లక్ష్యంతోనే దుండగులు ప్రణాళిక వేసి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆటోలోని ప్రయాణికుడికి ఉగ్రవాదులతో లింకులున్నట్లు డిజిపి అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై లోతైన దర్యాప్తు జరుగుతోందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల సాయం కూడా తీసుకుంటామని ఆయన అన్నారు. డిజిపి చెప్పిన విషయాన్ని కర్నాటక హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర కూడా ధ్రువీకరించారు.

శనివారం సాయంత్రం ఓ ఆటోరిక్షా మంగళూరులోని నాగూరి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం దగ్గరకు చేరుకున్న సమయంలో(ఆటోలో) పేలుడు సంభవించింది. ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో డ్రైవర్‌తోపాటు అందులోని ప్రయాణికుడు గాయపడ్డారు. మంటల వల్ల కాలిన గాయాలు కావడంతో వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. వారిరువురూ మాట్లాడలేకపోతున్నారని పోలీసులు తెలిపారు. ముక్కలైన కుక్కర్ ఆటోరిక్షాలో కనిపించింది. మొదట ఇది అగ్ని ప్రమాదమా..? పేలుడుకు కుట్ర పన్నగా జరిగిన సంఘటనా..? అన్న సందేహాలు వ్యక్తమ య్యాయి. మొదట సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీస్ కమిషనర్ శశికుమార్ దీనిపై వివరణ ఇచ్చారు. ఆటోలో మంటలు లేచాయని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. పేలుడుకు కుట్ర జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ఆయన అన్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబ్ నిపుణులతోపాటు ప్రత్యేక బృందం దీనిపై దర్యాప్తు చేస్తోందని తెలిపారు. తాజాగా ఈ సంఘటన వెనుక ఉగ్రవాదుల కుట్ర ఉన్నదని డిజిపి ధ్రువీకరించారు.

సంఘటనా స్థలం నుంచి కొన్ని నమూనాలను ఫోరెన్సిక్ బృందం సేకరించింది. సిసిటివి ఫుటేజీని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. కుక్కర్‌కు పేలుడు పదార్థాలను అమర్చారు. వాటికి వైర్లతో బ్యాటరీని లింక్ చేశారు. నిర్దేశిత ప్రాంతంలో పేల్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. దీని వెనుక ఉన్న ఉగ్రవాద సంస్థ భారీ ప్రాణ నష్టం కలిగించాలని ప్రణాళిక రూపొందించగా.. విఫలమైన ఆత్మాహుతి దాడిగా అంచనా వేస్తున్నారు. ఆటోలోని ప్రయాణికుడికి ఉగ్రవాదులతో ఉన్న లింక్‌లపై ఆరా తీస్తున్నారు.



## జగనన్న సాంస్కృతిక సంబరాల్లోమంత్రి రోజా స్టెప్పులు

**తిరుపతి,నవంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కళాకారులను ప్రోత్సహించి అన్ని విధాలా ఆదుకునేందుకు వారిలోని ప్రతిభను చాటిచెప్పేలా సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటకశాఖామంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. ఇందుకోసం పర్యాటకశాఖ కూడా తనదైన శైలిలో కళాకారులను ఆదుకునే దిశగా, పర్యాటక రంగాన్ని మరింత విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇప్పుడు తిరుపతినగరంలో మహతి కళాక్షేత్రంలో జరుగుతున్న జగనన్న స్వర్ణోత్సవ సంబరాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన కళాకారులు తమతమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఈ సంబరాల్లో పాల్గొన్న మంత్రి ఆర్‌కె రోజా కళాకారులతో కలసి ఆనందంగా నృత్యం చేయడం, స్టెప్పులు వేసి కళాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. సాంస్కృతిక సంబరాల పోటీలను ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు.

## రాష్ట్ర స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ సలహాదారుగా మిలీనియం శ్రీధర్‌రెడ్డి నియామకం

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** రాష్ట్ర స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ సలహాదారుగా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి గాది శ్రీధర్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాబినెట్ ర్యాంకు హోదా కలిగిన ఈ పదవిలో ఆయన రెండేళ్ళు కొనసాగుతారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి శ్రీధర్‌రెడ్డి పార్టీ పటిష్టతకు కృషి చేశారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన వైఎస్సార్ జాబ్‌ఫెయిర్స్ విజయవంతమవడంలో శ్రీధర్‌రెడ్డి పాత్ర కీలకమని చెప్పవచ్చు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ద్వారా కంప్యూటర్ ట్రైనింగ్ ఇస్తూ వివిధ కళాశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తూ వేలాది మందికి ఉపాధి ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేశారు. అదే రంగానికి చెందిన విభాగానికి సలహాదారునిగా ప్రభుత్వం నియామకం చేయడం విశేషం. ఈ పదవిలో నియామకం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి, గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోయువతకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిజిఇఎస్ఎ అధ్యక్షుడు వినుకొండ రాజారావు

## ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఏపిజిఇఎస్ఎ మొదటి వార్షికోత్సవం

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ (ఏపిజిఇఎస్ఎ) స్థాపించి, మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కార్యాలయ సబార్డినేట్ నుండి అధికారుల సభ్యత్వంతో అన్ని శాఖలకు ప్రాతినిధ్యమిస్తూ అనతికాలంలోనే ఉద్యోగుల సంక్షేమం కొరకు ప్రభుత్వ ఆహ్వానం మేరకు రాష్ట్ర సచివాలయంలో చర్చలకు వెళ్లి పరిష్కారాలు చూపడంతో సంఘం ఉద్యోగుల మన్ననలు పొందిందన్నారు. అలాగే ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చా నాగరాజు కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టి సంఘ ఆమోదం పొందడం జరిగింది. వాటిలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంపుదల, ఓపిఎస్ అమలు, అర్హులైన వారిని నియమించి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పని వత్తిడి తగించడం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎంటిఎస్ విధానం తొలగించి 100% గ్రేస్ శాలరీ మంజూరు లాంటి అనేక సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడతామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కాంట్రాక్ట్ మెడికల్ అండ్ హెల్త్ అవుట్ సోర్సింగ్ జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు, డాక్టర్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.


పోరుబాట పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

## చలి, అర్థాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులు

### నేటి నుంచి టిఎన్ఎస్ఎఫ్ పోరుబాట

**తిరుపతి,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారని, కనీస సౌకర్యాలు లేక చలికి వణికిపోతున్నారని నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పోరుబాట చేపట్టింది. ఆదివారం తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో సంక్షేమ హాస్టళ్ళలో సమస్యలు పై చేపట్టే పోరుబాట పోస్టర్లను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ సప్తగిరిప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్‌రాయల్, ప్రధాన కార్యదర్శి ఆశోక్ ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకుడు శేషాద్రి, రామ్మోహన్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు పరసబాబు, నాయకులు జ్ఞానేష్, గురవ తదితరులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సప్తగిరిప్రసాద్, హేమంత్‌రాయల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటున్న హాస్టళ్ళను అందంగా తీర్చిదిద్దే కల తీరిగ్గా నిర్మించుకోవచ్చని ముందుగా చలితో, అర్థాకలితో అలమటిస్తున్న హాస్టళ్ళ విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు పౌష్టిక, నాణ్యమైన ఆహారానికి దూరమవుతున్నారని, కనీస సౌకర్యాలు లేకపోతున్నాయని ఆరోపించారు. చాలీచాలని మెస్‌ఛార్జీలతో కడుపు మాడ్చుకుంటున్నారని, దుప్పట్లు లేక చలికి వణుకుతూ విద్యార్థులు అవస్థలు పడుతున్నా వైసిపి ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ప్రతి ఏడాది హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు ఫీజులు పెంచాలని గత తెలుగుదేశం ప్రభుత్వం జారీచేసిన జిఓ 82ను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని నిరసన తెలిపారు. హాస్టళ్ళు తెరిచి ఐదునెలలు కావస్తున్నా విద్యార్థులకు ఇప్పటికీ యూనీఫారంలు, దుప్పట్లు, కార్పెట్లుఇవ్వలేదని, దీనికి నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ హాస్టళ్ళ పోరుబాట కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మెస్ బిల్లుల బకాయిలును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సత్యసాయి సూక్తి..సేవానిరతికి స్ఫూర్తి

### జాతీయ సేవా సంస్థల అధ్యక్షుడు నిమిష్ పాండే, భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేసిన సంగీత కచేరి







పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ బృందం , భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు నిమిష్‌పాండే, సంగీత కచేరి నిర్వహిస్తున్న పండిట్ దేవాశీష్ భట్టాచార్య బృందం


**పుట్టపర్తి, నవంబరు 20, ప్రభాతవార్త:** ప్రపంచ మానవాళిని సేవా మార్గంలో నడిపిన భగవాన్ సత్యసాయి బాబా సూక్తి..సేవానిరతికి స్ఫూర్తి అని సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండే అభివర్ణించారు. భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు ఉద్దేశించి నిమిష్ పాండే సుదీర్ఘ ప్రసంగం చేశారు. తన జీవతమే ఒక సందేశం (మై లైఫ్ ఈజ్ మై మెసేజ్) అని చాటిచెప్పిన మహనీయుడు బాబా అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే కోటానుకోట్ల మంది సాయి భక్తుల మదిలో సేవా భావాన్ని అలవర్చారని, మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్పారన్నారు. సాటి వానికి సేవ చేయడమే మనిషి జీవితానికి పరమార్థమన్నారు. విద్య, వైద్యం, త్రాగునీరు, అన్నదాన, నారాయణ సేవలు ప్రపంచ నలుమూలల అనునిత్యం సాయి భక్తులు చేస్తున్నారన్నారు. సేవా భావాన్ని బాబా ఆచరించి చూపి తన భక్తకోటిని ఆ మార్గంలో నడుపుతున్నారన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, సేవ అనే సద్గుణాలను ప్రవచించి భక్తులకు సత్యసాయి ఉపదేశించారన్నారు. బాబా సందేశాన్ని ఆచరణ మార్గంలో పెడుతూ ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థల ద్వారా సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. బాబా చూపిన మార్గం, సందేశం అందరికీ ఆచరణీయమన్నారు.

ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభా మందిరం బాబా జయంతి ఉత్సవాలతో కలకల్లాడుతోంది. కన్నులు మిరుమిట్లుగొలిపే వెలుగులతో సత్యసాయి సన్నిధి వెలుగొందుతోంది. ఆదివారం సాయంత్రం ప్రముఖ సంగీత విధ్వాంసులు పండిట్ దేభాషిష్ భట్టాచార్యబృందం నిర్వహించిన సంగీత కచేరి భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. సత్యసాయి దివ్య వైభవాన్ని సంగీత కచేరి గానాలాపనలతో దేశ విదేశీ ఆశేష భక్తజనాన్ని ఓలలాడించింది. అనంతరం రచించిన పుస్తకాన్ని సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఛాన్సలర్ చక్రవర్తి, జాతీయ అధ్యక్షులు నిమిష్‌పాండే, సభ్యులు డాక్టర్ మోహన్ తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

# కమ్మిన పొగ..ఊపిరాడక తండ్రీ కొడుకుల మృతి

- విషాదంలో నర్సీపట్నం
- కన్నీరు మున్నీరైన కుటుంబం
- ప్రమాదం నుంచి బయటపడ్డ తల్లీకుమార్తెలు

**విశాఖపట్నం, (అనకాపల్లి జిల్లా రూరల్), నవంబరు 20, ప్రభాతవార్త:** మరుసటి రోజు ఆదివారం కావడం తల్లిదండ్రులతో సరదాగా గడుపుదామని వచ్చిన కుమారుడితో ఆనందంగా ఆ కుటుంబం ఆదివారం తెల్లవారుజామున ఊహించని ప్రమాదం చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా విషాదం అలముకుంది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో కృష్ణాబజార్ సెంటర్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం చోటుచేసుకుంది. నర్సీపట్నం కృష్ణ బజార్ సెంటర్‌లో అంభికా జ్యూయలర్‌ను నర్సీపట్నంకు చెందిన నవర మల్లేశ్వర్రావు(45) ఎలియస్ నానాజీ బంగారం షాపు నడుపుతున్నారు. అదేషాపుపైనున్న రెండవ అంతస్తులో నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి షాపు మూసి విశాఖ దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న కుమారుడు మౌలేష్ (17)తో కలిసి ఇంటిలో ఉన్నారు. భోజనం చేసిన అనంతరం నిద్రలో ఉంటుండగా, ఆదివారం తెల్లవారుజాము 2.25 గంటల సమయంలో ఇల్లంతా దట్టమైన పొగ వ్యాపించడంతో ఆందోళన చెందిన నానాజీ తన సోదరుడికి సమాచారం అందజేశాడు. హుటాహుటిన నర్సీపట్నం సి.ఐ గణేష్, టౌన్ ఎస్.ఐ, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పొగ ఇళ్లు మొత్తం వ్యాపించడంతో స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది లోపలికి ప్రవేశించే సరికి వ్యాపించిన పొగకు ఊపిరి ఆడక మల్లేశ్వర్రావు (నానాజీ) మృతిచెందాడు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చాలా ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతిచెందడంతో కుమారుడు మౌలేష్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అప్రమత్తమైన పోలీసులు మల్లేశ్వర్రావు భార్య సుజాత, కుమార్తె జాస్వినిని కాపాడే ప్రయత్నం చేశారు. మెరుగైన వైద్యంకోసం హుటాహుటిన విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తెల్లవారుజాము కావడంతో పొగమంటలు వల్ల తండ్రికొడుకులకు ఊపిరి అందకపోవడం కారణంగా మృతిచెంది ఉంటారని, అప్పటికే ఇల్లంతా దట్టమైన పొగ అలముకుందని పోలీసులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సి.ఐ నమ్మి గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.








మృతి చెందిన కుమారుడు, తండ్రి (ఫైల్)

**కన్నీరు మున్నీరైన కుటుంబం:** ఎవరూ ఊహించని ఈ సంఘటన, మరొక పక్క ఆదివారం సెలవని కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుదామని వచ్చిన కుమారుడు మృతి చెందడం, అది కూడా తండ్రి కొడుకులు చనిపోయిన విషయం తెలుసుకున్న ప్రతీ ఒక్కరూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒక పక్క ఏం జరిగిందో తెలియని పరిస్థితిలో ఆస్పత్రిలో ఉన్న మృతుడు మల్లేశ్వర్రావు భార్య, కుమార్తె, మరొక పక్క భర్త, కుమారుడు కనిపించకపోవడం, వారు ఆస్పత్రిలో చికిత్స పొందడం ఆరోధనవర్ణనాతీతం. మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరంకాలేదు. సంఘటన జరిగిన వెంటనే సోదరుడి కుటుంబాన్ని రక్షించుకునేందుకు ప్రయత్నంచేశామని, అయినప్పటికీ తమ్ముడిని, తమ్ముడి కుమారుడిని కోల్పోయామని మల్లేశ్వర్రావు సోదరుడు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

# శ్రీకాళహస్తికి పోటెత్తుతున్న భక్త జనం

### అడ్డదారి దర్శనాలు: దళారుల అడ్డాతో భక్తుల తిప్పలు

**శ్రీకాళహస్తి,నవంబరు 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి శివభక్తులు పోటెత్తుతున్నారు. వరుస సెలవులతో ఆలయం కిట కిట లాడుతుంది. ఆదివారం శ్రీకాళహస్తి 'జన జాతరగా' మారింది. ఇక స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తుల తిప్పలు తప్పలేదు. అడుగడుగునా దళారుల దందా. అడ్డదారి దర్శనాలతో ఆలయంలో గందరగోళ పరిస్తితి చోటు చేసుకుంది. ఓ వైపు కార్తీక మాసంలో అంతరాలయ దర్శనాలకు బ్రేక్ అని ముందుగా ప్రకటించినప్పటికి ఆచరణలో ఎక్కడా అమలు జరగలేదు. ఇక సంప్రదాయ దుస్తుల అమలు ప్రశ్నార్థకంగా మారింది. సంస్కరణలు ప్రకటనలకే పరిమితం అన్నట్లు మారింది. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులు రాజకీయ ముసుగులో కొనసాగుతుండటంతో అడ్డదారి దర్శనాలను ప్రశ్నించిన ఉద్యోగులతో పేచీలు, భక్తుల ముందే బాహాబాహికి పాల్పడుతుండటంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.

**శివనామస్మరణతో పునీతమైన శ్రీకాళహస్తి:** ఆదివారం సుమారు 40వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వచ్చారు. ఆదివారం వేకువ జాము నుంచి పట్టణంలో జనం జాతరగా మారింది. ఓ వైపు బస్సులు, మరో వైపు రైళ్ళు, ఇంకో వైపు తమ సొంత కార్లలో జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. దీనికి తోడు శబరిమలకు వెళ్ళు భక్తులు తిరిగి వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది. అంతేకాక కార్తీక మాసం కావటంతో శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే నమ్మకంతో మహిళా భక్తులు కదలిత రంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థానం ఈ నెల 22న స్వర్ణముఖ నదీమ తల్లికి హారతుల కార్యక్రమాలకు చేస్తున్న ఏర్పాట్లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. స్వర్ణముఖ తీరాన్ని ముస్తాబు చేస్తుండటంతో చుట్టుపక్కల భక్తులు కూడా తరలి వస్తున్నారు. ఆదివారం అటు కర్నాటక, ఇటు తమిళనాడుల నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా జనం పోలోమని తరలి వచ్చారు. దాంతో ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజల భక్తులు, మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది.


స్వామి అమ్మవార్ల దర్శనానికి నిరీక్షిస్తున్న భక్త జనం

**లెక్కకు మించి అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. ఆదివారం వచ్చిన భక్తులు అభిషేకాలు చేయించుకోవటానికి చొరవ చూపారు. దాంతో అధికారులు వచ్చిన భక్తులను నిరాశ పరచకుండా అనుమతించారు. దాంతో అభిషేకాలు కూడా రన్నింగ్ దర్శనాలకే పరిమితమయ్యారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు ఆరువేలు తాకాయి. అభిషేకాలు 167కు చేరుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషే కాలు 63 జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణంగా ఒక కాలానికి అభిషేకాలకు పది మందిని అనుమతిస్తే అభిషేకం జరిగినంత సేపు దర్శించుకోవచ్చు. కానీ అందరికి అవకాశం లెక్కల్లో ఒక్కొక్క కాలానికి కనీసం 60 మందిని అనుమతించటంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఆలయంలో అడ్డదారుల దర్శనాలు, దళారుల దందాపై అధికారులు పెదవి విప్పని పరిస్థితి చోటు చేసుకుంది. దాంతో దళారులు తమ జేబులను నింపుకుంటూ శివయ్యకు పంగనామాలు పెడుతున్నారు. మరి ఈ దారుణాలకు చెక్ ఎప్పుడు పడుతుందో ఏమో అని పరిశీలకులు శివయ్యకే అప్పగిస్తున్నారు.

# అఫ్ఘానిస్థాన్‌లో 19మందికి కొరడా దెబ్బల శిక్ష

- షరియాను అమలు చేస్తున్నామన్న తాలిబన్లు



రహీమ్ రషీద్ వెల్లడించారు. వ్యభిచారం, దొంగతనం, ఇళ్ల నుంచి తప్పించుకుపోవడం లాంటి నేరాలకు పాల్పడిన 19 మందికి బహిరంగంగా కొరడా దెబ్బల శిక్ష అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు. శిక్షకు గురైనవారిలో 10మంది పురుషులు కాగా, 9 మంది మహిళలున్నారని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 11న పెద్దలు, విద్యావంతులు, స్థానికుల సమక్షంలోనే ఒక్కొక్కరికీ 39 కొరడా దెబ్బల్ని శిక్షగా విధించినట్లు ఆయన తెలిపారు. ఈశాన్య ప్రాంతమైన తఖార్ ప్రావిన్స్‌లోని తలూఖన్ నగరంలో ఈ శిక్షలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది ఆగస్టులో అఫ్ఘాన్‌లో పాలనా పగ్గాలు చేపట్టిన తాలిబన్లు తమ దేశంలో కొరడా దెబ్బల శిక్షను అమలు చేస్తున్నట్లు అధికారికంగా వెల్లడించడం ఇదే తొలిసారి.. అయితే, 1990ల్లో అఫ్ఘాన్‌లో ఇలాంటి శిక్షల్ని తాలిబన్లు శిక్షలు తిరిగి అమలు చేయమన్న సంకేతాలిచ్చిన తాలిబన్లు తమ వంకర బుద్ధిని మరోసారి ప్రదర్శిస్తున్నారు.

గతంలో తాము విధించిన షరియా నిబంధనలను పాటించని వారిని బహిరంగంగా ఉరితీయడం, రాళ్లతో కొట్టడంలాంటి దారుణాలకు తాలిబన్లు పాల్పడ్డారన్నది గమనార్హం. గతేడాది అఫ్ఘాన్ నుంచి అమెరికా తమ సైన్యాన్ని ఉపసంహరించుకోగా..అధికారం చేపట్టిన తాలిబన్లు మహిళలు, బాలికల హక్కులను కాపాడ్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదు. బాలికలను విద్యకు దూరం చేయడం, మహిళా ఉద్యోగులపై ఆంక్షలు విధించడం తిరిగి ప్రారంభించారు. దాంతో, అఫ్ఘాన్‌లో తాలిబన్ల అరాచకాలపై అంతర్జాతీయ సమాజం నుంచి మరోసారి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## రోడ్డుపక్క గుడిసెలోకి దూసుకెళ్లిన ట్రక్కు

### ఎనిమిది మంది చిన్నారుల మృతి

**పాట్నా, నవంబరు 20:** బీహార్‌లోని వైశాలి జిల్లా లోని మోహనార్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది చిన్నారులు మృతి చెందారు. రోడ్డుపై వెళుతున్న ఒక ట్రక్కు రోడ్డుకపక్కనే నివసిస్తున్న ఒక సెటిల్‌మెంట్ గుడిసెలోకి దూసుకుపోవడంతో చిన్నారులుచనిపోయారు. ఈ ప్రమాద వార్త తెలుసుకున్న ప్రధానిమోడీ బాధిత కుటుంబానికి ఒక్కొక్కరికీ రూ.2 లక్షలచొప్పున పరిహారంప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి 50 వేల చొప్పున అందిస్తామని ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కూడా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. నిర్దేశితప్రమాణాలను అనుసరించి మృతులు, తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ కూడా గాయపడిన బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షను వ్యక్తంచేసారు. బిజెపి జాతీయ ప్రతినిధి సయ్యద్ షానవాజ్ హుస్సేన్ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.

# కవులు కలానికి పదును పెట్టాలి, అవార్డులు ఇస్తాం

### దేశ సాహిత్యం యువత చేతుల్లో భద్రంగా ఉంది

### ఢిల్లీ సాహిత్య సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 20:** సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న వారి పట్ల కలాన్ని పదును పెట్టి సమాజాన్ని ఐక్యంగా ఉండేలా కృషి చేయాలని కవులు, రచయితలకు టిఆర్ఎస్ ఎమ్మెల్సీ, భారత్ జాగృతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఈ దేశంలో సమాజాన్ని విడదీసే వాతావరణాన్ని మనం చూస్తున్నామని ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఈ దేశంలో సుహృద్భావ వాతావరణం సృష్టించడానికి సాహిత్యకారులు కృషి చేయాలని కోరారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీలో ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన సాహిత్య సమ్మేళనంలో కవిత మాట్లాడారు. సాహిత్య రంగానికి విశేష సేవలు చేసిన వారికి వచ్చే ఏడాది నుంచి భారత్ జాగృతి ఫౌండేషన్, ఇండియా టుడే సంస్థ సంయుక్తంగా సాహిత్య పురస్కారాన్ని అందిస్తాయని కవిత ప్రకటించారు. సాహిత్యం జ్ఞానాన్ని ఇవ్వాలని, అదే సమయంలో సమాజంలో మంచి వాతావరణాన్ని సృష్టించేలా ఉండాలని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల రీత్యా దేశంలో మంచి వాతావరణం కల్పించే బాధ్యత కవులు, రచయితలపై ఉంటుందన్నారు. సాహిత్యకారులను ప్రోత్సహించడానికి వారికి అండగా ఉండటానికి అవార్డును నెలకొల్పామని తెలిపారు. ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా కవులు, రచయితలు దేశం పట్ల మరింత బాధ్యతతో రచనలు చేస్తారని కవిత అభిప్రాయపడ్డారు. దేశంలో సమాజాన్ని విడగొట్టడానికి, మనస్సులను దూరం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్న పరిస్థితి నెలకొందని, కాబట్టి కలానికి పదును పెట్టాలని కవులు, రచయితలకు పిలుపునిచ్చారు. విచ్చినం చేయడానికి ప్రయత్నిస్తే కవులు సమాజాన్ని కలిపేందుకు కృషి చేయాలన్నారు. ఆ కృషికి భారత్ జాగృతి ఫౌండేషన్, ఇండియా టుడేతో పాటు తామంతా అండగా నిలబడు తామని, కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. సాహిత్యకారులను సన్మానించుకుంటే సమాజపు గౌరవం పెరుగుతుందని చెప్పారు. దేశ సాహిత్యం భారత యువత చేతుల్లో భద్రంగా ఉందని భావిస్తున్నానని ఆమె తెలియజేశారు.

# సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల పోస్టుల సెకండ్ ప్రొవిజనల్ జాబితా

### రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో మెరిట్ అభ్యర్థుల లిస్టు

### రేపటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పబ్లిక్‌హెల్త్, తెలంగాణ వైద్యవిధాన పరిషత్, ఐపిఎంలో సివిల్ అసిస్టెంట్‌సర్జన్ పోస్టుల కోసం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన నోటిఫికేషన్ నంబర్ 01-2022కి సంబంధించిన సెకండ్ ప్రొవిజనల్ లిస్టును బోర్డు ప్రకటించింది. ఇప్పటికే ప్రొవిజనల్ లిస్టును ప్రకటించిన బోర్డు వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసింది. ఇప్పుడు తాజాగా సెకండ్ ప్రొవిజనల్ లిస్టును రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ ఆదివారం ప్రకటించారు. సెకండ్ ప్రొవిజనల్ లిస్టును బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. కేటగిరి వారీగా పోస్టులకు సంబంధించి 1 నిష్పత్తి 2 ప్రకారం అభ్యర్థులను మెరిట్ లిస్టును ప్రకటించినట్టు తెలిపారు. వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 22 నుంచి 25 వరకు నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు.. రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని సూచించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 22 (మంగళవారం) నుంచి వెంగళ్‌రావ్‌నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఆదివారం జారీచేసిన ప్రకటనలో రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ పేర్కొన్నారు.

# ఆదాయం కోసం అన్వేషణ

### జల్లెడ పడుతున్న వాణిజ్య పన్నుల శాఖ

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ఆదాయాన్ని భారీగా పెంచుకునేందుకు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోంది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చే మార్గాలను జల్లెడ పడుతోంది. తద్వారా కనీసం 1,200 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరే విధంగా చర్యలు చేపట్టింది. ఇందుకు పక్కా ప్రణాళికను అమలుచేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని వేలాది మంది ఇతర రాష్ట్రాల్లో సరుకులు కొనుగోళు తదితర కార్యకలాపాలను నిర్వహిస్తున్నప్పటికీ అటువంటి లావాదేవీలను రికార్డుల్లోకి ఎక్కించకుండా పన్ను ఎగవేస్తున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గుర్తించారు. వ్యాపారులు దేశంలో ఎక్కగ కొనుగోలు చేసినా వాటిని తమ రిటర్న్‌లలో నమోదు చేసినట్లయితే ఐజీఎస్‌టి కింద జమ అయ్యే మొత్తంలో కొంత సొమ్ము జీఎస్టీ ద్వారా రాష్ట్రాని వాటాగా సమకూరుతుంది. అయితే ఇతర రాష్ట్రాల లావాదేవీలను నెల వారీ, వార్షిక రిటర్న్‌లలో చూపకుండా రికార్డులను తారు మారు చేస్తున్నారు. దీంతో వ్యాపారులు చెల్లించిన జీఎస్టీని తిరిగి తీసుకునే వెసులుబాటు లేకుండా పోతోంది. దీనకి తగినట్లుగా మరోవైపు రాష్ట్ర ఖజానాకు చేరాల్సిన ఆదాయం పక్కదారి పడుతోంది. ఇటువంటి వ్యాపార సంస్థలు తెలంగాణలో ఎన్ని ఉన్నాయనే విషయాలపై లోతుగా పరిశీలించిన అధికారులకు దాదాపు 35 వేలకు పైగా సంస్థలు ఉన్నట్లు గుర్తించారు. వీటన్నింటిపై ఇప్పుడు దృష్టి సారించిన వాణిజ్య పన్నుల శాఖ పన్ను ఎగవేతను అడ్డుకట్ట వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికవర్గాల ద్వారా తెలియవచ్చింది.

# ప్రైవేటు విద్యాసంస్థల వారిపై శీతకన్ను

### అందుకే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

### రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌కుమార్: టిఎస్‌టిసిఇఎ

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఇతర సిబ్బందిని ఎవరు పట్టించుకోవడం లేదని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌టీసీఈఏ) విమర్శించింది. ప్రైవేటువిద్యా సంస్థల్లో పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారం చేయించు కోవడం కోసం తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్‌కుమార్‌ని మహబూబ్‌నగర్- హైదరాబాద్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలబెడుతున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస్ తెలిపారు. ఇందుకు సంబంధించిన అసోసియేషన్‌లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి అభ్యర్థిని ప్రకటించినట్టు వారు స్పష్టం చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్‌తోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ నాయకులు అనంతరామ్, కె రాజు తదితులు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన వ్యక్తులు ప్రత్యేకంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న వారి కోసం ఏమీ చేయడం లేదని విమర్శించారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న వారి సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు పని దినాలు, సమయాపాలనను పాటించరని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పనులతో యాజమాన్యాలు శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది కోసం ఇప్పటికే తాను ఎన్నో పోరాటాలు చేశానని.. భవిష్యత్‌లో వారి సమస్యలను పరిష్కరించడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ప్రకటించారు. అందుకే ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో తనను గెలింపించాలని అయినేని సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# డిగ్రీ ఆపై ఉన్నతవిద్యలో ఉపాధి కల్పనపై సిలబస్

### సిలబస్ రూపకల్పనకు ఉన్నత విద్యామండలి కసరత్తు

### మేధావులు, విద్యారంగం, ఐటీ నిపుణులు, పారిశ్రామికవేత్తలతో సమాలోచనలు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిగ్రీ, ఆపై ఉన్నత విద్యలో ఉపాధిని కల్పించే సిలబస్‌ను ప్రవేశ పెట్టనున్నారు. ఉపాధి కల్పించే సిలబస్‌ను ఏయే కోర్సుల్లో ప్రవేశపెట్టాలని.. వాటికి సంబంధించిన సిలబస్ ఏ మేరకు ఉండాలనే అంశాలపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి ఇప్పటికే కొందరు మేధావులు, విద్యారంగ నిపుణులతో పాటు, ఐటీ రంగ నిపుణులు అలాగే పారిశ్రామిక వేత్తలుగా ఉన్న వారితో చర్చలు జరిపారు. డిగ్రీతోపాటు, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ వంటి కోర్సుల్లో ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశ పెట్టడానికి ఉన్నత విద్యా మండలి కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా నేడు(సోమవారం) ఉన్నత విద్యా మండలి టీసీఎస్ ఐయాన్, టీఎస్ ఆన్‌లైన్ సహకారంతో ప్రత్యేకమైన కాన్‌క్లేవ్‌ను నిర్వహించనుంది. ఇందులో ఉపాధి కల్పనకు సంబంధించిన సిలబస్ ఏయే కోర్సుల్లో ప్రవేశ పెట్టే అవకాశం ఉంటుందని.. అలాగే ఏ సబ్జెక్టులలో.. ఎంతమేరకు ప్రవేశపెడితే విద్యార్థులకు ఉపయోగ పడుతుందనే అంశాలపై చర్చించనున్నారు. ప్రధానంగా డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సుల్లో కోర్సు పూర్తి కాగానే వారికి ఉపాధి లభించే విధంగా కొత్త సిలబస్‌ను.. అవసరమైతే కొత్త కోర్సులను కూడా ప్రారంభించాలనే ఆలో చనలో ఉన్నత విద్యా మండలి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్య కోర్సులు పూర్తికాగానే ఉపాధిన లభించేలా చూడాలని సూచించిన నేపథ్యంలో.. తెలంగాణ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడేలా ఉండాలని అందుకు తగ్గట్టుగా ఉన్నతవిద్యలో మార్పులు చేయాలని సూచించిన నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనుంది. ఇందులో ప్రభుత్వ యూనివర్సిటీల ఉన్నతాధికారులు, సెంట్రల్ యూనివర్సిటీలతోపాటు.. ప్రైవేటు యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు సైతం పాల్గొననున్నారు.

# అనంతగిరి ఘాట్‌రోడ్డులో బస్సు బోల్తా

- మహిళ మృతి.. 25 మంది ప్రయాణికులకు గాయాలు
- బాధితులను పరామర్శించిన కలెక్టర్ నిఖిల, ఎంపి రంజిత్‌రెడ్డి

**వికారాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో ఆర్టీసి బస్సు ఆదివారం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, 25 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన బాధి తులు తెలిపిన ప్రకారం.. ధారూరు మండల పరిధిలో జరుగు తున్న మెథడిస్టు క్రిస్టియన్ జాతర కోసం వికారాబాద్ ఆర్టీసి డిపో అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. జాతర సందర్శనార్థం ఆదివారం ఉదయం 11.30 గంటలకు వికారా బాద్ డిపోకు చెందిన ఎపి 5 జెడ్ 0040 నెంబరు గల ఆర్టీసి బస్సు వికారాబాద్ నుంచి 70 మంది ప్రయాణికులతో బయల్దేరింది. అనంతగిరిలోని అనంత పద్మనాభస్వామి ఆలయ పరిసరాల్లోకి చేరుకోగానే బస్సులో సమస్య ఉందని డ్రైవర్ బస్సు నిలిపివేశాడు. సమస్య ఉన్నట్లైతే తాము దిగిపోతామంటూ ప్రయాణికులు డ్రైవర్‌కు చెప్పారు. ఏం ఫరవాలేదు అంటూ మెల్లిగా బస్సును ముందుకు తోలాడు. ఘాట్ రోడ్డులో బస్సు వెళ్తుండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ చాకచక్యంతో గేర్‌ల ఆధారంగా బస్సును కింది ఘాట్ వరకు తీసుకెళ్లాడు. కింది ఘాట్‌రోడ్డులో అడ్డుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఒక్కసారిగా రోడ్డుదిగి పక్కకు వెళ్లడంతో బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన కొందరు ప్రయాణికులు బస్సులోంచి కింది దూకారు. మరికొంతమంది బస్సులోనే ఉండిపోవడంతో హైదరాబాద్ రసూల్‌పురకు చెందిన వేముల స్వరూప(40) మృతి చెందగా, మరో 25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా ధారూరు మెథడిస్టు జాతర సందర్శనార్థం వెళ్తున్న చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సంఘటనను గమనించి స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించేందుకు అధికారులకు సమాచారం అందించారు. బాధితులకు ధైర్యం చెబుతూ సంఘటన స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ నిఖిల ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాద ఘటనపై ఆరా తీశారు. ఎస్పీ ఎం.ఎ.రషీద్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. వికారాబాద్ సిఐ టంగుటూరి శ్రీను కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



అనంతగిరి ఘాట్‌రోడ్డులో బోల్తా పడిన బస్సు

### ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం: మాజీమంత్రి చంద్రశేఖర్

ఆర్టీసీ నిర్లక్ష్యానికి మరో ప్రాణం పోయిందని, కాలం చెల్లిన ఆర్టీసి బస్సులు రోడ్లపై వదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మాజీ మంత్రి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి మృతిచెందిన మహిళ కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గాయాలు అయిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. గాయపడ్డ వారికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ శాఖలో అవినీతి జాడ్యం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖలో అక్రమార్కులదే రాజ్యంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు మొత్తం వ్యవసాయ శాఖకే చెడ్డ పేరు తెచ్చేదిగా ఉందనే అభిప్రాయం ఆ శాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అవినీతికి పాల్పడుతున్న వారిలో కొందరు వెలుగులోకి వస్తుంటే, మరికొందరు బయట పడడం లేదు. అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే వ్యవసాయ శాఖలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖలో ఒకరు గత కొద్ది నెలల నుండి ప్రతీ పనికి డబ్బులు అడగటం పరిపాటిగా మారిందని అంటున్నారు. సొంత శాఖలోని తన కింది స్థాయి ఉద్యోగుల నుండి డిప్యూటేషన్లు, సర్వీస్ రెగ్యులేషన్లు, మెమోలు రద్దు చేయడం, అలవెన్స్‌లు మంజూరు చేయడం వంటి వాటికి సంబంధించి అవినీతికి పాల్పడుతున్నారు. రాను రాను ఇవి మితిమీరి పోతుండటంతో కొందరు ఉద్యోగులు జిల్లా కలెక్టరు, వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు ఫిర్యాదులు చేయడంతో ఇది వెలుగులోకి వచ్చింది. దీనిపై విచారణ చేయగా సదరు ఆరోపణలు రుజువైనట్లు తేలడంతో ఇటీవల ఆయన్ను సస్పెండ్ చేశారు. మరోపక్క ఇదే జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు కొందరిపై పలు ఆరోపణలు రావడంతో చివరికి అవి కమిషనరేట్‌కు చేరాయి. ఓ ఏఈవోపై అనేక ఆరోపణలు వచ్చాయి. దీంతో మరొకరు కలసి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. దీనికి సంబంధించి జ రి గి ని

> అక్రమార్కులదే రాజ్యం
>
> అంతంత మాత్రంగానే చర్యలు
>
> చేతివాటానికి పాల్పడుతున్న అధికారులు, ఉద్యోగులు

వి చా ం ౕ ణ అనంతరం గత నెలలో ఆ ఏఈవోను వ్యవసాయ శాఖ కమిషనర్ సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ఐదు ఇంక్రిమెంట్‌లు కట్ చేశారు. అయితే మళ్లీ ఏమైందో ఏమో ఆ ఏఈవోను తిరిగి విధుల్లో పునర్‌నియామకం చేసి కొత్తగూడెం జిల్లాలో ఒక మండలానికి బదిలీ చేశారు. మరో మండల అధికారిపై విచారణ జరిపి ఈ నెలలో ఖమ్మం జిల్లాలకు బదిలీ చేశారు. కాగా భువనగిరి జిల్లాలోని ఒక మండల వ్యవసాయాధికారి (ఎవో) అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఎరువుల దుకాణాలకు లైసెన్స్‌లు ఇవ్వడం తదితర పనులకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో బాధితులు ఒకరు ఎసిబిని ఆశ్రయించడంతో కథ రివర్స్ అయింది. కొందరు స్నేహితులు భువనగిరి మండలం అనాజిపురంలో ఎరువుల దుకాణం ఏర్పాటుకు లైసెన్స్ కోసం సంబంధిత ఏవోను సంప్రదించారు. అయితే అందుకు 2 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో చివరు వారు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అవినీతికి పాల్పడుతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా వారు వ్యవసాయ అధికారిని పట్టుకుని పట్టుకున్నారు. ఈ విధంగా కొందరు అవినీతి పరులు వెలుగులోకి వస్తుండగా, వివిధ జిల్లాల్లో వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నో ఉన్నాయని పలువురు బహిరంగంగా చెబుతున్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ప్రభాకర్

### ప్రకటించిన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడుగా పి ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీభవన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశాలు జరగగా.. రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొనసాగుతున్న పి ప్రభాకర్‌ను రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నుకున్నట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఒక ప్రటకనలో తెలిపారు. పి ప్రభాకర్ విద్యార్థి, యువజన రంగాల్లో అలాగే హైదరాబాద్ నగర ఉద్యమంలోనూ పనిచేశారని తెలిపారు. ప్రజాశక్తి దినపత్రిక, సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యతల్లోనూ పనిచేశారని చెప్పారు. ప్రస్తుతం నవతెలంగాణ పత్రికలో సీజీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తమ్మినేని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్ల గడువు 27వ తేదీ వరకు పెంపు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం అడ్మిషన్లకు సంబంధించిన గడువుపెంచారు. 2022-23 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలను తీసుకోవడానికి ఈ నెల 27 వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కో-ఆపరేటివ్, రెసిడెన్షియల్, సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజెస్, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, ఇన్సెంటివ్ జూనియర్ కాలేజీలు, కాంపోజిట్ డిగ్రీ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈనెల 27 వరకు అవకాశం కల్పించినట్టు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. కాలేజీల ప్రిన్సిపాళ్ల కు ఈ నెల 21(సోమవారం) నుంచి అడ్మిషన్ లాగిన్‌ను ఇవ్వనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్‌లో అడ్మిషన్ల గడువును పెంచే అవకాశం లేదని ప్రకటనలో స్పష్టం చేశారు.

ఇప్పటివరకు ఇంటర్‌లో చేరని విద్యార్థులు ఎవ రైనా ఉంటే.. ఆయా విద్యార్థులు ఈ అవకాన్ని వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో 90,150 మంది చేరారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో సుమారు 4లక్షల మందికిపైగా విద్యార్థులు చేరారు.

# మరోసారి పాల ధరలు పెంచిన మదర్ డెయిరీ

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** పాల ధరలను మరోసారి పెంచుతూ మదర్ డెయిరీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ పెంచిన ధరలు ఈ నెల 21వ తేదీ నుండి అమల్లోకి వస్తాయని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. లీటర్ ఫుల్ క్రీమ్ పాలపై ఒక రూపాయి, టోకెన్ పాలపై 2 రూపాయలు పెంచుతున్నట్లు తెలిపింది. ఈ పెంపుతో లీటర్ ఫుల్ క్రీమ్ పాల ధర 64 రూపాయలకు చేరగా, టోకెన్ పాల ధర 50 రూపాయలు అయింది. అయితే 500 మిల్లీ లీటర్ల ప్యాకెట్ ధరను పెంచకపోవడంతో దానిలో ఎలాంటి పెరుగుదల లేదు. రైతుల నుండి సేకరించే ముడి పాల వ్యయం పెరగడం వల్లనే ధరలు మరోసారి పెంచాల్సి వచ్చిందని మదర్ డెయిరీ సంస్థ ప్రతినిధి స్పష్టం చేశారు. ఈ ఏడాది డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి లేకపోవడం కూడా పాల ధర పెంచేందుకు మరో కారణమన్నారు. ప్రధానంగా దాణా ధరలు పెరుగుదల, వాతావణ సమస్యలతో పాల ఉత్పత్తి తగ్గిందదన్నారు. రైతుల నుండి మంచి ధర చెల్లించి వినియోగదారులకు నాణ్యమ మైన పాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా పాల ధరలను పెంచడం ఈ ఏడాదిలో ఇది నాల్గవ సారి. అంతకు ముందు ఇదే ఏడాదిలో మూడు సార్లు మార్చి, అగస్టు, అక్టోబరు నెలల్లో పాల ధరలను పెంచింది. ఆయా సమయ్యాల్లో లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచింది.

# భారత్‌లో ఆర్థిక మాంద్యానికి అవకాశం లేదు

### నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ రాజీవ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** భారత దేశంలో రాబోయే రోజుల్లో ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశాలు లేవని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ రాజీవ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు, ఆర్థిక మాద్యం పట్ల భయాందోళనలు ఉన్నప్పటికీ భార్‌తకు అటువంటి పరిస్థితి ఉత్పన్నమయ్యే సమస్యే లేదన్నారు. అంతేకాకుండా 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 6 నుండి 7 శాతం వరకూ వృద్ధిని సాధిస్తుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. ప్రపంచం మొత్తం ఆర్థిక మాద్యం పరిస్థితులను ఎదుర్కొన్నా సరే భారత్‌లో అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాదని పేర్కొన్నారు. చైనా, అమెరికా, యూరప్, జపాన్ తదితర దేశాలకు సంబంధించిన ఆర్థిక వ్యవస్థలు అనుసంధానంగా ఉంటాయన్నారు.

అటువంటి దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ప్రభావితమైతే ప్రపంచం మొత్తం మాద్యంలోకి నెట్టివేయబడు తుందని తెలిపారు. అదే సమయంలో భారత్‌లో అటువంటి పరిస్థితి ఉండదని, అయితే వాటి ప్రభావం దేశ వృద్ధిపై కొంత ప్రతికూలత ఉంటుం దని వెల్లడించారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశీయంగా ద్రవ్యోల్బణం ఇప్పు దున్న స్థాయిలలోనే, అది కూడా రిజర్వ్ బ్యాంక్ లక్ష్యం కంటే ఎక్కువగా కొనసాగవచ్చని పేర్కొన్నారు. తదుపరి క్రమంగా దిగి వస్తుందని తెలియచేశారు.

# రైతులను కలవరపెడుతోన్న గోనె సంచుల కొరత

- ఖరారు కాని లారీల టెండర్లు
- సమస్యలతో కొనుగోలు కేంద్రాలు
- ముందుకు సాగని ధాన్యం సేకరణ

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు సమస్యలు తప్పడం లేదు. అక్టోబరు నెల మొదటి వారం నుండి కోతలు ప్రారంభమైనా అందుకు తగినట్లుగా ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వాటిల్లో సౌకర్యాలు కల్పించలేదు. ఈ విధంగా కొనుగోలు కేంద్రాల్లో అరకొర ఏర్పాట్లు చేయడంతో అవి రైతుల పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. ఈ కేంద్రాల్లో టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, గోనె సంచులు, లారీల కొరత తీవ్రంగా ఉంది. ప్రధానంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు వినియోగించే గోనె సంచులు, వాటిని రవాణా చేసేందుకు అవసరమైన లారీలకు సంబంధించి టెండర్లను ఇంత వరకూ ఖరారు చేయకపోవడం అధికారుల వైఫల్యాన్ని ఎత్తచూపుతోంది. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం పెద్ద సమస్యగా తయారైంది. ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజనుకు ధాన్యం నిమిత్తం దాదాపు 25 కోట్లకు పైగా గోనె సంచులు అవసరం ఉండగా, కేవలం 2.50 కోట్లు మాత్రమే అదుబాటులో ఉన్నాయి. కావాల్సిన మొత్తం గోనె సంచుల్లో సగం 12 కోట్ల మేరకు పాత గోనె సంచులు ముందస్తుగా సమకూర్చుకోవాల్సి ఉండగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారు. 10 కోట్ల కొత్త గోనె సంచులు తెప్పిస్తున్నామని, మరో 4 కోట్లకు టెండర్లు పిలిచినట్లు అధికారులు చెబుతున్నా అవి మాటలకే పరిమితం అయ్యాయి. ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన గోనె సంచుల కోసం జూట్ కార్పొరేషన్‌కు ఇండెంట్ పెట్టడంలో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు ఉన్నాయి. ప్రతీ ఏటా రాష్ట్రంలో ఉత్పత్త అయిన ధాన్యం దిగుబడిని బట్టి కొనుగోలు చేసిన వాటిని నిల్వ చేయడానికి ముందుగానే కనీసం 8 నుండ 15 కోట్ల వరకూ గోనె సంచులను అందుబాటులో ఉంచుకోవాల్సి ఉండగా, వాటిపై అధికారులు శ్రద్ధ చూకపోవడంతో ఇప్పుడు అదే పెద్ద సమస్యగా తయారైంది. ముందస్తుగా ఇండెంటు పెట్టకుండా ఆలస్యం చేయడంతో దాని ఫలితం గోనె సంచులు ఇంత వరకూ రాక రైతులు, మిల్లర్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మఖ్యంగా గత ఐదేళ్లలో రేషన్ షాపు డీలర్లు, రైస్ మిల్లర్ల నుండి సుమారు 100 కోట్ల రూపాయల విలువైన గోనె సంచులను తిరిగి సేకరించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పుడు గోనె సంచులను డీలర్లకు చెల్లించాల్సిన బస్తాకు 18 రూపాయలతో పోలిస్తే ప్రైవేట్ వ్యాపారుల నుండి కనీసం 24 రూపాయలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్లు ఇంత వరకూ సరఫరా చేయకుండా చోద్యం చూస్తున్నారు. కేంద్రాల్లో కనీసం టెంట్లు వేయడానికి సైతం దిక్కులేని పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే ప్యాడీ క్లీనర్లు, తేమను కొలిచే యంత్రాలు వంటివి గతంలో వినియోగించిన వాటిని భద్రపరచడంలో జరిగిన లోపం కారణంగా కొన్ని అసలు అడ్రసు లేకుండా పోయాయని అంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఒకటి, రెండు ప్యాడీ క్లీనర్లు ఉన్నా టన్నుల కొద్దీ ధాన్యాన్ని క్లీన్ చేయడానికి అవి ఏ మూలకూ రావడం లేదని వాటి నిర్వహకులు చెబుతున్నారు.





టాలీవుడ్ యంగ్ హీరో నాగశౌర్య, అనూష శెట్టిల వివాహ వేడుక ఆదివారం బెంగళూరులో వైభవోపేతంగా జరిగింది.. జడబ్ల్యూ మారియోట్‌లో కుటుంబ సభ్యులు , ప్రముఖుల సమక్షంలో హ్యాపీ మూమెంట్స్ మధ్య సాంప్రదాయ బద్ధంగా ఈ వివాహ తంతు జరిగింది. ఈ పెళ్లికి సంబంధించి విజువల్స్ బయటకు రాగా అభిమానులు, ప్రముఖులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## కల్యాణ వైభోగమే: ఘనంగా నాగశౌర్య, అనూష శెట్టి వివాహ వేడుక



## సాయిధన్సిక బర్త్‌డే స్పెషల్ .. 'దక్షిణ' మోషన్ పోస్టర్



కబాలి ఫేమ్ సాయిధన్సిక ప్రధాన పాత్రలో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ దక్షిణ... చార్మీ కౌర్ ప్రధానపాత్రలో విజయవంతమైన మహిళా ప్రాధాన్య చిత్రాలు మంత్ర, మంగళ తీసిన ఓషో తులసీ రామ్ ఈచిత్రా నికి దర్శకుడు.. ఈ చిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకాలపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. ఆదివారం సాయిధన్సిక పుట్టిన రోజు సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.. చిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడుతూ, సాయిధన్సిక, ఓషో తులసీరామ్ కలయిలో సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు. మా హీరోయిన్ సాయి ధన్సిక గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు. ఆవిడ పేరు చెబితే కబాలి గుర్తుకొస్తుందన్నారు. ఈ సినిమా తర్వాత ఆమెను దక్షిణ ఫేమ్ ధన్సిక అని అంటారన్నారు.. అవిడ రోల్ అంత పవర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. ఈసినిమాకు కథ ఎంత హైలెట్ అవుతుందోసాయిధన్సిక పెర్ఫామెన్స్ అంత హైలెట్‌గా ఉంటుందన్నారు. ఆవిడది ఈచిత్రంలో హై ఓల్టేజ్ పెర్ఫామెన్స్ ఉంటుందన్నారు. ఇందులో బెంగాలీ హీరో రిషప్ బసు విలన్ రోల్ చేస్తున్నారని అన్నారు. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ అన్నారు. తెలుగు, తమిళ భాషల్లో చేస్తున్నామన్నారు. అల్‌రెడీ 75శాతం సినిమా షూటింగ్ పూర్తయిందన్నారు. గోవా, హైదరాబాద్‌లో షూటింగ్ చేశామని తెలిపారు. డిసెంబర్ లో విశాఖలో జరిపే షెడ్యూల్‌తో షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నారు. తెలుగులో మంత్ర మంగళ ఫిమేల్ ఓరియెంటెడ్ థ్రిల్లర్స్ ట్రెండ్ సెట్ చేశాయన్నారు. ఆ సినిమాల తరహాలో దక్షిణ ఉంటుందన్నారు.

## 'మన్నించవా' ప్రీరిలీజ్ వేడుక



రామరాజ్యం మూవీ మేకర్స్, అనంలక్ష్మీ ప్రొడక్షన్స్ సంయుక్తంగా అనేగౌని రమేష్ గౌడ్ దర్శకత్వంలో మంజుల చవన్ నిర్మించిన చిత్రం 'మన్నించవా'.. మల్హోత్రా ఎస్.శివమ్, శంకర్, అనుశ్రీ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం నవంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ హైదరా బాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు.. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాతలు దామోదర రపసాద్, ప్రసన్నకుమార్ బిగ్ సీడిని ఆవిష్కరించారు. యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మోహన్ గౌడ్, హీరో శివ బాలాజీ, డైరెక్టర్ బాబ్జీ, నటుడు ఖయ్యూమ్, జబర్దస్త్ అప్పారావు, మాణిక్‌తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమా ట్రైలర్ సాంగ్స్ చాలా బాగున్నాయన్నారు. జనగాం గ్రామానికి చెందిన మంజులగారితో కలిసి రమేష్‌గౌడ్ గారు ఈసినిమాను నిర్మించారని తెలిపారు. ఇండస్ట్రీకి ఇది చాలా శుభపరిణామంగా భావిస్తున్నానని అన్నారు. దర్శకుడురమష్ గైడ్ ఈ సినిమాను చాలా బాగా తెరకెక్కించారని అన్నారు.. అందరికీ ఈసినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ చిన్నచిన్న సినిమాలు మంచి విజయం సాధిస్తేనే ఇండస్ట్రీ కళకళ లాడుతుందన్నారు. ఈసినిమాతో నిర్మాతగా మారుతున్న మంజులగారికి అభినందనలు అని అన్నారు. చిత్ర నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ, మా టీంను అభినందించటానికి వచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు అన్నారు. అన్నీ తానై చూసుకుంటూ దర్శకుడు రమేష్ గౌడ్ గారు అద్భుతంగా ఈసినిమాను తెరకెక్కించారని అన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయని, నవంబర్ 25న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అనేగౌని రమష్ గౌడ్ మాట్లాడుతూ, మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు.

## ఓటిటిలోకి అనిల్ రావిపూడి




ఆహ్లాదకరమైన హాస్యాన్ని సంపూర్ణంగా అందించటానికి ముందుకొస్తుంది ఆహా.. లైట్ హార్టెడ్ ఫ్యామిలీ కామెడీ షో కామెడీ స్టార్ ఎక్స్ఛేంజ్‌ను డిసెంబర్ 2 నుంచి ప్రసారం కానుంది.. పాపులర్ కమెడి యన్లు ఈ షోలో చేయబో తున్నారు. ప్రముఖ డైరక్టర్ అనిల్ రావిపూడి ఈ షో ద్వారా ఓటిటి లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. కామెడీ స్టాక్ ఎక్స్ఛేంజ్ షోకు ఆయన చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.. అనిల్ రావిపూడి చైర్మన్ గా వ్యవహ రిస్తున్న ఈ షోను సుడిగాలి సుధీర్, దీపిక పిళ్లై హోస్ట్ చేస్తారు. ఈ షోలో సెలబ్రిటీ కమెడియన్లు వేణు, ముక్కు అవినాష్, ఎక్స్‌ప్రెస్ హరి, భాస్కర్, జ్ఞానేశ్వర్ స్టాక్స్‌గా ఉంటారు. ప్రేక్షకులకు చక్కటి నవ్వులతో గిలిగింతలు పెట్టటానికి వారందరూ సిద్ధమవుతున్నారు.. ఈ షోలో మూడు రౌండ్స్ ఉంటాయి.. స్టాక్ (కమెడియన్)కి లైవ్ ఆడియెన్స్ ఓట్లు వేస్తారు.. అక్కడ ఎక్కువ ఓట్లు గెలుచుకున్నవారు చైర్మన్ మనసు గెలుచుకుని టాప్ స్టాక్‌గా పేరు తెచ్చుకుంటారు.. 10 ఎపి సోడ్లుగా సాగుతుంది.. ఈ షో నిర్విరామంగా ప్రతి వీకెండ్‌లో వినోదాన్ని పంచుతుందని మేకర్స్ తెలిపారు. ఈసందర్భంగా అనిల్ రావిపూడ మాట్లాడుతూ, హాస్యంలోని కోణాలను ఆవిష్కరించ టానికి ఇంత గొప్ప ప్లాట్‌ఫార్మ్ దొరికినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు ఈ షోను తనకు ఇచ్చినందుకు ఆహాకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఆడియెన్స్‌కు ఇపుడు నేను సరికొత్తగా పరిచయం కాబోతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.




మెగాస్టార్ చిరంజీవి మెగా మాస్ కమర్షియల్ ఎం టర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య'..బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రం ఫస్ట్ సింగిల్ బాస్‌పార్టీ సాంగ్ నవంబర్ 23న సాయంత్రం 4.05 గంటలకు విడుదల కానుంది., ఊర మాస్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు.. చిరంజీవి గళ్లలుంగీలో కన్పించింది చాలా కాలం అయ్యింది.. ఈచిత్రంలోముఖ్యంగా ఈ పార్టీ నంబర్‌లో మెగాస్టార్ వింటేజ్, మాస్ అవతార్‌ను చూడటాఇకి అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.. పోస్టర్‌లో చిరంజీవి గెటప్, హావభావాలు మెగాస్టార్ ముఠా మేస్త్రీ, మరికొన్ని మాస్ డ్యాన్స్‌ల జ్ఞాపకాలను గుర్తుకు తెస్తోంది.. కలర్‌ఫుల్ చొక్కా లుంగీ ధరించి ,..మెడలో బంగారం గొలుసులు, చెవిపోగు, చేతి గడియారం, బ్లాక్ బూట్స్,, ఇలా మాస్ ఆడియెన్స్‌లో ఫ్యాన్స్‌నిఫిదా చేశారు మెగాస్టార్.. ఈ పాటలో చిరంజీవి సరసన ఉర్వశి రౌతేలా సందడి చేయనుంది.. మాస్ డ్యాన్స్ నంబర్‌లను స్కోర్ చేయటంలో నిపుణుడైన రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మరో ఫుట్ ట్యాపింగ్ ట్రాక్‌ను కంపోజ్‌చేశారు. పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. ఇద్దరు స్టార్స్‌ను కలిసి తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఇటీవల విడుదలైన వాల్తేరు వీరయ్య టైటిల్ టీజర్ కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ వింటేజ్ అవతార్ ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది.. చిరంజీవి బాడీ లాంగ్వేజ్, వాకింగ్ స్టైల్, గెటప్, మ్యానరిజమ్స్ మాస్ పూనకాలు తెప్పించింది. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ కథానాయికగా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిచంగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

## 'రామన్న యూత్' కాన్సెప్ట్ ట్రైలర్

జార్జ్‌రెడ్డి చిత్రంతో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నవీన్ బేతిగంటి.. ఆయన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా ం రామన్న యూత్.. ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ పతాకంపై రజనీ నిర్మిస్తున్నారు.. ఈసినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. త్వరలోనే విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న



రామన్న యూత్ కాన్సెప్ట్ ట్రైలర్‌న ఆదివారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు శేఖర్ కమ్ముల విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రామన్న యూత్ ట్రైలర్ బాగుందన్నారు.. నాయకుడి వెంట తిరిగి తమకో లైఫ్ ఉంటుందనే వారికి తాము నిర్లక్ష్యం చేయబడితే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు. అనేది చిత్ర కథాంశంగా తెలుస్తోందన్నారు. నాయకుల కోసం జెండాలు ఎత్తిన వారు ఏమవుతారు.. అనేది మంచి పాయింట్ అన్నారు. ఇక్కడే నవీన్ సక్సెస్ అయ్యాడని అన్నారు. ఇది మనం చూసిన ఊరి కథ అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతోయంగ్ టాలెంట్ ఇండస్ట్రీలోకి రావలాని, అపుడే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. నేనూ ఇలా చిన్న చిన్న చిత్రాలతో ప్రయాణం ప్రారంభించినట్టు తెలిపారు. మంచి సినిమా చేసినందుకు టీమ్ అంతా కష్టపడినట్టు తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో నటుడు తాగుబోతు రమేష్, దర్శకుడు, హీరో నవీన్, నటుడు శ్రీకాంత్ అయ్యంగార్, నటుడు అనిల్ గేల తదితరులు మాట్లాడారు.

## విక్కీ కౌశల్ 'గోవింద నామ్ మేరా'



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ కొత్త చిత్రం 'గోవింద నామ్ మేరా' .డిసెంబర్ 16న డైరెక్టుగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.. తాజాగా ఆదివారం ఈ చిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశ్సారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.. తన వేధించే భార్య గౌరి తో కలిసి జీవిచంటం ఇష్టం లేని గోవింద ఆమెను విడాకులు అడుగుతాడు.. కానీ గౌరి భరణంగా 2 కోట్లు డిమాండ్ చేస్తుంది.. అపుడు అతను తన స్నేహితురాలు సుకుని కలుస్తాడు.. ఆమెతో గోవిందా జీవితాన్ని పంచుకోవాలనుకుంటాడు.. గోవింద రైఫిల్‌తో తన భార్య దగ్గరకి వచ్చాడు. ఆపై మనకు తుపాకీ శబ్దం విన్పిస్తుంది.. ట్రైలర్‌లో మృత దేహాన్ని చూపించనప్పటికీ , హత్య కేసులో గోవింద, అతని స్నేహితురాలు ప్రధాన నిందితులుగా మారారు. అయితే గోవింద ఎవరిని చం పాడు..? భార్యను చంపాడా? అలా అయితే, మృత దేహం ఎక్కడ ఉంది? అనే ప్రశ్నలను ట్రైలర్ ప్రేక్షకులకు మిగిల్చింది. కామెడీ, రొమాంటిక్ సన్నివేశాలు సినిమా సరైన కమర్షియల్ ఎంటర్‌టైనర్ అని సూచిస్తున్నారు. కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈచిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు.

## ఎమోషనల్ ట్రాక్ స్టార్ట్‌కు సన్నాహాలు





నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణతో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఓ ప్రాజెక్టు చేయబోతున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా షూటింగ్ డిసెంబర్ 8న పూజా కార్యక్రమాలతో ప్రారంభంకానుంది. మొదటి షెడ్యూల్‌లో శ్రీలీల, బాలకృష్ణ కాంబినేషన్‌లో వచ్చే ఓ ఎమోషనల్ ట్రాక్‌న షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈసీన్స్‌కు సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనిల్ రావిపూడి క్యాస్టింగ్‌ను కూడ ఫైనలైజ్ చేసుకుంటున్నారు.. ఈచిత్రంలో విలన్ పాత్రకోసం టాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను

## 'విజయానంద్' ట్రైలర్ రిలీజ్

ఇండియాలోనే అతిపెద్దదైన కమర్షియల్ వెహికల్స్ కంపెనీ వీఆర్‌ఎల్ కంపెనీ వ్యవస్థాకుడు, 'పద్మశ్రీ' అవార్డు గ్రహీత విజయ్ శంకేశ్వర్ బయోపిక్ 'విజయానంద్' . ఈసినిమాను పాన్ ఇండియా మూవీగా డిసెంబర్ 9న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను బెంగళూరులో విడుదల చేశారు.. ట్రైలర్‌ను గమనిస్తే సామాన్యుడిగా జీవితాన్ని ప్రారంభించిన




విజయ్ శంకేశ్వర్..దేశంలోనే అతిపెద్దదైన కమర్షియల్ వాహనాల కంపెనీకి అధినేతగా ఎదిగిదన ప్రయాణంలో ఆయన ఎదిగిన ప్రయాణంలో ఆయన ఎదిగిన తీరు, ఆయనకు ఎదురైన సవాళ్ల. బాధలు వాటిని ఆయన అధిగమించటానికి తీరు అన్నింటినీ చక్కగా చూపించారు. ప్రేక్షకుడు సినిమాలో ఎలాంటి అంశాలను ఉండాలని కోరుకుంటాడో..అలాంటి ఎలిమెంట్స్‌ను కలగలిపి




సినిమాను రూపొందించారు. లెగసీని ముందుకు నడిపంచిన వ్యక్తిగానే కాకుండా బిజినెస్ టైకూన్‌గా మారిన స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని కూడ ట్రైలర్‌లో చూపించారు.. అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ ఆకట్టుకుంది.. విజువల్స్‌కూడ బాగున్నాయి. నిహాల్ పవర్‌ఫుల్ డైలాగులనుఅందించారు.. విజయానంద్ చిత్రంలో టైటిల్ పాత్రను నిహాల్ రాజ్‌పుత్ పోషించారు. విజయ్ శంకేశ్వర్ తండ్రి పాత్ర బిజి శంకేశ్వరగా ప్రముఖ నటుడు అనంత నాగ్ నటించారు.. విజయ్ భార్య పాత్రధారి సిరి ప్రహ్లాద్.. కుమారుడు అనంద్‌గా భరత్ బోపన నటించారు.వీరితోపాటు వి.రవిచంద్రన్, షైన్‌శెట్టి, అర్చన కొట్టిగే, వినయప్రసాద్ నటించారు. విఆర్‌ఎల్ సంస్థ విఆర్‌ఎల్ ఫిలింస్‌సంస్థను స్థాపించి విజయానంద్ పేరుతో తొలి చిత్రాన్ని భారీగా తెరకెక్కించింది.. రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈసినిమాను నిర్మించారు.. జాతీయ అవార్డు గ్రహీత గోపీసుందర్ సంగీతం అందించారు

## స్టైలిష్ లుక్‌లో.. రాజమౌళి, కార్తికేయ

దర్శకధీరుడు రాజమౌళి వెండితెరపై భారీ హంగులతో అద్భుత విజువల్స్‌తో ప్రేక్షకులకు మంత్రముగ్ధులను చేస్తారు. భారీ ఎమోషన్స్ చిత్ర ఫ్రేమ్‌లోనే పలికించగల ప్రతిభాశాలి ఆయన.. అందుకే ఆయనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు దక్కాయి.అంతేకాదు ఎన్నో ఆహ్వానాలు కూడ ఆహ్వానించాయి.. లాస్ ఏంజెల్స్‌లో13వ వార్షిక గవర్నర్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొ నాలని ఆయనకు ఆహ్వానం అందింది.. రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయతో కలిసి వెరీ స్టైలిష్ బ్లాక్‌సూట్‌లో ఈ వేడుకు ఆయన హాజర య్యారు.. వీరిద్దరూ కలిసి బ్లాక్ సూట్‌లో క్రేజీ ఫొటోలకు ఫోజులిచ్చారు.తాజాగా ఈ ఫొటోలను కార్తికేయ ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఇవి వైరల్ అవుతున్నాయి.



## 'మట్టి కుస్తీ' తెలుగు ట్రైలర్ లాంచ్



హీరో విష్ణు విశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా 'మట్టికుస్తీ'.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతోకలిసి విష్ణు విశాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విష్ణువిశాల్ కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. చిత్ర సమర్పకుడు రవితేజ , రానా దగ్గుబాటి కలిసి మట్టికుస్తీ తెలుగు థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం డ్రామా, రొమాన్స్, వినోదం, యాక్షన్‌తో కూడిన కంప్లీట్ ప్యాకేజీ అని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. ట్రైలర్ సినిమా కథాంశాన్ని ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంటూ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. విష్ణు విశాల్ తన పాత్రలో అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. విష్ణు చేసిన యాక్షన్ స్టంట్స్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి. ఐశ్వర్యలక్ష్మి దూకుడు గల అమ్మాయిగా విలక్షణమైన పాత్రలో సర్‌ప్రైజ్ చేసింది.. ట్రైలర్‌కు జస్టిస్ ప్రభాకరన్ అందించిన నేపథ్య సంగీతం బ్రిలియంట్‌గా ఉంది.. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఉసిరి రుచులు



## ఉసిరి ఆవకాయ

ఈ కాలంలో ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. వాటితో ఎంతో ఈజీగా తయారుచేసే కొన్ని రుచుల గూర్చి తెలుసుకుందాం..

**కావాల్సినవి :** ఉసిరికాయలు ఒక కిలో, ఉప్పు-అరకప్పు, పసుపు- ఒక టీస్పూను, నువ్వులనూనె- ముప్పావు కప్పు, కారంపొడి - అరకప్పు, ఇంగువ - ఒక టీస్పూను, మెంతిపొడి - పావుకప్పు, నిమ్మకాయలు- నాలుగు (మధ్యస్థంగా ఉండే సైజుల్లోన ఆవాలు : అరటీస్పూను

**తయారు చేసే విధానం :** ఉసిరికాయలను నీళ్లతో కడిగి అరబెట్టాలి. పెద్ద పాన్ తీసుకుని అందులో నువ్వుల నూనె వేడిచేయాలి. నూనె వేడెక్కిన



తర్వాత అందులో అవాలు, ఇంగువ వేయాలి. అఆలు చిటపటలాడడం మొదలవ్వగానే ఆ నూనెలో ఉసిరికాయలు వేసి మెత్తబడేవరకూ మూతపెట్టి స్టవ్ మీద సన్నని మంటపై ఉంచాలి. పాన్‌లోని ఉసిరికాయలు మెత్తబడిన తర్వాత బాండీలోని నీళ్లు ఇంకిపోయేవరకే స్టమ్‌పమీ ఉడికించాలి. పాన్‌లోని మిగిన నీళ్లు కూడా పూర్తి ఆవిరైన తర్వాత స్టవ్ మీద నుంచి దించి ఉసిరి కాయలను చల్లారనివ్వాలి. చల్లారిన ఉసిరికాయల్లో ఉప్పు, కారం, పసుపు, మెంతిపొడి వేయాలి. అందులో నిమ్మరసం పిండి మొత్తం మిశ్రమన్ని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మూడు రోజులు అలాగే జాడీలో నాననివ్వాలి. ఇలా చేస్తే ఊరినకారాన్ని ఉసిరికాయలు బాగా పీల్చుకుంటాయి. అప్పుడు వాటిన తింటే ఎంతో రుచిగా ఉంటాయి. దీనిని గాజు జార్‌లో పెట్టి గట్టిగా మూతపెట్టి వాడుకోవాలి. మూడు నాలుగు నెలలు ఈ ఊరగాయ నిలువ ఉంటుంది.

## ఆమ్లా రైస్

**కావలసినవి ...** ఉసిరికాయ ముక్కలు : కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఆవాలు: ఆరటీస్పూను, కరివేపాకు: 2 రెబ్బలు, సెనగకప్పు:2 ట 2 టీ స్పూన్లు, మినప్పప్పు, 2 టీస్పూన్లు, పల్లీలు : 3 టేబుల్‌స్పూన్లు, నూనె: 3 టేబుల్‌స్పూన్లు, అల్లంఉరుము : టేబుల్‌స్పూను, ఎండుమిర్చి: రెండు, పసుపు : అరటీస్పూను, ఆవాలు : ఆరటీస్పూను, మెంతులు : చిటికెడు, ఉడికించిన అన్నం : 3 కప్పులు



**తయారుచేసే విధానం :**

- పలుకుగా వండిన అన్నాన్ని పక్కన ఉంచాలి.
- బాణలిలో మెంతులు వేయించి చల్లారాక ఆవాలు కూడా వేసి పొడి చేసి తీయాలి. ఇప్పుడు అందులోనే ఉసిరి ముక్కలు, ఉప్పు, పసుపు, పచ్చిమర్చి వేసి రుబ్బాలి.
- . బాణలిలో నూనె వేసి కాగాక ఎండుమిర్చి, సెనగపప్పు, మినపప్పు, పల్లీలు వేసి వేగనివ్వాలి. తరవాత కరివేపాకు, అల్లంతురుము వేసి మంచి వాసన వచ్చేవరకూ వేగాక రుబ్బిన ఉసిరి ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. తరవాత ఆవపొడి కూడా వేసి కలిపి ఉడికించిన అన్నం వేసి బాగా కలిపితే సరి.

## ఉసిరికాయ పచ్చడి

**కావలసినవి :** ఉసిరికాయ ముక్కలు : కప్పు, నువ్వులు: 2 టేబుల్‌స్పూన్లు, ఎండుమిర్చి: ఆరు, జీలకర్ర: టీస్పూను, మినపప్పు: టీస్పూను, ఆవాలు : అర టీస్పూను, కరివేపాకు : 2 రెబ్బలు, నూనె : టేబుల్‌స్పూను, ఇంగువ: చిటికెడు, ఉప్పు : తగినంత.



**తయారుచేసే విధానం :**

- ముందుగా నువ్వుల్ని వేయించి చల్లార నివ్వాలి. తరవాత టీస్పూను నూనె వేసి ఎండుమిర్చి, అరటీస్పూను జీలకర్ర వేసి వేయించి తీయాలి. తరవాత అందులోనే ఉసిరి ముక్కలు కూడా వేసి ఓ ఐదు నిమిషాలు వేయించి దించి చల్లారనివ్వాలి.
- ఇప్పుడు మిక్సీలో నువ్వులు, ఎండుమిర్చి, జీలకర్ర వేసి పొడి చేయాలి.
- తరవాత చల్లారిన ఉసిరి ముక్కలు కూడా వేసి రుబ్బాలి. ఇప్పుడు బాణలిలో మిగిలిన నూనె వేసి మినపప్పు, ఆవాలు, జీలకర్ర కరివేపాకు, ఇంగువ వేసి తాలింపు చేసి పచ్చడిలో కలిపితే సరి.

## ఉసిరి కాయ వేపుడు

**కావలసినవి :** ఉసిరికాయలు : పావుకిలో, పచ్చిమిర్చి : 100గ్రా.. జీలకర్ర : టీస్పూను, వాము: టీస్పూను, వసువు : అరటీస్పూను, మెంతులు : ఒకటిన్నర టీస్పూన్లు, దనియాలపొడి : టీస్పూను, కారం : టీస్పూను, ఉప్పు : రుచికి సరిపడా, నూనె: రెండున్నర టేబుల్‌స్పూన్లు, ఇంగువ : చిటికెడు.

**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక ఇంగువ, జీలకర్ర వాము వేసి వేయించాలి. తరవాత పసుపు,



ధనియాలపొడి, మెంతుల పొడి వేసి వేగనివ్వాలి. మిశ్రమాన్ని ఓ నిమిషం వేయించాక ఉసిరికాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కారం, ఉప్పువేసి ఓ రెండు నిమిషాలు వేయించాలి. తరవాత మూతపెట్టి ముక్క మెత్తబడే వరకూ ఉడికించి దించి చల్లారాక ఓ పింగాణీ గిన్నె లేదా జాడీలో పెట్టుకుంటే రెండు వాల వరకూ నిల్వ ఉంటుంది. వేడి అన్నంలో వేసుకుని తింటే జీర్ణశక్తి బాగుంటుంది.

## ఉసిరి తీపి చట్నీ

**కావాలసినవి :** పావుకిలో, బెల్లం : 200గ్రా, యాలకులపొడి: పావుటీస్పూను, కారం : పావుటీస్పూను, ఉప్పు : టీస్పూను, సైంధవ లవణం : టీస్పూను, మిరియాలపొడి : అరటీస్పూను.

**తయారు చేసే విధానం :**

- ఉసిరికాయల్ని ఆవిరిమీద ఉడికించి గింజలు తీసేసి ముక్కలుగా కోసి మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి.
- నాన్‌స్టిక్ పాన్‌లో రుబ్బిన ఉసిరి ముద్ద, ఉప్పు, కారం, సైంధవ లవణం, మిరియాలపొడి, యాలకుపొడి, బెల్లం తురుము అన్నీ వేసి మూతపెట్టి మీడియం మంటమీద మధ్యమధ్యలో కలుపుతూ సుమారు పావుగంటసేపు ఉడికించి దించితే పల్లని తియ్యని చట్నీ రెడీ.



## ఉసిరికాయ రైతా

**కావలసినవి :** ఉసిరికాయలు : అరకప్పు, ఉల్లిపాయ : ఒకటి, కొబ్బరితురుము : టేబుల్‌స్పూను, పచ్చిమర్చి : రెండు, ఉప్పు : తగినంత, పెరుగు : కప్పు, తాలింపుకోసం : ఆవాలు, మినిపప్పు, కరివేపాకు, నూనె, టీస్పూను

**తయారుచేసే విధానం :**

- పెరుగుని బాగా గిలకొట్టి పక్కన ఉంచాలి. ఉసిరికాయల్ని సన్నగా తురమాలి.
- పచ్చిమిర్చ కొబ్బరితురుము మిక్సీలో వేసి కాసిని నీళ్లు చిలకరించి మెత్తగా రుబ్బాలి.
- బాణలిలో నూనెవేసి కాగాక మినపప్పు, ఆవాలు వేసి వేగాక ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి వేయించాలి. ఇప్పుడు స్టవ్ ఆఫ్ చేసి గిలకొట్టిన పెరుగు, ఉప్పు, తురిమిన ఉసిరికాయలు, పచ్చిమిర్చిముద్ద వేసి కలిపి మూతపెట్టి ఓ పది నిమిషాల తరవాత వడ్డించాలి.



# మహిళలకు మాత్రమే సొంతమైన కళ !

ఎవరైనా కెరీర్‌లో ఎదిగేందుకు వీలైన రంగాన్ని / ఉద్యోగాన్ని ఎంచుకుంటారు. కానీ అంతరించి పోతున్న తన ప్రాంత సంప్రదాయ కళను కెరీర్‌గా మలచుకుంది రాజస్థాన్ జోధ్‌పూర్‌లోని జిప్సీ తెగకు చెందిన ఆశా సపేరా. కల్బేలియా, ఘూమర్ నృత్యాల్ని నయన మనోహరంగా ప్రదర్శించడంలో ఈ తెగ మహిళలు దిట్ట. తన రక్తంలోనూ ఈ కళను నింపుకొన్ని ఆమె.. చిన్నతనం నుంచే దీన్ని నేర్చుకోవడం ప్రారంభించింది. అయితే పెరిగి పెద్దయ్యే క్రమంలో కల్బేలియా నృత్యం అంతరించిపోవడం గమనించిన ఆమె.. ఎలాగైనా దీనికి పునర్వైభవం తీసుకు రావాలని రనిర్ణయించుకుంది. ఈ క్రమలోనే దేశ విదేశాల్లో ఈ నృత్య ప్రదర్శనలిస్తూ.. ఇందులో శిక్షణ ఇస్తూ దీన్నే పూర్తి స్థాయి కెరీర్‌గా మలచుకుంది. ఇటీవలే ఓ సంగీతోత్సవంలో తన ప్రదర్శనతో ఆకట్టుకున్నో ఆశ.. కల్బేలియా నృత్య కళతో ప్రపంచ మంతా మైమరిచిపోయేలా చేయడమే తన లక్ష్యమంటోంది.

**మహిళలకు మాత్రమే సొంతమైన కళ !**

కల్బేలియా, ఘూవర్.. రాజస్థాన్ జోధ్‌పూర్‌లోని జిప్సీ తెగకు చెందిన సంప్రదాయ నృత్య రీతులివి. వివిధ ప్రత్యేక సందర్భాల్లో ఆ తెగకు చెందిన మహిళలు వీటిని ప్రదర్శించడం ఆనవాయితీ! ఈ క్రమంలో పురుషులు పూంగీ, ఖంజరీ, డుప్లీ, మెర్చంగ్, ధోలక్.. వంటి సంగీత వాయిద్యాలను వాయిస్తుంటే.. ఆ లయకు తగ్గట్లుగా మహిళలు నృత్యం చేస్తుంటారు. నాగ స్వరానికి అనుగుణంగా పాములు ఎలా మెలికలు తిరుగుతూ, గుండ్రంగా తిరుగుతూ నృత్యం చేస్తాయో.. ఈ నృత్య రీతుల్లోనూ అలాంటి భంగిమలే కనిపిస్తాయి. చూడ్డానికి కల్బేలియా, ఘూమర్ నృత్యాలు దాదాపు ఒకే రకం ఉన్నప్పటికీ.. ఘూమర్‌లో సంప్రదాయ సంగీతానికి తగ్గట్లుగా డ్యాన్స్ చేస్తే.. కల్బేలియా నృత్యంలో జానపద సంగీతానికి/పాటలకు కాలు కదుపుతుంటారు జిప్సీ మహిళలు.

**ఐదేళ్ల నుంచే...** ఇదే తెగలో పుట్టిన ఆశ సపేరా కూడా ఈ నృత్య రీతుల్ని చూస్తూ, సాధన చేస్తూ పెరిగింది. ఏడుగురు సంతానంలో చిన్నదైన ఆమె. తన తల్లి, అక్కల దగ్గర్నుంచి ఈ డ్యాన్స్ నేర్చుకుంది. ఈ నృత్య రీతికి మంత్రముగ్ధురాలైన ఆమె. ఐదేళ్ల వయసు నుంచే దీనిపై దృష్టి సారించింది. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఈ నృత్య ప్రదర్శనలివ్వడం ప్రారంభించింది. 13 ఏళ్ల వయసులో థాయిలాండ్‌లో తొలి అంతర్జాతీయ నృత్య ప్రదర్శన ఇచ్చి ఎంతోమంది దృష్టిని ఆకర్షించిందామె. 'ఐదేళ్ల వయసు నుంచే ఈ డ్యాన్స్ సాధన చేయడం ప్రారంభించా. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో స్థానికంగా ప్రదర్శనలిచ్చేదాన్ని. ఈ క్రమంలోనే ఓసారి ప్రముఖ నృత్యకారిణి గులాబో సపేరా.. ఇక్కడి పుష్కర్ ప్రాంతంలోని ఓ దేవాలయంలో ఈ నృత్యం ప్రదర్శించడానికి ఇనాకో అవకాశమిచ్చారు. నా ప్రదర్శన చూసి చాలామంది మంత్రముగ్ధులయ్యారు. ఆ తర్వాత నాకు తెలిసిన విషయమమేంటంటే.. అక్కడికొచ్చిన ప్రేక్షకుల్లో చాలామందికి ఈ నృత్య రీతి గురించి తెలియదని! అప్పుడే అనిపించింది. కల్బేలియా నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలని..! ఈ ఆశ యంతోనే ఈ డ్యాన్స్ స్టైల్‌లో మరిన్ని నైపుణ్యా లు గడించాను.' అంటూ చెప్పుకొచ్చింది ఆశ.



**ఐదేళ్ల నుంచే .....** ఇదే తెగలో పుట్టిన ఆశ సపేరా కూడా ఈ నృత్యరీతుల్ని చూస్తూ, సాధన చేస్తూ పెరిగింది. ఏడుగురు సంతానంలో చిన్నదైన ఆమె.. తన తల్లి, అక్కల దగ్గర్నుంచి ఈ డ్యాన్స్ నేర్చుకుంది. ఈ నృత్య రీతికి మంత్రముగ్ధురాలైన ఆమె.. ఐదేళ్ల వయసు నుంచే దీనిపై దృష్టి సారించింది. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఈ నృత్య ప్రదర్శనలివ్వడం ప్రారంభించింది. 13 ఏళ్ల వయసులో థాయిలాండ్‌లో తొలి అంతర్జాతీయ నృత్య ప్రదర్శన ఇచ్చి ఎంతోమంది దృష్టిని ఆకర్షించిందామె. ఐదేళ్ల వయసు నుంచే ఈ డ్యాన్స్ సాధన చేయడం ప్రారంభించా. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో స్థానికంగా ప్రదర్శనలిచ్చేదాన్ని. ఈ క్రమంలోనే ఓసారి ప్రముఖ నృత్యకారిణి గులాబో సపేరా.. ఇక్కడి పుష్కర్ ప్రాంతంలోని ఓ దేవాలయంలో ఈ నృత్యం ప్రదర్శించడానికి నాకో అవకాశమిచ్చారు. నా ప్రదర్శన చూసి చాలామంది మంత్రముగ్ధుల య్యారు. ఆ తర్వాత నాకు తెలిసిన విషయమేంటంటే.. అక్కడికొచ్చిన ప్రేక్షకుల్లో చాలామందికి ఈ నృత్య రీతి గురించి తెలియదని! అప్పుడే అనిపించింది. కల్బేలియా నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలని.. ఈ ఆశయంతోనే ఈ డ్యాన్స్ స్టైల్‌లో మరిన్ని నైపుణ్యాలు గడించాను..' అంటూ చెప్పుకొచ్చింది ఆశ.

**ఆ లక్ష్యంతోనే ముందుకు...** 13 ఏళ్ల వయసులో తొలి అంతర్జాతీయ ప్రదర్శన ఇచ్చిన ఆశ.. ఈ 19 ఏళ్లలో 80 దేశాల్లో కల్బేలియా నృత్య ప్రదర్శనలిచ్చింది. అందులో యూఎస్, కెనడా, దక్షిణాఫ్రికా, ప్యారిస్, మ్యాడ్రిడ్, మెల్‌బోర్న్.. వంటి దేశాలున్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా జరిగే సంగీత, నృత్య కార్యక్రమాల్లోనూ తన నృత్య నైపుణ్యాల్ని ప్రదర్శిస్తుంటుందామె. అలా గత నెలలో బోద్‌పూర్‌లో నిర్వహించిన అద్భుతమైన కల్బేలియా నృత్యంతో ప్రేక్షకుల్ని అలరించింది ఆశ. 'జిప్సీ తెగకు మాత్రమే సొంతమైన ఈ నృత్య కళ అందానికి ప్రపంచమంతా ఫిదా కావాలి. ఆ ఆసక్తితోనే అందరూ ఈ నృత్యాన్ని నేర్చుకోవడానికి ఆసక్తి చూపించాలి. ప్రస్తుతం ఈ లక్ష్యం తోనే వివిధ దేశాల్లో ప్రదర్శనలిస్తున్నా.. అంతటితో ఆగకుండా.. ఈ నృత్య కళ ప్రత్యేకతల్ని అక్కడి వారికి పరిచయం చేస్తున్నా చదువు లేకపోయినా పట్టుదలతోనే ఏదైనా సాధించచ్చు. ఈ తపనతోనే ఇంగ్లీష్, హిందీ, మార్వాడీ, వంటి భాషలు కూడా నేర్చుకున్నా.. అంటోంది కల్బేలియా డ్యాన్సర్. ❑



# అప్పటికప్పుడు వేడిగా..

చలి మొదలయిపోయింది. ఎంత వేడిగా వండి వడ్డిద్దామనుకున్నా భోజనాల బల్లమీద కూర్చునే సరికి వంటకాలన్నీ చల్లారిపోతుంటాయి. తిరిగి వాటిని వేడిచేయాలంటే వేరే పాత్రలోకి తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. మళ్లీ వాటన్నింటినీ తోముకోవాలి. ఇంత పనిలేకుండా.. మీరే సమయంలో నైనా వేడిగా తినాలనుకుంటే ఈ గ్రేవీ వార్మర్ మీ దగ్గర ఉంటే చాలు. చూడ్డానికి చక్కని సెరామిక్ బౌల్‌లా ఉంది కదా! అదే దీని ప్రత్యేకత. వండిన వంటలని ఈ బౌల్‌కి తీసుకుంటే చాలు. దీనికి అడుగున కరెంట్‌తో పనిచేసే ఒక బేస్ ఉంటుంది. దానికి కాసేపు ఛార్జింగ్ పెట్టి తీసేస్తే చాలు. ఈ బేస్‌పై వార్మర్‌ని ఉంచితే గంట పాటు వంటకాలు వేడిగా ఉంటాయి. డైనింగ్ టేబుల్‌పై తక్కువ స్థలంలో అందంగా అమరిపోతుంది. ❑





**చెలి చిట్కా**



సెనగపిండిలో నిమ్మరసం కలిపి.. ఆ మిశ్రమంతో వెండి వస్తువులను రుద్దితే కొత్తవాటిలా మెరిసిపోతాయి. ❑

# తలకు రంగు వేసుకుంటున్నారా?



ఈ రోజుల్లో టీనేజీ అమ్మాయిల నుంచి అమ్మమ్మల వరకూ అందరూ తలకు రంగు వేసుకుంటున్నవారే! అది సహజంగా కనిపించాలన్నా, ఎక్కువ రోజులు ఉండాలన్నా

- జుట్టుకి రంగు వేయాలనుకునే ముందు అసలది మీకు పడుతుందో లేదో ప్యాచ్ టెస్ట్ చేసుకోవాలి. అమోనియా వంటి రసాయనాలు లేనివి. ఇండిగో కలర్స్‌వంటి సహజ పదార్థాల ప్యాక్‌లూ దొరుకుతున్నాయి.
- రంగు వేయాలనుకున్నప్పుడు కొన్ని రోజులు తలకి ఏ ఉత్పత్తినీ వాడొద్దు. రెండు మూడు రోజు ముందు మాత్రం తలస్నానం చేసి వెంట్రకలకు నాణ్యమైన కండిషనర్‌ని పట్టించండి. తర్వాతే డై వేసుకోండి. దీనివల్ల జుట్టు పాడవదు. రంగు చక్కగా పడుతుంది. ఆరోగ్యంగా కనిపిస్తుంది. పీచులా పొడి బారిన జుట్టుకు రంగు వేయడం మంచిది కాదు.
- రంగు వేసుకున్న మరుసటి రోజే తలస్నాం చేయుద్దు. కనీసం రెండు రోజులు ఆగండి.అప్పుడే అది ఎక్కువ రోజులు ఉంటుంది. అలానే షాంపూల్లో కూడా సల్ఫేట్లు లేనివి లేదా కలర్ సేఫ్ రకాలవి ఎంచుకోవాలి.
- కొందరికి వేణ్నీళ్ల స్నానం అలవాట. కానీ రంగు వేసుకున్నప్పుడు ఇలా చేస్తేత్వరగా వెలిసిపోతుంది. జుట్టూ పాడవుతుంది. అలానే నీళ్లలోని క్లోరిన్, కాల్షియం వంటివి తలపై చేరి రంగ మారేలా చేసుంటాయి అందుకే ప్రతిరోజూ స్నానం చేసే అలవాటు మానుకోండి. ❑

# శివశక్తి స్వరూపం 'కార్తీకం'

**జగత్తు యావత్తు** భక్తి ప్రపత్తులతో కొలిచే దైవం పరమ శివుడు, ఓమ్ నమ శివాయ అన్న నామస్మరణతో శివం శంభో శివరూపం ప్రతి బింబించే ప్రతిరూపమే పరమ శివుడు. శివతత్వం ఓ జ్ఞాన స్వరూపం ఈ కార్తీకమాసం ఒక శివ శక్తి స్వరూపం భూలోకంలో శివ భక్తులకు దైవం కైలాస నాథుడు ఒక్కడే ఆయనకు ఎన్నో నామములు ఈశ్వరుడు. బోళా శంకరుడు, ఆది శంకరుడు, నిశా దరుడు, త్రినేత్రుడు, ముక్కంటి, జటా జూట దారి, పరమేశ్వరుడు, జగానికి ఒక్కడే దైవం కైలాసగిరీసుడు త్రిమూర్తుల స్వరూపం శిశంకరుడు. మల్లికార్జున, కాశీ విశ్వేశ్వరుడు, మహేశ్వరుడు, జగదీశ్వరుడు, ఇలా ఎన్నో నామములు కలిగినటువంటి పరమశివుని ఆరాధన శైవ తత్త్వం నుండే ఆరంభం అవుతుంది. శివతత్వం నుండే జ్ఞానం అలవడుతుంది. స్మశానంలో నివసించే విభూతి ధరించిన శివం సకల మానవాళికి ఒక సందేశం. ఈ జీవితం శాశ్వతం కాదు. పరమాత్మ స్వరూపమే శాశ్వతం అన్న నగ్న సత్యం ఆత్మజ్ఞానం కాగలదు. అన్న విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆత్మ జ్ఞానం ఒక దివ్యవైన శక్తి శివతత్వంతో కూడిన ప్రకాశం కల దివ్యజ్యోతి అట్టి దివ్యజ్ఞానం గురించి జీవుడు తెలుసుకోవాలి. అందుకు పరమాత్మ తత్త్వం గ్రహించాలి. మానవుడికి భక్తి మార్గం ప్రభోదించే శివతత్వం సకల మానవాళికీ సందేశం ఈశ్వరత్త్వం వల్ల ద్యానం జ్ఞానం అలవడుతాయి జ్ఞానం వలన వివేకం సిద్ధిస్తుంది. ఈ లోకంలో ఈశ్వరానుగ్రహం లేనిదే ఏదీ మన సొంతం కాదు. దేనికైనా సరే సర్వేశ్వరుని అనుగ్రహం ఉండాలి. శివతత్వం యొక్క పరమ ధర్మం గురించి అందరూ గ్రహించాలి. అది ఒక జ్ఞాన స్వరూపమని పరమ పవిత్రమైన కార్తీక మాసం పరమార్థం ఇదేనని అందరూ గ్రహించాలి.



- ఎల్. ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# వారిపై శ్రద్ధ అవసరం

ఉద్యోగినులకి పిల్లల పెంపకం పెద్ద సవాలే. వాళ్ల మీద పూర్తి శ్రద్ధ పెట్టడానికి ఉండదు. మరి ఉన్న సమయంలోనే వాళ్ల గురించి ఆలోచించాలి. తీర్చిదిద్దాలి. అందుకు చైల్డ్ సైకాలజిస్టులు సూచిస్తున్న సలహాలేంటో చూద్దాం.

మీకెంత తీరిక లేకున్నా వాళ్లకోసం కొంత సమయం కేటాయించండి. వాళ్ల స్థాయికి దిగిపోయి ఆడండి, పాడండి. ఈ చిన్నకిటుకు చెప్పలేనంత మేలు చేస్తుంది. మారాం చేయడాలు, మొండితనాలు చూపడాలూ మాని మీ మాట వింటారు.

- క్యారంబోర్డు లాంటివి ఆడిన తర్వాత హాల్లోనే ఉంచ కుండా తీసిన చోట పెట్టమని చెప్పండి. అలా ఏ వస్తువు ఎక్కడి నుంచి తీశారో అక్కడ పెట్టేయడం అలవాటు చేసుకుంటారు. ఇదొక క్రమశిక్షణలా మారుతుంది.



- పిల్లలు కదా అని ప్రతిదీ అందివ్వాలని చూస్తే వాళ్లంతట వాళ్లు ఏ పనీ చేసుకోలేరు.

బాల్యం నుంచీ చిట్టి చేతులతో చిన్నచిన్న పనులు చేయమని చెబుతూ, చక్కగా చేశావని ప్రశంసిస్తూ ఉంటే స్వయం సామర్థ్యాలు పెరుగుతాయి. పెద్దయ్యేకొద్దీ మీకూ సాయంగా ఉంటారు.

- చిన్నారులు టివిలు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతున్నారని బాధపడి ప్రయోజనం లేదు. వాళ్లు వాటికి అలవాటు పడకుండా చూడటం పెద్దల బాధ్యతే. పిల్లల కథల పుస్తకాలు చదివి చెబుతూ, వాళ్లూ చదివేలా ప్రోత్సహించాలి. చదవడంలో ఉండే ఆనందం అర్థమయ్యేలా చేస్తే ఆనక వాళ్లే చదువుతారు. నేర్పాలే గానీ ఏదైనా నేర్చుకుంటారు.






# కివీస్‌పై భారత్ సూపర్ విక్టరీ

## 65 పరుగుల తేడాతో భారత్ విజయం

**మౌంట్‌మాంగనూయి:** న్యూజిలాండ్‌తోజరిగిన రెండో టి20లో భారత్ 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్లనష్టానికి 191 పరుగులుచేసింది. సూర్యకుమార్ యాదవ్ 51 బంతుల్లో 111 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో భారత్ భారీ స్కోరుసాధించింది. బదులుగా న్యూజిలాండ్ 126 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా తొలి పది ఓవర్లలో ఓపెనర్ల వికెట్లు నష్టపోయి 75 పరుగులు మాత్రమేచేసింది. కానీ చివరి ఓవర్లలో సూర్యకుమార్‌యాదవ్ విధ్వంసం సృష్టించిన కారణంగా ఆరువికెట్ల నష్టానికి 192 పరుగులుచేసింది. 16వ ఓవర్‌నుంచి 19వ ఓవర్‌కు నాలుగో ఓవర్లలో 67 పరుగులుచేసిన భారత్ 200 పరుగులు దాటేలా కనిపించింది. కానీ చివరి ఓవర్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీసిన టిమ్‌సౌథీ ఐదు పరుగులే ఇచ్చాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ తొలి ఓవర్ రెండో బంతికే ఫిన్ అలెన్ వికెట్ కోల్పోయింది. కాన్వే22 బంతుల్లో 25పరుగులుచేసాడు. కెప్టెన్‌కేన్ విలియమ్సన్ రెండో వికెట్‌కు 56 పరుగులుజోడించాడు. కాన్వేనౌట్‌చేయడంద్వారా వాషింగ్టన్‌సుందర్ ఈజోడీని వేరుచేసాడు. 30 పరుగుల వ్యవధిలోనే నాలుగు వికెట్లు నష్టపోయిన న్యూజిలాండ్ 15.5ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 99 పరుగులుచేసింది. 52 బంతుల్లో 61 పరుగులుచేసిన విలియమ్సన్‌ను సిరాజ్ ఔట్‌చేసాడు. తర్వాత హుడా నాలుగు బంతుల వ్యవధిలో మూడు వికెట్లు తీయడంతో కివీస్ 18.5 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్‌కాగా భారత్ 65 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత బౌలర్లలో దీపక్ హుడా నాలుగు వికెట్లు తీయగా యుజ్వేంద్రచాహల్ రెండు వికెట్లు తీస్తే భువీ, సుందర్ తలో వికెట్‌తీసారు. కివీస్ బౌలర్లలో టిమ్‌సౌథీ మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్‌సాధించాడు. ఫెర్గుసన్ రెండు, సోథీ ఒక వికెట్ తీసారు.

## దటీజ్ సూర్యభాయ్!

# 49 బంతుల్లోనే సెంచరీ



**మౌంట్ మాంగనూయి:** న్యూజిలాండ్‌తో రెండో టి20 మ్యాచ్ జరుగుతున్న వేదికప్రాంతంలో వర్షం కురుస్తుందని ఆందోళన చెందితే సూర్యకుమార్ పరుగుల వర్షంకురిపించాడు. కివీస్ బౌలర్లపై సునామీలా విరుచుకుపడిన సూర్య అజేయ శతకంతో రికార్డులమోత మోగించాడు. మెల్లాగా బ్యాటింగ్ ఆరంభించి క్రమంగా దూకుడుపెంచి 32 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేసుకున్న మిస్టర్ 360 ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగాడు. స్లాగ్ ఓవర్లలో కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగినసూర్య 49 బంతుల్లోనే సెంచరీపూర్తిచేసుకోవడంతో పాటు 51 బంతుల్లో 111 పరుగులతోనాటౌట్‌గా నిలిచాడు. సూర్యభాయ్‌కి అంతర్జాతీయ టి20ల్లో ఇది రెండోశతకం కాగా రెండు సెంచరీలు విదేశాల్లో చేసినవే కావడం విశేషం. సూర్య పొట్టి ఫార్మాట్‌లో తొలిశతకాన్ని ఇంగ్లండ్‌పై నమోదుచేసాడు. ఈ రెండుశతకాలను ఈ ఏడాదిలోనే చేయడం విశేషం. న్యూజిలాండ్ మ్యాచ్‌లో 11 ఫోర్లు, ఏడు సిక్సులు బాదినసూర్య 200కి పైగా సగటుతో పరుగులు రాబట్టాడు. ఏడో ఫోర్ బాదగానే ఈక్యాలెండర్ ఇయర్‌లో 100 బౌండరీలను పూర్తిచేసుకున్నాడు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో అంతర్జాతీయ టి20ల్లో సూర్య 11 అర్థసెంచరీలుపూర్తిచేసుకున్నాడు. 2021లో 13 అర్థసెంచరీలుచేసిన రిజ్వాన్‌మాత్రమే సూర్యకంటేముందున్నాడు. 2021లో బాబర్ ఆజమ్ పది అర్థసెంచరీలుచేయగా ఈ ఏడాది రిజ్వాన్ ఇప్పటివరకూ పది అర్థశతకాలునమోదుచేసాడు. సూర్య అంతర్జాతీయ టి20ల్లో ఈ ఏడాది ఇప్పటివరకూ 1151 పరుగులుచేసాడు. మరో 176 పరుగులుచేస్తే ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధికపరుగులుచేసిన ఆటగాడిగా మహ్మద్ రిజ్వాన్ 1326ను సూర్య బ్రేక్‌చేయగలడు. టి20ల్లో భారత్ తరపున హయ్యస్ట్ స్కోర్‌చేసిన బ్యాటర్‌గా రికార్డు కోహ్లీపేరిట ఉంది. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై కోహ్లీ 122పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కివీస్‌తో మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో సూర్యకు స్ట్రైకికంగ్‌చేసే అవకాశం వచ్చి ఉండుంటే కచ్చితంగా కోహ్లీని దాటేస్తాడు. అద్భుత బ్యాటింగ్‌చేసిన సూర్యపై ఇపుడు ప్రశంసలు కురుస్తున్నాయి.

## తెలంగాణ త్రిష అండర్19 జట్టుకు ఎంపిక



**భద్రాచలం:** తెలుగురాష్ట్రాల యువతికి జాతీయ మహిళా క్రికెట్‌జట్టులో స్థానం దక్కింది. తెలంగాణలోని భద్రాచలం వాసి గొంగడి త్రిష అండర్19 జాతీయ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికై సంచలనం సృష్టించింది. న్యూజిలాండ్‌లో ఐదు టి20ల సిరీస్‌కోసం భారత మహిళల క్రికెట్ సెలక్షన్ కమిటీ ఎంపికచేసిన జట్టులోత్రిష చోటుసంపాదించింది. దీనితో తెలంగాణనుంచి మిథాలీరాజ్ తర్వాత స్థానం దక్కించుకున్న క్రీడాకారిణిగా త్రిష రికార్డుసాధించింది. ఎనిమిదేళ్ల వయసులోనే అండర్16 క్రికెట్ జట్టుకు ఆడిన త్రిష మరో నాలుగేళ్లకే దేశీయంగా అండర్19 క్రికెట్‌జట్టుకు ఆడింది. అలాగే హైదరాబాద్ మహిళల క్రికెట్‌జట్టులో 12 ఏళ్లకే స్థానం సంపాదించిన త్రిష చిన్నవయసులోనే బిసిసిఐ ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. బౌలింగ్ బ్యాటింగ్‌లోప్రతిభ చూపుతున్న త్రిష లెగ్‌స్పిన్నర్‌గా రాణించింది. బౌలింగ్ లో అత్యధిక డాట్‌బాల్స్ వేసిన బౌలర్‌గా రికార్డును నమోదుచేసింది. హోంసీరిస్‌లో భాగంగాభారత్‌జట్టు కివీస్‌తో ఐదు టి20లు ఆడుతుంది. మొత్తం మ్యాచ్‌లన్నీ ముంబైలోనే జరుగుతాయి. మొత్తం 15 మంది భారత జట్టుకు శ్వేతా సెహ్రావత్ కెప్టెన్‌గాకొనసాగుతుంది.

## సంజూశాంసన్‌కు తప్పని నిరాశ!



**మౌంట్ మాంగనూయి:** టీమిండియా యువ బ్యాటర్ సంజూ శాంసన్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. టి20 ప్రపంచ కప్ వైఫల్యం అనంతరం సంజూశాంసన్‌ను జట్టులోకి తీసు కోవాలనే డిమాండ్లు వచ్చినా బిసిసిఐ కివీస్ పర్యటనకు ఎంపికచేసింది. సీనియర్లులేని ఈసిరీస్‌లో సంజూ శాంసన్ తుదిజట్టులో ఆడటం ఖాయమని భావించినా వివిఎస్ లక్ష్మణ్ నేతృత్వంలోని టీమ్‌మేనేజ్‌మెంట్ గట్టిషాక్ ఇచ్చింది. సంజూకు బదులు దీపక్‌హుడా, శ్రేయస్ అయ్యర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. ఇద్దరూ కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీనితో సంజూ ఫాన్స్ నెట్టింట ఆగ్రహావేశాలతో రెచ్చిపోతున్నారు. ఏళ్లుగడుస్తున్నా, కెప్టెన్లు మారుతున్నా సంజూను పక్కనపెట్టడం మాత్రం మారలేదని కామెంట్లుపెట్టారు. దీపక్‌హుడాకు ఎన్నిసార్లు ఛాన్స్‌లిస్తారన్నారు. ఆతనికంటే సంజూను ఆడిస్తే మేలు జరిగేదన్న కామెంట్లుపెరిగాయి. రిషబ్‌పంత్ విఫలం అవుతున్నా అండగా నిలుస్తున్నారని ఆ మద్దతు సంజూశాంసన్‌కు ఇచ్చి ఉంటే టీమిండియా కెప్టెన్ అయేవాడని పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.



# ఫిఫా ప్రైజ్‌మనీ రూ.341కోట్లు

## ప్రాక్టీస్‌కే రూ.12కోట్ల ఖర్చు

### అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫిఫా ప్రపంచకప్

**దోహా:** క్రీడాప్రపంచం ఎంతో ఉత్కంఠతో చూస్తున్న ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌సిద్ధం అయింది. 29 రోజులపాటు ప్రపంచం ఫుట్‌బాల్ జపంచేస్తుంది. ప్రపంచం మెచ్చిన ఈ టోర్నీలోభారత్‌కు ప్రాతినిధ్యం లేకోయినా క్రిస్టియానో రోనాల్డో, లియోనల్ మెస్సీ ఆటచూసేందుకు భారత్ ఎదురుచూస్తోంది. గడచిన 92 ఏళ్లలో ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌కు ఆదరణ ఆకాశమంత ఎత్తుకుపెరిగింది. ఫిఫా పరిధిలో మొత్తం 211 సభ్యదేశాలున్నాయి. వీటిలో 80దేశాలు ప్రపంచకప్‌కు కనీసం ఒక్కసారైనా అర్హత సాధించాయి. 13దేశాలు ఫైనల్‌కు చేరాయి. ఎనిమిది మాత్రమే విజేతలుగానిలిచాయి. ప్రపంచకప్‌టోర్నీ ముగిసిన ఏడాది తర్వాతే తదుపరి కప్‌కోసం క్వాలిఫయింగ్ మ్యాచ్‌లుజరుగుతాయి. సుమారు మూడేళ్లపాటు ఈమ్యాచ్‌లుజరుగుతాయి. మొత్తం పోటీలో 32 జట్లు పాల్గొంటున్నాయి. ఆసియానుంచి ఐదు, ఆఫ్రికానుంచి ఐదు, యూరోప్‌నుంచి 13, ఉత్తర, మధ్య అమెరికా, కరీబియన్ ద్వీపాలనుంచి నాలుగు, దక్షిణ అమెరికానుంచి నాలుగుస్లాట్‌లున్నాయి. ఆతిథ్యదేశం ఖతార్ ఆసియానుంచి కావడంతోఈసారి ఆసియా స్లాట్‌లు ఆరుకు పెరిగింది. 2026 ప్రపంచకప్‌ను 48 జట్లతో నిర్వహించాలని ఫిఫా నిర్ణయించింది. ప్రపంచఛాంపియన్‌జట్టుకు 341 కోట్లు ప్రైజ్‌మనీగా ఇస్తారు. రన్నరప్‌కు 244 కోట్లు, మూడోస్థానం జట్టుకు 219 కోట్లు ఇస్తారు. ఇక ప్రాక్టీస్‌కే 12.21 కోట్లు అందచేస్తారు. మొత్తం 440 మిలియన్ డాలర్లప్రైజ్‌మనీతో ఈ కప్‌నిర్వహిస్తారు. ఐదునుంచి ఎనిమిదిస్థానాలకు 138 కోట్లు, 9నుంచి 16స్థానాలవరకూ రూ.105 కోట్లు, 17నుంచి 32 స్థానంవరకూ 90 లక్షల డాలర్లుఅందచేస్తారు. టోర్నీలో గోల్డెన్‌బాల్ ఉత్తమ ప్లేయర్‌కు అందిస్తారు. రెండో బహుమతి సిల్వర్‌బాల్, మూడో బహుమతి బ్రాంజ్‌బాల్‌ను అందిస్తారు. టోర్నీలో ఎక్కువ గోల్స్‌సాధించిన ప్లేయర్‌కు గోల్డెన్‌బూట్ సెకండ్‌ప్లేయర్‌కు సిల్వర్‌బూట్, మూడోస్థానం వారికి రజతబూట్ ఇస్తారు. ఇక టోర్నీలో ఉత్తమ గోల్‌కీపర్‌కు గోల్డెన్‌గ్లోవ్ అందిస్తారు.

# రూ.1.48 లక్షల కోట్లకు గృహోపకరణాల రంగం

**న్యూఢిల్లీ, నవంబరు 20:** గృహోపకరణాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ (ఎసిఇ) పరిశ్రమ వచ్చే మూడేళ్లలో రెట్టింపై రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంటుందని పరిశ్రమ మండలి సిఇఎఎంఎ



అంచనా వేసింది. ప్రస్తుతం ఈ మార్కెట్ పరిమాణం రూ.75 లక్షల కోట్ల స్థాయిలో ఉంటుందని పేర్కొంది. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఎసిఇ మార్కెట్లలో ఒకటని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లయన్సెస్ తయారీదారుల సంఘం (సిఇఎఎంఎ) ప్రెసిడెంట్ తెలిపారు. చైనా ఇతర ఆగ్నేయాసియా దేశాలకు భారత్ ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మారుతున్నట్లు చెప్పారు. 2021 మొత్తం మీద ఎసిఇ పరిశ్రమలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 198 మిలియన్ డాలర్లుగా ఉంటే, 2022 జూన్ నాటికే రెట్టింపుస్థాయిలో 481 మిలియన్ డాలర్లు వచ్చినట్లు బ్రగంజా తెలిపారు. ఇప్పుడు కొన్ని అంతర్జాతీయ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీ కంపెనీలు భారత్‌లో తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎసిలకు సంబంధించి ప్రకటించిన పిఎల్ఐ పథకం ఇందుకు మద్దతుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న, పెద్ద గృహోపకరణాలకు సంబంధించి ఇదే మాదిరి పిఎల్ఐ పథకాలను ప్రకటించినట్లయితే దేశీయంగా తయారీ మరింత ఊపందుకుంటుందని, మరింత మందికి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎసిఇ పరిశ్రమలోని కొన్ని విభాగాలకు సంబంధించి భారత్‌లో విస్తరణ ఇంకా చిన్న స్థాయిలోనే ఉన్నట్లు బ్రగంజ చెప్పారు. కొన్ని స్టార్టప్‌లు కూడా పరిశ్రమకు విలువను తెచ్చిపెడుతున్నాయి అని కూడా వివరించారు. పరిశ్రమలో మధ్యస్థ, ఖరీదైన ఉత్పత్తులకు డిమాండ్ పెరిగినట్లు చెప్పారు. జిఎస్‌టి విధానం కింద పన్నులపరంగా పరిశ్రమకు ప్రోత్సాహం అవసరమన్నారు. టివిలకు సంబంధించి స్క్రీన్ సైజుతో సంబంధం లేకుండా ఏకీకృత పన్ను రేటు ఉండాలన్న అభిప్రాయాన్ని వినిపించారు. ప్రస్తుతం 32 అంగుళాల టివిలపై 18శాతం జిఎస్‌టి ఉంటే, అంతకుపైన సైజుతో ఉన్న వాటిపై 28 శాతం జిఎస్‌టి అమలవుతున్నట్లు చెప్పారు. విద్యుత్‌ను ఆదా చేసే ఎసిలను 28శాతం నుంచి 18 శాతం రేటు కిందకు తీసుకురావాలని కోరారు.

# ట్విట్టర్ మాజీలకు 'కూ' రెడ్‌కార్పెట్

**వాషింగ్టన్, నవంబరు 20:** ట్విట్టర్ మాదిరి సేవలు అందించే దేశీయ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'కూ' ఇప్పుడు ట్విట్టర్ నుంచి తొలగించబడిన ఉద్యోగులకు ఆహ్వానం పలికింది. ప్రపంచ సంపన్నుడైన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఇటీవలే ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత ఉద్యోగులను వేధిస్తున్న విషయం విదితమే. అద్భుతంగా పనిచేయాలి. రోజుల 18 గంటలు పనిచేయాలి అలా అయితేనే ఉండండంటూ మస్క్ తేల్చి చెబుతున్నారు. అంతకుముందు సగం మంది ఉద్యోగులను ఆయన పీకిపారేశాడు. ముఖ్యంగా భారత్‌లో అయితే 90శాతం మంది ఉద్యోగులను తొలగించాడు. ఈ పరిస్థితిని ట్విట్టర్ పోటీ సంస్థ కూ తనకు అనుకూలంగా మలుచుకునే పనిలో పడింది. మరింత ప్రచారానికి చర్యలు తీసుకుంటోంది. ట్విట్టర్‌లో ఎక్కువ మంది ఉద్యోగులు వెళ్లిపోడంతో ప్లాట్ ఫామ్ నిదానించింది. దీంతో అక్కడి యూజర్లను కూ ఆకర్షించే చర్యలు ప్రారంభించింది. కొత్త ఫీచర్లను ప్రకటిస్తోంది. కూ సహ వ్యవస్థాపకుడు మయాంక్ బిదవత్క మాట్లాడుతూ, నిపుణుల కోసం తాము అన్వేషిస్తున్నామని, ముఖ్యంగా ఇటీవల మస్క్ తొలగించిన వారిని ఆహ్వానిస్తున్నామని ప్రకటించారు. బిదవత్క ఏకంగా ట్విట్టర్ వేదికపైనే నియామకాల గురించి ప్రకటన చేయడం విశేషం. 'రెస్ట్ ఇన్ పీస్ ట్విట్టర్ చూడ్డానికి బాధగా ఉంది అంటూ ట్వీట్ చేశారు. ట్విట్టర్ మాజీ ఉద్యోగులను నియమించుకుంటామని, తమ ప్లాట్ ఫామ్‌ను విస్తరిస్తున్నామని ప్రకటించారు. త్వరలో అమెరికాలోనూ కూ ను విడుదల చేస్తామని సంస్థ మరోసహ వ్యవ స్థాపకుడు ప్రకటించడం విశేషం.




## వాణిజ్యం

# ఐటిసి పట్ల ఇన్వెస్టర్ల ఆసక్తి

**ముంబై, నవంబరు 20:** ప్రముఖ కంపెనీ ఐటిసి స్టాక్‌లో గత కొంత కాలంగా ర్యాలీ కనిపిస్తుంది. దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లు ఐటిసిలో పెట్టుబడి పెట్టొచ్చని బ్రోకింగ్ సంస్థలు చెబుతున్నాయి. స్వల్పకాలానికి ఐటిసి టార్గెట్ ధర రూ.350 నుంచి రూ.356గా ఉంటుందని అంచనా వేశాయి. ఈ యేడాది తొలి ట్రేడింగ్ రోజు జనవరి 2న ఐటిసి షేరు ధర రూ.219.10 ఉండేదని అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపుగా రూ.125కుపైగా పెరిగినట్లు వివరిస్తున్నారు. కంపెనీ మార్కెట్ విలువ కూడా 5 సంవత్సరాలలో మొదటిసారిగా సెప్టెంబర్ 2న 4 లక్షల కోట్లను అధిగమించిందని చెప్పాయి. ఐటిసి మార్కెట్ విలువ చివరిసారిగా 2017లో రూ.4 లక్షల కోట్లకు చేరింది. ఐటిసి లిమిటెడ్ సెప్టెంబర్ 2022తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం దాదాపు 21 శాతం పెరిగి రూ.4,466 కోట్లకు చేరుకుంది. ఐటిసికి సిగరెట్లు, అగ్రి, హోటల్ల వ్యాపారాలు ఉన్నాయి. ఐటిసి సిగరెట్ మార్కెట్‌లో ఆర్గనైజ్డ్ షేర్ పెరగడం వల్ల లాభపడుతోంది. డిజిటల్ అడాప్షన్‌పై దృష్టిసారించడంతో, కస్టమర్‌సెంట్రిసిటీ మరియు చురుకుదనం ఐటిసి విభాగాల్లో బలమైన వృద్ధిని అందిస్తోంది. చెల్లించదగిన పన్ను విధానం, విభాగాలలో ఆరోగ్యకరమైన పనితీరుతో, దేశీయ బ్రోకరేజ్, పరిశోధనా సంస్థ యాక్సిస్ సెక్యూరిటీస్ మధ్యస్థం నుంచి దీర్ఘకాలిక దృక్పథం వరకు ఐటిసి స్టాక్‌పై సానుకూలంగా ఉంది. అధిక ద్రవ్యోల్బణం, ఇతరులు కోల్పోయిన మార్కెట్ వాటాను తిరిగి పొందడం వల్ల ఐటిసి మెరుగైన స్థానంలో ఉందని కూడా నిపుణులు అభిప్రాయపడ్డారు.

# డెబిట్ కార్డు పరిమితి పెంపు!

**ముంబై, నవంబరు 20:** డెబిట్ కార్డు వాడే వారికి గుడ్‌న్యూస్. ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంకు తాజాగా డెబిట్ కార్డు లిమిట్‌ను పెంచాలని యోచిస్తోంది. హైఎండ్ డెబిట్ కార్డు వేరియంట్లకు ఇది వర్తిస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, మాస్టర్ కార్డు ప్లాటినం వేరియంట్లు, రూపే కార్డు, వీసా గోల్డెన్ డెబిట్‌కార్డు, రూపే సెలెక్ట్, వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డులపై లిమిట్ పెంచాలని ప్లాన్ చేస్తోంది. మాస్టర్ కార్డు ప్లాటినం వేరియంట్లు, రూపే, వీసా గోల్డ్ డెబిట్ కార్డులకు సంబంధించి ఏటిఎం క్యాష్ విత్‌డ్రాయెల్‌ను గమనిస్తే, లిమిట్‌ను రూ.లక్షకు పెంచాలని యోచిస్తోంది. ప్రస్తుతం ఈ లిమిట్ రూ.50వేలుగా ఉంది. రూపే సెలెక్ట్, వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డులకు లిమిట్‌ను ఏకంగా రూ.50వేల నుంచి రూ.1.5 లక్షల వరకు పెంచనుంది. అంటే ఈ డెబిట్‌కార్డులు కలిగిన వారు రూ.1.5 లక్షల వరకు మొత్తాన్ని ఏటిఎం నుంచి విత్‌డ్రా చేసుకోవచ్చు. అదే సిఒఎస్ మెషీన్ లేదా ఇ-కామర్స్ లావాదేవీల లిమిట్‌ను గమనిస్తే, మాస్టర్ కార్డు ప్లాటినం వేరియంట్లు, వీసా గోల్డ్ డెబిట్ కార్డుల లిమిట్‌ను రూ.3 లక్షలకు పెంచనుంది. ప్రస్తుతం ఈ లిమిట్ రూ.1,25,000గా ఉంది. అలాగే రూపే సెలెక్ట్, వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డుల విషయానికి వస్తే, ఈ కార్డుల పిఒఎస్, ఇ-కామర్స్ లావాదేవీల లిమిట్ ప్రస్తుతం రూ.1.25 లక్షలుగా ఉంది. దీన్ని రూ.5 లక్షలకు పెంచాలని బ్యాంకు యోచిస్తోంది. ఇవన్నీ గరిష్ట రోజూ వారీ ట్రాన్సాక్షన్ లిమిట్స్. ప్లాటినం కార్డులు అయితే ప్రస్తుతం క్యాష్ విత్‌డ్రా లిమిట్ రోజుకు రూ.50వేలుగా ఉంది. క్యాష్ విత్‌డ్రా లిమిట్ ఒకేసారి రూ.20వేలుగా కొనసాగుతోంది. ఇక ఇ-కామర్స్, పిఒఎస్ మెషీన్ల లిమిట్ అయితే రూ.1.25 లక్షలుగా ఉంది.



# ఈ క్రెడిట్ కార్డుతో లాభాలెన్నో!

**ముంబై, నవంబరు 20:** ఆన్‌లైన్ చెల్లింపులను మరింత ప్రోత్సహించేందుకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ సేవలను పొందడం కోసం మీ రూపే క్రెడిట్ కార్డ్‌లను భీం యాప్‌కి లింక్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ప్రజలు ఇకపై షాపుల్లో, మాల్స్‌లో షాపింగ్‌తో పాటు మరే ఇతర బిల్లుల చెల్లింపులకు మీ క్రెడిట్ కార్డులను స్వైపింగ్ మిషన్ల వద్ద స్వైప్ చేయాల్సిన అవసరం ఉండదు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ప్రతి రంగంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే బ్యాంకింగ్‌లోనూ భారీగానే జరిగాయి. గతంలో ఏ లావాదేవీలకైన కస్టమర్ నేరుగా బ్యాంకులకు వెళ్లాల్సి వచ్చేది. అయితే క్రమంగా కాలం డిజిటల్ యుగంవైపు అడుగుపెడుతోంది. ఈ నేపథ్యంలో ఎటిఎం, క్రెడిట్ కార్డు, ఆన్‌లైన్ లావాదేవీలంటూ అంతా కూర్చున్న చోటే చెల్లింపులు జరిగిపోతున్నాయి. కరోనా నుంచి ఆన్‌లైన్ లావాదేవీలంటూ అంతా కూర్చున్న చోటే చెల్లింపులు జరిగిపోతున్నాయి. కరోనా నుంచి ఆన్‌లైన్ లావాదేవీలు మరింత పెరిగాయని నివేదికలు కూడా చెబుతున్నాయి. తాజాగా ఎన్‌పిసిఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. భీం యుపిఐలో మీ రూపే క్రెడిట్ కార్డ్‌ని లింక్ చేయడం ద్వారా ఏ చెల్లింపులకైన క్రెడిట్ కార్డు మీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. క్రెడిట్ కార్డు లేకుండానే కేవలం భీం యాప్‌కి లింక్ చేసిన మీ యుపిఐ అకౌంట్‌తో ఈజీగా చెల్లింపులు జరుపుకోవచ్చు. ఇటీవల గణనీయంగా పెరుగుతున్న క్రెడిట్ కార్డుల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనివల్ల క్రెడిట్ కార్డు పోగొట్టుకునే సమస్య ఇకపై ఉండదు. కేవలం కొన్ని బ్యాంకులకు మాత్రమే భీమ్ యాప్ ద్వారా రూపే క్రెడిట్ కార్డు ఉపయోగానికి ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. అందులో పంజాబ్ నేషనల్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే తొలుత భీం యాప్‌తో రూపే క్రెడిట్ కార్డు సేవలను ఉపయోగించగలరు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.